LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,226 | పేజీలు -12 | శుక్రవారం - 11 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## ప్రజల అంచనాలకు తగ్గట్టు కలెక్టర్లు మారాలి.. టెక్నాలజీ, ఏఐ వాడకం తప్పనిసరి: సీఎం చంద్రబాబు



2లో

- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- కొత్త తరం నాయకత్వ పద్ధతులు అలవర్చుకోవాలని కలెక్టర్లకు సూచన
- పరిపాలనలో ఏఐ, టెక్నాలజీ వినియోగంతో కచ్చితమైన ఫలితాలు సాధించాలని నిర్దేశం
- అధికారులు, నేతలకు విశ్వసనీయతే అత్యంత ప్రధానం అన్న సీఎం

# బీఆర్ఎస్ కుట్రలను బలంగా తిప్పికొట్టాలి

## "వెయ్యి రోజుల పాలనను ప్రజలకు వివరించాలి

- సభ జరగనివ్వకుండా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కుట్ర
- సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్
- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం అధ్యక్షతన సీఎల్పీ భేటీ జరిగింది. ఈ సమావేశంలో సీఎం పలు సూచనలు చేశారు. "వెయ్యి రోజుల పాలనను ప్రజలకు వివరించాలని అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. సభ జరగనివ్వకుండా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కుట్ర చేసింది. ఆ పార్టీకి అధికారం పోయినా అహంకారం పోలేదు. పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించి సభను సజావుగా జరగకుండా చేశారు. మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించారు. స్పీకర్‌ను అత్యంత అభ్యంతరకరంగా దూషించారు. ప్రతిపక్షం కుట్రలను బలంగా తిప్పికొట్టాలి. ప్రభుత్వంపై జరిగిన కుట్రను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిని అభినందిస్తున్నా. ఎమ్మెల్యేలు సభకు హాజరై చర్చల్లో పాల్గొనాలి" అని రేవంత్ దిశానిర్దేశం చేశారు.



2లో

## దుష్ప్రచారాలు నమ్మొద్దు: గణేశ్ నిమజ్జనాలపై హైడ్రా చీఫ్ రంగనాథ్

- గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా వ్యతిరేకం కాదన్న రంగనాథ్
- సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని వెల్లడి
- అన్ని చెరువులు, జలాశయాల్లో నిమజ్జనాలు యథావిధిగా సాగుతాయని స్పష్టీకరణ

# ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది

## విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందన్న డిప్యూటీ సీఎం

- రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టి
- ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను పరిశీలిస్తున్నామని వెల్లడి



హైదరాబాద్: తెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి మిగతా 2 లో

# సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా?


## విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్న కేటీఆర్

- పాతకాలపు కరెంట్ కోతలు పునరావృతమవుతున్నాయని విమర్శ
- రేవంత్ సొంత గ్రామంలోనే రైతులు విద్యుత్ కోతలతో అల్లాడుతున్నారన్న కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని... కేసీఆర్ హయాంలో లభించిన 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ స్థానంలో మళ్లీ పాతకాలపు కరెంటు కోతలు పునరావృతమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిగతా 2 లో

## గల్వాన్ తర్వాత తొలిసారి.. మోదీ-జిన్‌పింగ్ భేటీకి రంగం సిద్ధం?



2లో

- సెప్టెంబర్ 12, 13న ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు
- మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి అవకాశం
- 2020 గల్వాన్ తర్వాత ఇదే తొలి ముఖాముఖి చర్చ
- అజిత్ దోవల్ ఇటీవల చైనాలో చర్చలు
- సరిహద్దు, వాణిజ్యం, భద్రతపై చర్చకు అవకాశం



2లో

## తిరుమల భక్తులకు టీటీడీ భరోసా.. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంపు!

- తిరుమల శ్రీవారి భక్తుల ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచిన టీటీడీ
- దేశంలోనే తొలిసారిగా సహజ మరణానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం
- సెప్టెంబర్ 15 నుంచి సాలకట్ల, అక్టోబర్ 12 నుంచి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

### 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములకు

# రిజిస్ట్రేషన్ అవకాశం

## దీర్ఘకాలిక భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

- అక్రమాలు జరిగిన 4 లక్షల ఎకరాలపై విచారణ తర్వాత నిర్ణయం
- 28 లక్షల ఎకరాలు 22-ఏ జాబితా నుండి తొలగింపు
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి : రాష్ట్రంలో శతాబ్దాల కాలంగా కొనసాగుతున్న భూసమస్యలకు చరమగీతం పాడుతూ, భూయజమానులకు వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. మిగతా 2 లో



2లో

## కాకినాడ జిల్లాలో పులి సంచారం.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

- కాకినాడ జిల్లాలో పులి సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష
- పులి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు ఆదేశం
- అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచన
- ప్రజల భద్రతతో పాటు పులికి హాని జరగకుండా చూడాలని స్పష్టీకరణ

## ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. డీఏలపై సీఎం రేవంత్ కీలక హామీ



2లో

- ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డితో జేఏసీ చర్చలు
- ఆరు డీఏలు త్వరలో ప్రకటిస్తామని సీఎం హామీ
- పీఆర్సీ నివేదికను వెంటనే అందేలా చర్యలు
- ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను తెలియజేసిన నేతలు
- ఉద్యోగుల పక్షాన ఉంటానని సీఎం హామీ



2లో

## మైనర్ల సోషల్ మీడియా వాడకం... పటిష్ఠమైన రక్షణ అవసరమన్న సుప్రీంకోర్టు

- మైనర్లు సోషల్ మీడియా ఖాతాలు తెరవకుండా నిషేధించాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- కాంట్రాక్ట్ చట్టం ప్రకారం మైనర్లు ఒప్పందాలు చేసుకోలేరని పిటిషనర్ వాదన
- పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- భారత్‌లో కొన్ని పటిష్ఠమైన రక్షణ చర్యలు అవసరమని చీఫ్ జస్టిస్ వ్యాఖ్య

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## డీఎస్సీ కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను ప్రజల ముందుకు తీసుకొస్తా: జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని వైసీపీ అధినేత జగన్ మరోసారి ఆరోపించారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసత్యాలు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఈ భారీ కుంభకోణానికి సంబంధించిన అన్ని ఆధారాలను త్వరలోనే సమగ్రంగా ప్రజల ముందుకు తీసుకొస్తానని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే ఒక్క వ్యక్తికి/సంస్థకు ఎలా అప్పగిస్తారని జగన్ ప్రశ్నించారు. ఎస్‌సీఈఆర్‌టీ విభాగంలో పనిచేస్తున్న నవీన్ అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చింది? అసలు మొదటి ర్యాంక్ సాధించిన నవీన్‌కు ఉద్యోగం ఎందుకు నిరాకరించారు? అని ప్రశ్నించారు. జీవో నంబర్ 4, జీవో నంబర్ 47లను తీసుకొచ్చి స్పోర్ట్స్ కోటా నిబంధనలను ఎందుకు మార్చారు? పరీక్షలు నిర్వహించకుండానే 372 మందికి నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు కట్టబెట్టడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అని ప్రశ్నించారు. 'జూడో' అనే ఆట కింద ఏకంగా 39 మందికి అక్రమంగా సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. మెగా డీఎస్సీ అక్రమాలపై తమ పార్టీ ఆధారాలతో సహా నిలదీస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు కోపం వచ్చి బీపీ పెరుగుతోందని, మంత్రి నారా లోకేశ్ ను కాపాడుకోవడానికి ప్రభుత్వం తాపత్రయపడుతోందని జగన్ ఎద్దేవా చేశారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.

## రివ్యూలు కాదు.. రిజల్ట్స్ కావాలి అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి: "గంటల తరబడి చేసే రివ్యూలు కాదు... నాకు క్షేత్రస్థాయిలో ఫలితాలు కావాలి. రియాక్టివ్ (ప్రతిస్పందించే) పాలన నుంచి ప్రో-యాక్టివ్ (చురుకైన) పాలన దిశగా అధికారులు మారాలి. ఆలోచనలు అద్భుతంగా ఉన్నా, వాటిని అమలు చేయకపోతే అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ప్రారంభమైన 8వ జిల్లా కలెక్టర్ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. రెండు రోజుల పాటు మొత్తం 12 గంటల పాటు సాగే ఈ కీలక సదస్సులో తొలిరోజు, పాలనలో తీసుకురావాల్సిన మార్పులు, అభివృద్ధి లక్ష్యాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

'వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్'.. ఇదే మన మిషన్

ప్రజా సేవకులుగా అహంభావాలకు తావివ్వకుండా పనిచేయాలని సూచించిన ముఖ్యమంత్రి, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాలంటే ముందుగా యాజమాన్య బాధ్యత (ఓనర్‌షిప్) తీసుకోవడం అలవర్చుకోవాలని హితవు పలికారు. "ఫైల్ పెండింగ్‌లో ఉందంటే అభివృద్ధి పెండింగ్‌లో ఉన్నట్టే. ఫిర్యాదు పెండింగ్‌లో ఉందంటే ప్రజలకు న్యాయం ఆలస్యమవుతున్నట్టే. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు, వాస్తవాలు నిర్భయంగా చెప్పండి. సమస్యను దాచిపెడితే అది పెద్దదవుతుంది, కానీ దానిపై బహిరంగంగా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు, ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించాలి. ఇందుకోసం శాఖలు, జిల్లాలు, సెక్రటరీలు, కలెక్టర్లు ఒకరితో ఒకరు ఆరోగ్యకరంగా పోటీపడాలి. 'వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్'... ఇదే మనందరినీ స్వర్ణాంధ్ర లక్ష్యం వైపు నడిపిస్తుంది" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

'సీఈఓ' కన్నా 'వాటర్ మ్యాన్' గుర్తింపే ఆనందం

ఈ సందర్భంగా, సాగునీటి రంగంలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ఎకనమిక్ టైమ్స్ పత్రిక ముఖ్యమంత్రిని 'సీఈఓ టు వాటర్‌మ్యాన్' అంటూ ప్రచురించిన కథనాన్ని ప్రస్తావించారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు, ఆ గుర్తింపు తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు.

"గతంలో గ్లోబల్ డ్రీమ్ కేబినెట్‌లో నా పేరు వచ్చినప్పుడు గానీ, నన్ను సీఈఓ సీఎం అన్నప్పుడు గానీ నేను ఇంతలా సంతోషించలేదు. రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు, భౌగోళిక అసమానతల కారణంగా నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలకు నీటిని అందించగలిగినప్పుడే నాకు నిజమైన సంతృప్తి. ఆ నీటి భద్రత, సంరక్షణ చర్యలను గుర్తించి 'వాటర్ మ్యాన్' అని పేరు పెట్టినందుకు సంతోషంగా ఉంది" అని ఆయన భావోద్వేగంగా అన్నారు. ఈ వ్యాఖ్యల అనంతరం సాగునీటి రంగంలో ముఖ్యమంత్రి కృషికి అభినందనగా సమావేశంలో ఉన్న కలెక్టర్లు, అధికారులు, మంత్రులు లేచి నిలబడి చప్పట్లతో (స్టాండింగ్ ఓవేషన్) గౌరవం తెలిపారు.

టీమ్ విజయంతోనే అభివృద్ధి సాధ్యం

గడిచిన 27 నెలల్లో రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టామని, రూ.1.40 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశామని సీఎం వివరించారు. "హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్-1, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీళ్లిచ్చాం. పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఈ విజయాలన్నీ ఏ ఒక్కరి వల్లో సాధ్యం కాలేదు. ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో పాటు మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు అందరూ ఒక జట్టుగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది. ఇది టీమ్ సక్సెస్" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన సోదరుడికి కట్టబెట్టాడు: కేటీఆర్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ వివాదాస్పద భూ కేటాయింపు [illegible] అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, ఆ సమయమంతా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాకుండా తన సొంత సోదరులు, బినామీ షెల్ కంపెనీలకు భూములు కట్టబెట్టేందుకే కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేవలం రూ. లక్ష మూలధనంతో [illegible] కంపెనీకి ఐదెకరాల విలువైన భూమిని ఎలా కేటాయిస్తారని కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎవరైనా కేవలం లక్ష రూపాయలతో స్టార్టప్ పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వందల కోట్ల విలువైన భూములు ఇస్తుందా..? అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ [illegible] ఇక్కడ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడి కోసం 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన్' సంస్థతో ఒప్పందాలు కుదుర్చుకుని, డిఫెన్స్ సెంటర్ పేరుతో భూముల్ని కొల్లగొడుతోందని ఆరోపించారు. నెలకు రూ.4,000 పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందని చెప్పారు. [illegible] ఈ భూ కుంభకోణంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే తక్షణమే [illegible] ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తమిళనాడులో రాష్ట్ర పార్టీగా టీవీకే.. విజయ్ పార్టీకి ఈసీ అధికారిక గుర్తింపు

తమిళనాడు: ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) రాష్ట్ర పార్టీగా అధికారిక గుర్తింపునిచ్చింది. పార్టీకి శాశ్వత ఎన్నికల గుర్తుగా 'విజిల్'ను కేటాయిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే కనబరిచిన అద్భుత పనితీరు ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన టీవీకే, మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 108 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. రాష్ట్రవ్యాప్తంగా పోలైన ఓట్లలో 34.92 శాతం సాధించి తన సత్తా చాటింది. ఎన్నికల నిబంధనల ప్రకారం, ఒక పార్టీకి రాష్ట్ర పార్టీ హోదా దక్కాలంటే కనీసం 6 శాతం ఓట్లతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలు గెలవాలి లేదా మొత్తం ఓట్లలో 8 శాతం సాధించాలి. టీవీకే ఈ నిబంధనలను సునాయాసంగా అధిగమించి ఈ గుర్తింపును సొంతం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీవీకేకు 'విజిల్'ను ఉమ్మడి గుర్తుగా ఈసీ కేటాయించగా, ఎన్నికల్లో సాధించిన ఘన విజయం నేపథ్యంలో ఇప్పుడు అదే గుర్తునే శాశ్వతంగా ఖరారు చేసింది. తాజా గుర్తింపుతో భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ టీవీకే ఇదే గుర్తుపై పోటీ చేసే అవకాశం లభించింది. తమిళనాడులో ఇప్పటికే గుర్తింపు పొందిన డీఎంకే, ఏఐఏడీఎంకే, సీపీఐ, వీసీకే, నామ్ తమిళర్ కట్చి, డీఎండీకే వంటి పార్టీల సరసన ఇప్పుడు టీవీకే కూడా చేరింది. ఫలితంగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల సంఖ్య ఏడుకు చేరుకుంది. ఈ పరిణామం తమిళ రాజకీయాల్లో టీవీకేను ఒక ప్రధాన శక్తిగా ఆవిష్కరించింది.

## వందేమాతరంపై కాంగ్రెస్ వర్సెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్.. కారణమిదే

ఢిల్లీ: జమ్ముకాశ్మీర్‌లో అధికారంలో ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ), కాంగ్రెస్ కూటమిలో విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. 'వందేమాతరం' గీతాలాపన విషయంలో తలెత్తిన ఈ వివాదం, కూటమిలోని ఆధిపత్య పోరుకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల శ్రీనగర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆయన తండ్రి ఫరూక్ అబ్దుల్లా కేంద్ర ప్రభుత్వ నూతన నిబంధనల మేరకు ఆరు చరణాల పూర్తి 'వందేమాతరం' గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో గౌరవసూచకంగా నిలబడ్డారు. అయితే, దీనిపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. 1937 నాటి పార్టీ తీర్మానం ప్రకారం వందేమాతరంలోని తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని, మిత్రపక్షాలు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచించారు. కాంగ్రెస్ సూచనను నేషనల్ కాన్ఫరెన్స్ తోసిపుచ్చింది. పార్లమెంటు చట్టం ప్రకారం జాతీయ గీతాలను గౌరవించడం తమ రాజ్యాంగబద్ధమైన విధి అని, దీనికి పార్టీల సిద్ధాంతాలతో సంబంధం లేదని ఎన్సీ అధికార ప్రతినిధి తన్వీర్ సాదిక్ స్పష్టం చేశారు. అయితే, ఈ రెండు పార్టీల మధ్య వివాదం కేవలం వందేమాతర గీతానికి పరిమితం కాలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎన్సీ 42 స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ కేవలం 6 స్థానాలకే పరిమితమైంది. దీంతో కూటమిలో తమదే పైచేయి అని నిరూపించుకునేందుకు ఎన్సీ ప్రయత్నిస్తోంది. గతంలో కాంగ్రెస్ చేపట్టిన 'ఓటు చోరీ' ప్రచారం, రాష్ట్ర హోదాపై ఆందోళనలు, రాజ్యసభ సీట్ల కేటాయింపు వంటి అంశాల్లోనూ ఉభయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. 1987లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడం వల్ల తమ ప్రాంతీయ అస్తిత్వం దెబ్బతిన్నదనే భావన ఎన్సీ శ్రేణుల్లో బలంగా ఉంది. ఈ చారిత్రక కారణాల వల్లే కాంగ్రెస్ ఆధిపత్యాన్ని ఎన్సీ నాయకత్వం గట్టిగా వ్యతిరేకిస్తున్నట్లు కనిపిస్తోంది.

## ప్రజల అంచనాలకు తగ్గట్టు కలెక్టర్లు మారాలి.. టెక్నాలజీ, ఏఐ వాడకం తప్పనిసరి: సీఎం చంద్రబాబు

అమరావతి: ప్రజల ఆశలు, అంచనాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని, కొత్త తరం నాయకత్వ పద్ధతులను (న్యూ ఏజ్ లీడర్‌షిప్) అలవర్చుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పరిపాలనలో టెక్నాలజీని అందిపుచ్చుకుని, వేగవంతమైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం అమరావతిలో జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో "లీడర్‌షిప్ - న్యూ ఏజ్ గవర్నెన్స్" అనే అంశంపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "గతంలో అనేక అంశాలపై దృష్టి సారించినా, ఇప్పుడు ప్రధానంగా నాయకత్వంపైనే ఆలోచించాలని నిర్ణయించాం. సరైన నాయకత్వంతోనే వేగంగా ఫలితాలు సాధించి, స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలను చేరుకోగలం. నాయకత్వం అనేది స్వీయ ప్రేరణ. ఈ విషయంలో మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం చూడటం పాత కాలపు పద్ధతి" అని అన్నారు. ప్రస్తుతం నాయకత్వ మార్పు దశలో ఉన్నామని, అందరూ కొత్త నాయకత్వ పంథాను అనుసరించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగ వ్యవస్థలు కూడా రూపాంతరం చెందుతున్నాయని, ఈ క్రమంలో అధికారులు, రాజకీయ నేతలకు విశ్వసనీయతే అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. నైపుణ్యాలకు నిరంతరం పదును పెట్టుకోవడం ద్వారానే వృత్తిలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు. టెక్నాలజీ ప్రాధాన్యాన్ని వివరిస్తూ, "నేర్చుకోవడం అనేది నిరంతర ప్రక్రియగా మారాలి. ఆన్‌లైన్‌లో ఫైళ్ల నిర్వహణ, అవేర్, డేటా లేక్ వంటి సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా డేటాను విశ్లేషించుకుని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా కచ్చితమైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలి" అని ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ పారిశ్రామికవేత్తలు అత్యుత్తమంగా రాణిస్తున్నారని, ఏ వ్యవస్థలోనైనా ఇమిడిపోయే తత్వం భారతీయుల సొంతమని, ఆ స్ఫూర్తితో అధికారులు పనిచేయాలని ఆకాంక్షించారు.

## 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్ అవకాశం

అమరావతి : రాష్ట్రంలో శతాబ్దాల కాలంగా కొనసాగుతున్న భూసమస్యలకు చరమగీతం పాడుతూ, భూయజమానులకు వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాలకు రిజిస్ట్రేషన్లకు అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. అయితే ఫ్రీహోల్డ్ భూముల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు గుర్తించిన 4 లక్షల ఎకరాలపై పూర్తిస్థాయి విచారణ తర్వాత తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా 22-ఏ (నిషేధిత) జాబితాలో చేర్చిన 28 లక్షల ఎకరాలను ఇప్పటికే తొలగించామని తెలిపారు. 22-ఏ తొలగింపు ప్రక్రియను సులభతరం చేస్తూ జీవో నెం.444 జారీ చేశామని, దీని ద్వారా వచ్చిన 28,790 ఎకరాల దరఖాస్తుల్లో ఇప్పటికే 1,100 ఎకరాలను జాబితా నుంచి తొలగించామని, మిగిలిన వాటిపై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఇకపై ఏదైనా ప్రైవేట్ భూమిని 22-ఏ జాబితాలో చేర్చాలంటే సంబంధిత అధికారే ఆ భూమి స్వభావాన్ని నిరూపించాల్సి ఉంటుందని, అందుకు స్పష్టమైన విధివిధానాలతో జీవో నెం.445 తెచ్చామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో పెడితే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వట్టిచెరుకూరు, శెట్టిపల్లి, పుల్లడిగుంట, కంగుంది, అవులపల్లి, గూటుపల్లి సహా కోనసీమ జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో వేలాది మందికి ఆస్తులపై హక్కులు పునరుద్ధరించామని చెప్పారు. కైకలూరు నియోజకవర్గంలోనూ స్థానిక ఎమ్మెల్యే చొరవతో నాలుగు గ్రామాల్లోని రెండు వేల ఎకరాలకు పైగా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారానికై "మీ భూమి - బ్లాక్‌చైన్ టెక్నాలజీ" ప్రాజెక్ట్ ను అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ ను విజయవంతం చేసేందుకు కలెక్టర్లు నిరంతరం ప్రాజెక్టు అమలు తీరును పర్యవేక్షించాలన్నారు. గత ప్రభుత్వంలో మాదిరి తప్పులకు ఆస్కారం లేకుండా రీ సర్వే 2.0ను సమర్థవంతంగా చేస్తున్నామని, సర్వే శాఖ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగడం సంతోషకరమని, అయితే వందశాతం తప్పుల్లేకుండా రీ సర్వే చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు.

## ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. డీఏలపై సీఎం రేవంత్ కీలక హామీ

హైదరాబాద్: ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వ ఆహ్వానం మేరకు సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు. పీఆర్సీ కమిటీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను కూడా జేఏసీ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ సంఘాల నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. తాను ఎప్పుడూ ఉద్యోగుల పక్షానే ఉంటానని హామీ ఇచ్చినట్లు 'తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్' (టీఆర్‌ఈఎస్‌ఏ) రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి తెలిపారు. ఆరు డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు వెల్లడించారు. పీఆర్సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సీఎం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడంపై టీఆర్‌ఈఎస్‌ఏ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో టీఆర్‌ఈఎస్‌ఏ గౌరవాధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఉన్నారు.

## స్వచ్ఛతాన్' పోస్టర్‌ను రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్

అమరావతి: సూర్య స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న విజయవాడలో భారీ స్థాయిలో నిర్వహించే స్వచ్ఛతాన్ పోస్టర్ ని మానవ వనరుల అభివృద్ధి, విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి పరిధిలోని కరకట్ట పక్కన గల తమ నివాసంలో ఆవిష్కరించారు. స్వచ్ఛతా రన్‌లో పాల్గొనేవారు తమ పేర్లను రిజిస్టర్ చేసుకునేందుకు అమరావతిరన్నర్స్.కామ్ పోర్టల్‌ని కూడా మంత్రి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఈ ఈవెంట్ నిర్వహించే అమరావతిరన్నర్స్ అధ్యక్షులు రమేష్ రావి, వారి బృందం సభ్యులు పాల్గొన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియమ్ వద్ద ఆ రోజు ఉదయం 5 గంటలకు స్వచ్ఛతా రన్ ప్రారంభమవుతుంది. 5కే, 10కే, 21.1కే (ఆఫ్ మేరాతన్) మూడు కేటగిరీలలో ఈ రన్ ని 'అమరావతి రన్నర్స్' వారు నిర్వహిస్తారు. బాలురు, బాలికలు, యువత ... అన్ని వయసుల వారు పాల్గొనడానికి అవకాశం కల్పిస్తారు. పాల్గొనేవారికి టీషర్ట్స్ తోపాటు బ్రేక్ ఫాస్ట్ కూడా ఏర్పాటు చేస్తారు. అన్ని విభాగాలలో విజేతలకు దాదాపు రూ.10 లక్షల విలువైన బహుమతులతోపాటు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తారు. పాల్గొన్నవారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తారు. ఈ రన్ లో పాల్గొనేవారు ఈ నెల 20వ తేదీ లోపల తమ పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. రాష్ట్రంతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 10 వేల మంది స్వచ్ఛతా రన్‌లో పాల్గొనే అవకాశం ఉంది. ముఖ్యంగా విద్యార్థులు, యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు వారికి ఆరోగ్యకరమైన జీవనశైలి, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా ప్రోత్సహిస్తారు. విజయవాడలోనే ఇటువంటి రన్ నిర్వహించడం విద్యార్థులకు, యువతకు మంచి అవకాశంగా భావిస్తున్నారు.

## సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా?: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని... కేసీఆర్ హయాంలో లభించిన 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ స్థానంలో మళ్లీ పాతకాలపు కరెంటు కోతలు పునరావృతమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లికి చెందిన రైతులు తమ కష్టాలను వెళ్లబోసుకుంటున్న వీడియోను సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పంచుకుంటూ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి వచ్చిన అసలైన మార్పు ఇదేనా?" అని కేటీఆర్ తన పోస్టులో ప్రశ్నించారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి పాలమూరు జిల్లాలో, ఆయన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలోనే రైతులు విద్యుత్ కోతలతో విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా వోల్టేజ్, సమయానికి కరెంటు రాకపోవడంతో పొలాలకు నీళ్లు పారక పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు.

## ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది

హైదరాబాద్: తెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. నీటిపారుదల, విద్యుత్ శాఖలు సంయుక్తంగా నాగార్జునసాగర్, శ్రీశైలం సహా రాష్ట్రంలోని పలు ప్రధాన రిజర్వాయర్లను దీనికోసం సమగ్రంగా పరిశీలిస్తున్నాయని చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అధిక వ్యయం కావడం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు/సుంకాల వల్ల ఒక్క మెగావాట్ ప్రాజెక్టుపై దాదాపు రూ. 1.30 కోట్ల మేర అదనపు భారం పడుతోందని, ఈ నిబంధనలను కేంద్రం సడలిస్తే రాష్ట్రానికి సోలార్ విభాగంలో పెట్టుబడులు భారీగా వెల్లువెత్తుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయం పెరగడంతో విద్యుత్ డిమాండ్ ఏకంగా 19,000 మెగావాట్లకు చేరిందని తెలిపారు. పేదలు, రైతుల విద్యుత్ సబ్సిడీల కోసం ప్రభుత్వం ఏటా రూ. 19,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఉచిత సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేస్తున్నట్లు భట్టి ప్రకటించారు. అమ్రాబాద్ పరిధిలోని 80 గ్రామాలను పూర్తిస్థాయిలో సోలరైజ్ చేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, అక్కడ స్వతంత్ర 'మైక్రో గ్రిడ్లు' నిర్మించేందుకు కసరత్తు జరుగుతోందన్నారు. సాధారణ రైతులు, ప్రజలు తమ ఇళ్లు, పొలాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

## దుష్ప్రచారాలు నమ్మొద్దు గణేశ్ నిమజ్జనాలపై హైడ్రా చీఫ్ రంగనాథ్

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలు, వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా ఎప్పుడూ వ్యతిరేకం కాదని, తాము పునరుద్ధరణ పనులు చేపడుతున్న చెరువుల వద్ద నిమజ్జనాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అసత్య ప్రచారాలను ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నోటిఫై చేసిన నాలుగైదు సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా బయో డైవర్సిటీగా గుర్తించిన అమీన్‌పూర్ చెరువు, నేచురల్ వెట్‌ల్యాండ్‌గా రక్షణ పొందిన కాప్రా చెరువులు ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీరు లేనందున అక్కడ ఎవరూ సమస్యలు సృష్టించవద్దని కోరారు. నగరంలోని మిగిలిన అన్ని చెరువులు, జలాశయాల్లో వినాయక నిమజ్జనాలు ఎప్పటిలాగే యథావిధిగా సాగుతాయని స్పష్టం చేశారు. ప్రధాన నీటి వనరులు, చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు, భక్తులు, ఉత్సవ కమిటీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు విస్తృతంగా 'బేబీ పాండ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైడ్రా సుందరీకరిస్తున్న చెరువుల వద్ద ఎటువంటి నిషేధాలు లేవని, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా నిర్వహించుకునేలా భాగ్యనగర ప్రజలు, ఉత్సవ సమితి ప్రతినిధులు సహకరించాలని కోరారు.

## మైనర్ల సోషల్ మీడియా వాడకం... పటిష్ఠమైన రక్షణ అవసరమన్న సుప్రీంకోర్టు

ఢిల్లీ: సోషల్ మీడియా ఖాతాల వినియోగం అంశంలో మైనర్లపై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం గురువారం నోటీసులు జారీ చేసింది. భారత కాంట్రాక్ట్ చట్టం ప్రకారం మైనర్లు ఎటువంటి ఒప్పందాల్లోనూ భాగస్వాములు కాలేరని, అలాంటప్పుడు సోషల్ మీడియా ఖాతాలు తెరిచే సమయంలో ఆన్‌లైన్ ఒప్పందాలను వారు ఎలా అంగీకరిస్తారని పిటిషనర్ ప్రశ్నించారు. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై సమాధానమివ్వాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ, న్యాయ శాఖలను ఆదేశించింది. 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. విచారణలో భాగంగా పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది హెచ్.ఎస్. ఫూల్కా వాదనలు వినిపిస్తూ, అమెరికాలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడంపై నిషేధం ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలతో ఏకీభవించిన జస్టిస్ సూర్యకాంత్, "భారత్‌లోనూ ఇటువంటి రక్షణ చర్యలు అవసరం ఉంది" అని వ్యాఖ్యానించారు. ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ బాగ్చి స్పందిస్తూ నియంత్రణ కోసం పటిష్ఠమైన 'ఫైర్‌వాల్స్' ఉండాలని అభిప్రాయపడ్డారు. మైనర్లు సోషల్ మీడియా ఖాతాలను ప్రారంభించడం వల్ల ఆన్‌లైన్ గ్రూమింగ్, లైంగిక వేధింపులు, సైబర్ బుల్లీయింగ్, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం వంటి ముప్పులను ఎదుర్కొంటున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. సోషల్ మీడియా సంస్థలు వయసు నిర్ధారణ కోసం పటిష్ఠమైన యంత్రాంగాన్ని అనుసరించేలా, మైనర్లు సొంతంగా ఖాతాలు తెరవకుండా నిరోధించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కాగా, తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండే ఖాతాల ద్వారా విద్యా సంబంధిత కంటెంట్‌ను వీక్షించేందుకు అనుమతించాలని ధర్మాసనం స్పష్టం చేసింది.

## కాకినాడ జిల్లాలో పులి సంచారం.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

అమరావతి: కాకినాడ జిల్లాలో పులి సంచారం స్థానికంగా ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం ధారపల్లి సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పులి తిరుగుతున్న సమాచారంతో ఆయన అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పులి కదలికలు, ప్రస్తుత పరిస్థితి, దానిని పట్టుకునేందుకు అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. పులి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అటవీ శాఖ, ప్రత్యేక 'హనుమాన్' బృందాలు నిరంతర నిఘా కొనసాగించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. పులి జనావాసాల్లోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాపిడ్ రెస్పాన్స్ బృందాలను సర్వసన్నద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ, వారికి భద్రతపై భరోసా కల్పించాలని అధికారులకు తెలిపారు. "ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అదే సమయంలో, పులికి ఎలాంటి హాని కలగకుండా చూడటం కూడా మన బాధ్యత" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## గల్వాన్ తర్వాత తొలిసారి.. మోదీ-జిన్‌పింగ్ భేటీకి రంగం సిద్ధం?

ఢిల్లీ: ఐదేళ్లుగా దూరంగా ఉన్న భారత్-చైనా సంబంధాల్లో కీలక పరిణామం చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశముంది. అదే జరిగితే 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఇద్దరు నేతలు ముఖాముఖి చర్చలు జరపడం ఇదే తొలిసారి అవుతుంది. జిన్‌పింగ్ శనివారం భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఏడేళ్ల తర్వాత ఆయన భారత్‌లో అడుగుపెట్టనున్నారు. ఇటీవల కిర్గిస్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, జిన్‌పింగ్ ఒకే వేదికపై కనిపించి కరచాలనం చేసుకున్నారు. అయితే అప్పుడు ద్వైపాక్షిక చర్చలు జరగలేదు. ఇప్పుడు బ్రిక్స్ వేదికగా భేటీ జరిగితే ఇరుదేశాల సంబంధాలపై దాని ప్రభావం కీలకంగా ఉండొచ్చు.

సరిహద్దు నుంచి వాణిజ్యం వరకు..

జిన్‌పింగ్ పర్యటనకు ముందు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చైనాలో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. సరిహద్దు వ్యవహారాలపై డబ్ల్యూఎంసీసీ సమావేశం తర్వాత ఇరుదేశాల ప్రత్యేక ప్రతినిధుల చర్చలు కూడా జరిగాయి. తాజా భేటీలో సరిహద్దు సమస్య, వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, ఎల్ఏసీ వద్ద ఉద్రిక్తతలు మళ్లీ తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

అరుణాచల్ ప్రదేశ్.. మరో కీలక అంశం

లడఖ్‌లో ఉద్రిక్తతలు తగ్గినా సరిహద్దు వివాదం మాత్రం పరిష్కారం కాలేదు. ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా చేస్తున్న వాదనలను భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమని చైనా చెబుతుండగా.. భారత్ దాన్ని పూర్తిగా తిరస్కరిస్తోంది. ఇటీవల అప్పర్ సుబన్‌సిరి ప్రాంతంలో చైనా సైనిక కదలికలపై వచ్చిన నివేదికలు కూడా ఆందోళన పెంచాయి. ఇలాంటి పరిస్థితుల్లో మోదీ-జిన్‌పింగ్ భేటీ జరిగితే సరిహద్దులో శాంతి, స్థిరత్వంపై భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసే అవకాశం ఉంది. అమెరికా సుంకాలు, పశ్చిమాసియాలో అస్థిరత నేపథ్యంలో ఇరుదేశాల మధ్య ఆర్థిక, దౌత్య సంబంధాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలన్నదీ చర్చకు రావచ్చు.

## తిరుమల భక్తులకు టీటీడీ భరోసా.. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంపు!

తిరుపతి: శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల సంక్షేమం కోసం చారిత్రక నిర్ణయాలు తీసుకుంది. తిరుమలలో ప్రమాదవశాత్తు మరణించే భక్తుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. అదేవిధంగా, కొండపై సహజంగా మరణించే భక్తుల కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశంలోని ఆలయాల పరిపాలనలో ఇలాంటి పథకం అమలు చేయడం ఇదే తొలిసారని టీటీడీ పేర్కొంది. బుధవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఈవో ముద్దాడ రవిచంద్ర పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన దర్శనం కల్పించడమే తమ లక్ష్యమని ఛైర్మన్ మీడియాకు తెలిపారు.

బ్రహ్మోత్సవాల షెడ్యూల్, సీఎం పర్యటన

సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ సర్వం సిద్ధం చేసింది. సెప్టెంబర్ 15న ఉత్సవాల ప్రారంభం రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం పెద్దశేష వాహన సేవలో పాల్గొంటారు. సెప్టెంబర్ 16న రిలయన్స్ సంస్థ విరాళంగా అందించిన 25 ఎలక్ట్రిక్ బస్సులను ఆయన ప్రారంభించడంతో పాటు, టీటీడీ 2027 క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు.

భారీ ఏర్పాట్లు, భద్రత

గతేడాదితో పోలిస్తే ఈసారి గరుడ సేవ రోజున 15-20 శాతం అధికంగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగా రోజుకు 10 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్‌గా సిద్ధం చేస్తున్నారు. అన్నప్రసాదం ఏర్పాట్లను కూడా గతేడాది 6.13 లక్షల భోజనాల నుంచి ఈసారి 9.30 లక్షలకు (52% పెరుగుదల) పెంచారు. భద్రతాపరంగా 3,000 మంది పోలీసులు, 2,500 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందిని మోహరిస్తున్నారు. పారిశుద్ధ్యం కోసం అదనంగా 3,300 మంది సిబ్బందిని నియమించారు. తిరుపతి నగరంలో ప్రత్యేక హోల్డింగ్ పాయింట్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి, అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా భక్తులను తిరుమలకు తరలించనున్నారు. ఈ సమావేశంలో పాలకమండలి మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని రిటైర్డ్ సీపీఎస్, ఎన్‌పీఎస్ పెన్షనర్లకు వర్తింపజేయడం, అన్నప్రసాదం వ్యర్థాలతో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు, నారాయణవనం, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో బంగారు తాపడం పనులకు ఆమోదం తెలిపారు. యాత్రకు వచ్చి అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు ఈ కొత్త బీమా పథకాలు అండగా నిలుస్తాయని టీటీడీ విశ్వాసం వ్యక్తం చేసింది.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# వాణి ఐ.టి.ఐ.లో వైభవంగా గ్రాడ్యుయేషన్ డే

**నైపుణ్యాలతోనే మెరుగైన భవిష్యత్తు: ఐటిఐ కన్వీనర్ సక్రూ నాయక్**




**ఖమ్మం, సెప్టెంబర్ 9 (అలంకృత):** స్థానిక వాణి ఐ.టి.ఐ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోర్సు పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్ (చీనూూ) పోర్టల్‌లో తమ ఐటిఐ సర్టిఫికెట్లతో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఎన్.ఎ.పి.ఎస్ నంబర్ పొందాలని సూచించారు. దీని ద్వారా వివిధ ప్రముఖ కంపెనీల్లో అప్రెంటిషిప్, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.దరిపల్లి విద్యా సంస్థల అధినేత, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకుని, కంపెనీలలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపల్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభ, కష్టపడే తత్వాన్ని గుర్తించి కంపెనీ హెచ్.ఆర్ విభాగం వారు జీతంతో పాటు ఇన్సెంటివ్స్, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ కల్పిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా విద్యార్థుల పురోగతికి కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ నిరంతరం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. డేర్ డిప్లొమా కళాశాల మైనింగ్ సీనియర్ ఫ్యాకల్టీ వెంకట్రామ్ విద్యార్థులకు కంపెనీ రూల్స్, షిఫ్ట్ విధానం, లీవ్స్, గ్రాట్యుటీ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథులను, అధ్యాపకులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో స్టాఫ్ వెంకటేశ్వరరావు, ట్రైనింగ్ ఆఫీసర్లు రవళిక, అస్మత్, ప్రవీణ్, యుగంధర్, శివ, యాకూబ్ పాషా మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భాగ్యనగర్ తండా రైల్వే సమస్యపై ఎస్టీ కమిషన్‌కు వినతి

**జాటోత్ హుస్సేన్ నాయక్‌కు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ వినతి**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 10, లోకల్ గైడ్ న్యూస్ :** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా, పరిసర ఐదు తండాల ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే రాకపోకల సమస్యను తక్షణమే పరిష్కరించాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ కోరారు. ఈ మేరకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న పోడు భూముల పట్టాలు, హక్కుల సమస్యలను కూడా ఎస్టీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకెళ్లారు. భాగ్యనగర్ తండా, పరిసర తండాలకు చెందిన రైతులు, రైతు కూలీలు ప్రతిరోజూ వ్యవసాయ పనుల కోసం రైల్వే ట్రాక్ దాటి పొలాలకు వెళ్లాల్సి వస్తోందని హర్ష నాయక్ వివరించారు. రైల్వే అధికారులు ట్రాక్ దాటేందుకు అనుమతి నిరాకరించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనుమతి లేకుండా ట్రాక్ దాటితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొందన్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు అధికారులకు వినతులు సమర్పించినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ప్రజల భద్రత, రాకపోకల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని జరుపుల బాలాజీ చేను సమీపంలోని రైల్వే స్తంభం నంబర్ కేఎస్/5/5 వద్ద అండర్‌పాస్ లేదా రైల్వే గేట్ ఏర్పాటు చేయాలని హర్ష నాయక్ కోరారు. సమస్యను సానుకూలంగా పరిశీలించి సంబంధిత రైల్వే, ప్రభుత్వ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చినట్లు హర్ష నాయక్ తెలిపారు. తండాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు, ప్రభుత్వం సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు.

## చందిప్ప గ్రామంలో అర్ధరాత్రి చోరీ కలకలం - వృద్ధురాలిపై దాడి.

**శంకర్ పల్లి, ( లోకల్ గైడ్ ):** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోరీ కలకలం రేపింది. అడ్డుకున్న వృద్ధురాలి పైదుండగులు కత్తితో దాడికి పాల్పడి పారిపోయారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, రాత్రి సుమారు 12.10 గంటల ప్రాంతంలో నలుగురు గుర్తుతెలియని దుండగులు గ్రామంలోని ఒక ఇంట్లోకి చొరబడి చోరీకి యత్నించారు. ఇంట్లో ఉన్న వృద్ధురాలు గమనించి కేకలు వేయడంతో దుండగులు ఆమెపై దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన పై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు వివరాలు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో చందిప్ప గ్రామంలో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తుక్కుగూడలో కేటీఆర్ ధర్నా కార్యక్రమానికి వెళుతున్న బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




**రాజేంద్ర నగర్ (లోకల్ గైడ్ ):** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కే టి ఆర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తరలివెళ్లే నాయకులను పోలీసులు ఎక్కడిక్కడ గృహ నిర్భంధం చేశారు. ఇందులో భాగంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పి. శివ ముదిరాజ్ ను అత్తాపూర్ పోలీసులు శివరాం పల్లిలో గృహ నిర్భంధం చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. నన్ను అరెస్ట్ చేయగలరు... కానీ ప్రజల గొంతును, ప్రజల్లో పెరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేకతను మాత్రం అరెస్ట్ చేయలేరని ఈ సందర్భంగా శివ ముదిరాజ్ ఈ ప్రభుత్వ తీరును తప్పు బట్టరు. అరెస్టులు, కేసులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని ప్రజల కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు .

### ఖమ్మం జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు ఆట వస్తువుల సరఫరాకు షార్ట్ టెండర్ ఆహ్వానం...

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం, సెప్టెంబర్ - 10: లోకల్ గైడ్:** ఖమ్మం జిల్లాలోని మొత్తం 28 పీఎం శ్రీ పాఠశాలలకు ఆట వస్తువులు సరఫరా చేయడానికి ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి షార్ట్ టెండర్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 28 పాఠశాలలకు గాను మొత్తం 167 రకాల ఆట వస్తువులను సరఫరా చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రతి పాఠశాలకు రూ. 50 వేల చొప్పున మొత్తం రూ. 14 లక్షలు ఇందుకు కేటాయించినట్లు తెలిపారు. ఈ టెండర్ ప్రక్రియలో పాల్గొనదలచిన అభ్యర్థులు ఖమ్మం జిల్లాకు చెందినవారై ఉండాలన్నారు. దరఖాస్తు ఉ షెడ్యూల్ రుసుము రూ. 4 వేలు వుంటుందని, ధరావతు సొమ్ము రూ. 50 వేలు డిమాండ్ డ్రాఫ్ట్ జిల్లా కలెక్టరు మరియు ఛైర్మన్, సమగ్ర శిక్ష, ఖమ్మం పేరున తీయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, కలెక్టరేట్, ఖమ్మం నందు ఈ నెల 15 నుండి నుండి ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 05:00 గంటల వరకు మాత్రమే సీల్డ్ టెండర్ దరఖాస్తులు స్వీకరించబడతాయని, నిర్ణీత గడువు దాటిన తర్వాత లేదా తపాలా (కొరియర్) ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించరని అదనపు కలెక్టర్ తెలిపారు.టెండర్లను ఈ నెల 19 న ఉదయం 11:00 గంటలకు అదనపు కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ ఛైర్మన్ సమక్షంలో టెండర్లు తెరవబడతాయని, టెండర్ గడువును పొడిగించేందుకు లేదా రద్దు పరిచేందుకు అదనపు కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ ఛైర్మన్ గారికి సంపూర్ణ అధికారం కలదని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గణనాయక.. ఆగమన్‌సమీపిస్తున్న పండగ ఊరువాడల్లో కొలాహలం

**ఆకాశాన్నంటుతున్న గణపతి విగ్రహాల ధరలు**

**గత ఏడాది కంటే 30 శాతం పెరుగుదల**

**ముడిసరుకులు, రవాణ భారంతో తప్పదంటున్న తయారీదారులు**





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :** ఆబాల గోపాలం సంబురంగా చేసుకునే వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో పల్లెలు, పట్టణాల్లో కోలాహలం నెలకొంది. గణనాథులు వేడుకలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో విగ్రహమూర్తులు తుదిమెరుగులు దిద్దుకుంటున్నారు. ఈనెల 14న వినాయక చవితి పండుగ ఉండగా భాగ్యనగరం తర్వాత అత్యంత వైభవంగా జరిగే ఆదిలాబాద్ జిల్లాలో సందడి మొదలైంది. ఆబాల గోపాలం సంబురంగా చేసుకునే వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో పల్లెలు, పట్టణాల్లో కోలాహలం నెలకొంది. గణనాథులు వేడుకలక సిద్ధమవుతున్న నేపథ్యంలో విగ్రహ మూర్తులు తుదిమెరుగులు దిద్దుకుంటున్నారు. ఈనెల 14న వినాయక చవితి పండుగ ఉండగా భాగ్యనగరం తర్వాత అత్యంత వైభవంగా జరిగే ఆదిలాబాద్ జిల్లాలో పండగ వేడుకలకు సందడి మొదలైంది. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ పట్టణంలో 250కి పైగా విగ్రహాలు ప్రతిష్టిస్తుండగా ఇప్పటికే మండపాల నిర్వహకులతో పోలీసులు పలు దఫాలుగా శాంతి కమిటీలు నిర్వహక కమిటీలతో సమావేశమై పండగ ఉత్సవాల్లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తున్నారు. ఎక్కడ చూసిన కళాకారులు తీరొక్క రీతిల్లో విభిన్న రూపాల్లో విగ్రహాలను అందంగా తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

**ఈసారి విగ్రహాల తయారీ భారం తడిసిమోపెడు..**

ఈసారి వినాయక ఉత్సవాలకు ఖర్చులు భారీగా పెరగనున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్, కొబ్బరి పీచు, రంగులు తదితర ముడి వస్తువుల ధరలు పెరుగడంతో పాటు రవాణ చార్జీల భారం దృష్ట్యా విగ్రహాల ధరలు పెంచాల్సి వస్తుందని, విగ్రహాల తయారి కళాకారుడు చౌదరి పేర్కొన్నారు. ఐదు అడుగుల విగ్రహాలు మొదలుకుని ముప్పై అడుగుల వరకు భారీ విగ్రహాలను అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. ఆదిలాబాద్ లోని ఇండస్ట్రీయల్ ఏరియా, కైలాస్నగర్, భాగ్య నగర్, కోలిపుర, ద్వారకా నగర్, తాటిగూడ, తిర్పెల్లి, తదితర కాలనీల్లో విగ్రహాల తయారీల సందడి కనిపిస్తోంది. వినాయకులను సృజనాత్మకంగా తీర్చిదిద్దుతూ రంగుల అల్లికలతో విగ్రహాలకు ప్రత్యేక శోభ సంతరించుకుంది గత ఏడాది 20 ఫీట్లు ఉన్న విగ్రహాలు 80వేలకు పైగా పలుకగా ఇప్పుడు అదేస్థాయిలో ఉన్న విగ్రహాలకు లక్షకు పైనే ధర పలుకుతుంది. బేరసారాల్లో ఎంతో కొంత తగ్గిన విగ్రహాల తయారి ఖర్చుల భారం పెరుగడం వల్ల ధరలు పెంచకతప్పడం లేదని పట్టణానికి చెందిన మహేందర్ అనే కళాకారుడు పేర్కొన్నారు. అయితే పర్యావరణం దృష్ట్యా మట్టి వినాయకుల తయారీకి సైతం రంగులు, పీచు ఖర్చుల భారం పెరుగడం వల్ల ధరలు పెంచాల్సి వస్తుందని శ్రీనివాస్ అనే విగ్రహాల తయారీ కళాకారుడు అంటున్నారు. ముఖ్యంగా అదనపు అలంకరణలు, పట్టుపంచె, దోతి ఖరీదైన వస్త్రాలు, హంగు ఆర్భాటలకు అనుగుణంగా ధరలు పెరగడం అనివార్యంగా మారిందని అంటున్నారు.

**తీరొక్క రూపంలో కొలువుకానున్న గణనాథులు**

ఆదిలాబాద్ పట్టణంలో రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో నవరాత్రి ఉత్సవాలకు మండపాల నిర్వహకులు అన్ని ఏర్పాట్లు గావిస్తున్నారు. భక్తుల మదిని దోదేవివిధరకాల భంగిమలు, ఆకృతులతో చక్కటి రంగులనుఅద్భుతంగా తీర్చిదిద్ది అమ్మకానికి తీర్తిదిద్దారు గతంలో - కలకత్తా నుండి ఆదిలాబాద్ కు తరలివచ్చి భారీ ఎత్తన విగ్రహాలను తయారు చేసే కళాకారులు, ఇప్పుడు మహారాష్ట్ర నుండి ఇక్కడికి వచ్చి ఉపాధి పొందుతున్నారు. పట్టణంలోని కుమార్ పేట్ గణేష్ మండలైదరాబాద్ తర్వాత - రాష్ట్రంలోనే అతిపెద్ద వినాయకుడిగా పేరు గడిస్తుంది. మట్టితో నెలరోజుల పాటు తయారు చేసి అక్కడే నీటి మోటార్ల ద్వారపాత బావిలో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుంది. కుమార్ పేట్ గణేష్ తోపాటు తిర్పెల్లి, భుక్తాపూర్, " వినాయక్ చౌక్ గణపతులు ఎవర్ గ్రీన్ మండపాలుగా పేరు సాధించాయి. హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలను ఈసారి ప్రశాంత వాతావరణంలో పర్యావరణ సమతుల్యత లోపించకుండా కన్నులపండుగగా జరుపుకుంటామని, పోలీసులు కూడ పూర్తి సహాయ " సహకారాలు అందించాలని ఉత్సవ సమితి నూతన అధ్యక్షులు బెండలచ్చన్న ఆంధ్రప్రభకు వివరించారు

# కరిగిపోతున్న భూగర్భ జలాలు..

**వర్షాలు, చెరువులు నిండుతున్నా తెలంగాణలో భూగర్భ జలాల క్షీణత ఆందోళన కలిగిస్తోంది. బోర్ల వినియోగం, పట్టణీకరణ, వర్షపు నీటి సంరక్షణ, జల పునరుత్పత్తిపై ప్రత్యేక దృష్టి అవసరంపై**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :** వర్షాలు పడుతున్నాయి.. చెరువులు నిండుతున్నాయి.. అయినా నేల అడుగున నీటి నిల్వలు మాత్రం నెమ్మదిగా కరిగిపోతున్నాయి. భూగర్భ జలాలపై ఆధారపడటం పెరుగడం పెరుగుతున్న బోర్లు, పట్టణీకరణతో తగ్గుతున్న నీటి చొరబాటు ప్రాంతాలు భవిష్యత్ జల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. తెలంగాణలో తాజా గణాంకాలు కూడా ఇదే హెచ్చరికను ఇస్తున్నాయి. ఒక్క నెలలో నీటిమట్టం పెరగడం కాదు.. ఏళ్లుగా భూగర్భ జలాల పరిస్థితి ఎలా మారుతోంది అన్నదే ఇప్పుడు కీలకం. ఐక్యరాజ్యసమితి విశ్వ విద్యాలయం 2026 జనవరిలో విడుదల చేసిన ప్రపంచ జల అధ్యయనం ప్రకారం, ప్రపంచంలోని ప్రధాన భూగర్భ జలాశయాల్లో దాదాపు 70 శాతం దీర్ఘకాలిక క్షీణతను ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ గృహ అవసరాలకు వినియోగించే నీటిలో సుమారు సగం, సాగునీటిలో 40 శాతానికి పైగా భూగర్భ జలాల నుంచే వస్తోంది. అయితే అధికంగా నీటిని వెలికితీయడం వల్ల భూమి దిగజారే ప్రమాదం పెరుగుతోంది.

**వర్షపు నీటికి దారి ఎక్కడ**

కేంద్ర భూగర్భ జల మండలి 2025 అంచనాల ప్రకారం దేశంలో భూగర్భ జల వినియోగ దశ 60.63 శాతం , తెలంగాణలో 46.69 శాతం, ఆంధ్రప్రదేశ్లో 31.51 శాతంగా ఉంది. తెలంగాణలో 2026 ఆగస్టులో సగటు భూగర్భ జలమట్టం 7.87 మీటర్లుగా నమోదైనా, గతేడాదితో పోలిస్తే 2.09 మీటర్లు తగ్గింది. 30 జిల్లాల్లో క్షీణత నమోదైంది. అందువల్ల నెలవారీ మార్పుల కంటే దీర్ఘకాలిక జలమట్టాల ధోరణిపైనే దృష్టి పెట్టాలి. వర్షం పడటం ఒక్కటే భూగర్భ జల భద్రతకు హామీ కాదు.. ఆ నీటిలో ఎంత భూమిలోకి చేరుతుందన్నదే కీలకం. తెలంగాణలో సెప్టెం బర్ 1 నాటికి 473.9 మి.మీ. వర్షపాతం నమోదై, సాధారణంతో పోలిస్తే 18 శాతం లోటు కనిపించింది. 33 జిల్లాల్లో 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. అయితే భూగర్భ జలాల క్షీణతకు వర్షపాతం లోటుతో పాటు నేల స్వభావం, బోర్ల వినియోగం, సాగువిధానం, పట్టణీకరణ వంటి కారణమే. ముఖ్యంగా హైదరాబాద్లో చెరువులు, కుంటలు, సహజ నీటి మార్గాలు, నీటి చొరబాటు ప్రాంతాలను కాపాడటం అత్యవసరం.

**బోర్ల లోతు కాదు.. జల భద్రతే ముఖ్యం!**

భూగర్భ జలాల సమస్యకు మరింత లోతైన బోర్లు తవ్వడం శాశ్వత పరిష్కారం కాదు. వర్షపు నీటిని నిల్వ చేయడం, చెరువులు-కుంటలను పునరుద్ధరించడం, చెక్ డ్యాములు, పర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ బావులు ఏర్పాటు చేయడంతో పాటు పట్టణాల్లో వర్షపు నీటి సేకరణ వ్యవస్థలను బలోపేతం చేయాలి. స్థానిక భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా జల సంరక్షణ ప్రణాళికలు రూపొందించాలి. బోర్లపై అధికంగా ఆధారపడే ప్రాంతాలను గుర్తించి నీటి వినియోగాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాలి. రైతులకు పంటల ఎంపిక, సూక్ష్మ సాగునీటి విధానాలు, నీటి పొదుపు, నేలలో తేమను కాపాడే పద్ధతులపై శాస్త్రీయ సూచనలు అందించాలి. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించడమే దీర్ఘకాలిక వ్యవసాయ, జల భద్రతకు కీలకం.

**నేడు తీసుకునే నిర్ణయమే.. రేపటి భవిష్యత్తు!**

భూగర్భ జలాల రక్షణ ప్రభుత్వ శాఖలకే పరిమితమైన బాధ్యత కాదు. అందరూ భాగస్వాములు కావాలి. భూగర్భ జలాల మార్పులకు ఎల్నినోను మాత్రమే కారణంగా చూడకుండా.. వర్షపాతం, నీటి వినియోగం, భూగర్భ నిర్మాణం, పంటల విధానం, పట్టణీకరణ, నీరు నేలలోకి చేరే సామర్థ్యం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలి. సంక్షోభం వచ్చిన తర్వాత బోరు మరింత లోతుగా తవ్వడం తాత్కాలిక ఉపశమనమే. వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను తిరిగి నింపడమే శాశ్వత పరిష్కారం. నేలలోని నీటిని వినియోగించే వనరుగా కాకుండా.. భవిష్యత్ తరాల కోసం కాపాడాల్సిన సహజ సంపదగా చూడాలి. నేటి నీటి నిర్ణయాలే.. రేపటి జీవన దిశను నిర్ణయిస్తాయి.

# అంతా అయోమయం ..!ఓటరు జాబితా

**నోటీసులు అందినా విచారణకు గైర్హాజరు**

**ఇంటింటి సర్వేలో బిఎలిఒ ఇష్టారాజ్యం**

**పేరు, అక్షరాల మార్పుతో ఓటర్లకు తప్పని కొత్త తంటాలు**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక జాబితా సవరణ ప్రక్రియలో జారీ చేస్తున్న నోటీసులు కొత్త ఆందోళనకు దారి తీస్తున్నాయి. ఎన్యుమరేషన్ ఫారాన్ని అన్నివివరాలతో భర్తీ చేసిన నోటీసులు రావడంతో చాలా మంది గందరగోళానికి గురవుతున్నారు. నో మ్యాపింగ్, అనామలిస్ కారణంగగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఈ కేటగిరిలో చేరిన వారు దాదాపు 3.5 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరందరికి ఇప్పటికే నోటీసులు అందాల్సి ఉండగా సుమారు లక్ష 50 వేల మందికి మాత్రమే నోటీసులు అందాయి. షెడ్యూల్ మేరకు నోటీసుల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా! ఉండగా కొన్ని నియోజకవర్గాల్లో ఇంకా ప్రారంభం కాకపోవడం విస్మయానికి గురి చేస్తుంది.

**ఉమ్మడి ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక జాబితా సవరణ ప్రక్రియలో జారీ చేస్తున్న నోటీసులు కొత్త ఆందోళనకు దారి తీస్తున్నాయి. ఎన్యుమరేషన్ ఫారాన్ని అన్నివివరాల తో బర్తీ చేసిననోటీసులు రావడంతో చాలా మంది గందరగోళానికి గురవుతున్నారు. నో మ్యాపింగ్, అనామలిస్ కారణంగగా ఆదిలా బాద్ ఉమ్మడి జిల్లాలో ఈ కేటాగిరిలో చేరిన వారు దాదాపు 3.5 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరందరికి ఇప్పటికే నోటీసులు అందాల్సి ఉండగా సుమారు లక్ష50వేల మందికి మాత్రమే నోటీసులు అందాయి. షెడ్యూల్ మేరకు నోటీసుల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా కొన్ని నియోజక వర్గాల్లో ఇంకా ప్రారంభం కాకపోవడం విష్మయానికి గురి చేస్తుంది. సెప్టెంబర్ 16 వరకు మాత్రమే అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉండగా చాలా మందికి కొత్త అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. వీటికి సంబంధించిన ప్రజలకు తగిన సమా చారం అందించడంలో స్థానిక అధికారులు విఫలమైనట్లు విమర్శలు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వార్డు సభలు నిర్వహించినప్పటికీ ప్రజలకు కనీసం సమాచారం లేకపోవడం గమనార్హం. దీంతో నోటీసుల జారీ నుండి వాటిపంపిణీ ఆతర్వాత వివరణ తీసుకునే

నోటీసులు అందిన విచారణకు గైర్హాజరు ఇంటింటి సర్వేలో బిఎల్ఎల ఇష్టారాజ్యం

పేరు, అక్షరాల మార్పుతో ఓటర్లకు తప్పని కొత్త తంటాలు

వరకు ప్రతీదశలోనూ స్పష్టత లోపించడం ఆందోళన కలిగిస్తోందని కొందరు ఓటర్లు చెప ఎతున్నారు. స్వల్ప దోషాలు ఉన్నవారికి నోటీసులు ఇవ్వవద్దని సంబంధిత అధికారు" ల సరి చేయాలని ఎన్నికల అధికారులతో పాటు ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో పర్యటించి వెళ్లిన పరిశీలకురాలు యోగితా రాణ ఆదేశాలు జారీ చేశారు.

చిన్నపాటితప్పులకు సైతం విచారణకు రావాలని పిలుపు

ఓటరు జాబితాలో ఓటరు పేరు, తండ్రి పేరు ఇంటిపేరు చిరునామాలో చిన్నపాటి తప్పులున్న ఒక్క అక్షరదోషం ఉన్న నిర్ణీత తేదీపై అధికారుల ముందు విచారణకు హాజరుకావాలని నోటీసులు రావడంపై ఆగ్రహం వ్యక్తమవుతుంది. అంతమాత్రందానికి విచారణకు హాజరయ్యే కంటే కొత్తగా తిరిగి నమోదు చేసుకుంటే సరిపోతుందని అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఎన్యుమ రేషన్ ఫారంలో తాము అన్ని వివరాలు సక్రమంగా బర్తీ చేసినప్పటికి సంబందిత యాప్ వివరాల నమోదు సందర్భంగా తప్పులు దొర్లితే ఇందుకు బాధ్యులు ఎవరనే ప్రశ్న రేకెత్తిస్తుంది. తప్పుడు డాటాలో వివరాలు ఉంటే దానిని సరి చేయాల్సిన బాధ్యత ఓటర్లకే అంటగట్టడం, ఆఫీసుల చుట్టు తిరగడం ఇబ్బంది కరంగామారుతుందని పలువురు పేర్కొంటున్నారు. 2002 నాటి జాబితాతోమ్యాపింగ్ కాకపోతే ఏ ఆధారం చూపాలి అన్న సందేహంవ్యక్తమ వుతుంది. కుటుంబ సంబంధాల్లోఏవైన వ్యత్యాసం ఉంటే ఏ పత్రాలు సమర్పించాలనే అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. బిఎల్ఎ ల నిర్లక్ష్యం నోటీసుల పంపిణీలో బిఎల్ఓల పాత్ర కీలకంఅయినప్పటికి చాలా ప్రాంతాల్లో ఇంకా పంపిణీ ప్రారంభం కాకపోవడం, ఇంటికి రాకుండానే సమాచారం ఇచ్చినట్లు నమోదుచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారీ సంఖ్యలో నోటీసులు ఉండటంతో బిఎల్ ఓలపై పని ఒత్తిడి ఉండగా పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారన్నవిమర్శలునోటీసులు అందిన విచారణకు గైర్హాజరే ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 4,66,784 మంది ఓటర్లు ఉండగా 595 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30422 మంది ఓటర్లు షిఫ్ట్ అయినట్లు సర్ సర్వేలో తేలింది. వీరిలో 13364 మంది చనిపోయారు. అయితే 11,909 మందికి విచారణ కోసం హాజరు కావాల్సిందిగా నోటీసులు జారీ చేయగా కొంత మంది మాత్రమే విచారణకు సర్ భాగంలో హాజరవుతున్నారు. అనామలిస్, అని మ్యాపింగ్ జాబితాలో చేరిన ఓటర్లకు నోటీసులు అందిస్తున్న విచారణకు మాత్రం ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో ఆగస్టు 24 నుంచి నోటీసుల ప్రక్రియ ప్రారంభం కాగా ఇప్పటివరకు కేవలం మూడువేలమంది మాత్రమే విచారణకు హాజరయ్యారు. తహసీల్దార్ కార్యాలయాలు, పంచాయతీలు, రైతు వేదికలు ఇలా ఓటర్ల సౌకర్యాన్నిబట్టి విచారణ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. నోటీసులు అందుకున్నవారునిర్ణీత తేదీల్లో విచారణకు హాజరుకాకపోవడం గమనార్హం. బిఎల్ఎల నిర్లక్ష్యం ఇందుకు కారణంగా చెపుతున్నారు. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సర్ సర్వే గడువు పొడగించినప్పటికి నోటీసుల పంపిణీలో విచారణ పేరిట పిలుపురావడం ,పలు చోట్ల పేర్ల నమోదుల్లో తెరపాట్లు బిఎల్ఓల తలెత్తడం నిర్లక్ష్యాన్ని బయటపెడుతుంది.

# వాణి ఐ.టి.ఐ.లో వైభవంగా గ్రాడ్యుయేషన్ డే

**నైపుణ్యాలతోనే మెరుగైన భవిష్యత్తు: ఐటిఐ కన్వీనర్ సక్రూ నాయక్**

**ఖమ్మం, సెప్టెంబర్ 10:లోకల్ గైడ్:** స్థానిక వాణి ఐ.టి.ఐ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ఐటిఐ కన్వీనర్, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ సక్రూ నాయక్







హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోర్సు పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్ పోర్టల్‌లో తమ ఐటిఐ సర్టిఫికెట్లతో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఎన్.ఎ.పి.ఎస్ నంబర్ పొందాలని సూచించారు. దీని ద్వారా వివిధ ప్రముఖ కంపెనీల్లో అప్రెంటిషిప్, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.దరిపల్లి విద్యా సంస్థల అధినేత, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకుని, కంపెనీలలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపల్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభ, కష్టపడే తత్వాన్ని గుర్తించి కంపెనీ హెచ్.ఆర్ విభాగం వారు జీతంతో పాటు ఇన్సెంటివ్స్, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ కల్పిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా విద్యార్థుల పురోగతికి కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ నిరంతరం సహకరిస్తుందని హామీ ఇచ్చారు.డేర్ డిప్లొమా కళాశాల మైనింగ్ సీనియర్ ఫ్యాకల్టీ వెంకట్రామ్ విద్యార్థులకు కంపెనీ రూల్స్, షిఫ్ట్ విధానం, లీవ్స్, గ్రాట్యుటీ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథులను, అధ్యాపకులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో స్టాఫ్ వెంకటేశ్వరరావు, ట్రైనింగ్ ఆఫీసర్లు రవళిక, అస్మత్, ప్రవీణ్, యుగంధర్, శివ, యాకూబ్ పాషా మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



## ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆమనగల్లు వాసి ఎండీ ఫరీద్

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతా

ఫరీద్‌ను ఘనంగా సన్మానించిన కేఎన్ఆర్ సేవాదళం






**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 10:** నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణానికి చెందిన ఎండీ ఫరీద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ నియామక పత్రాన్ని అందజేసింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఫరీద్ చేసిన పోరాటాలను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడటంతో పాటు ఎన్ఎస్‌యూఐని మరింత బలోపేతం చేసి, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఫరీద్‌కు ఘన సన్మానం ఫరీద్ నియామకం సందర్భంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కేఎన్ఆర్ సేవాదళం ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఫరీద్ చేస్తున్న పోరాటాలను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషకరమన్నారు. విద్యార్థుల సమస్యలపై మరింత సమర్థవంతంగా పోరాడి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శీను నాయక్, పూసల పరమేష్, అనిల్, అంబులెన్స్ శీను, పురుషోత్తం, సలీం, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కేఎన్ఆర్ సేవాదళం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

రజక సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం

అన్యాయానికి ఎదురొడ్డి పోరాడిన ఐలమ్మ స్ఫూర్తిదాయకం: పత్య నాయక్



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 10:** అన్యాయం, దోపిడీకి ఎదురొడ్డి నిలిచి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయమని రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డా. పత్య నాయక్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమనగల్లు పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో ప్రాంగణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. పత్య నాయక్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూనే భూస్వామ్య, దోపిడీ వ్యవస్థకు ధైర్యంగా ఎదురు నిలిచారని అన్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. మహిళా శక్తికి, సామాజిక న్యాయానికి, ఆత్మగౌరవ పోరాటానికి చాకలి ఐలమ్మ ఒక గొప్ప ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆమె చూపిన తెగువ, ధైర్యం, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ముఖ్యంగా యువత ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె సేవలను, పోరాట జీవితాన్ని స్మరించుకుంటూ రజక సంఘం నాయకులు ఘన నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్మరించుకోవడమే కాకుండా, ఆమె చూపిన సామాజిక న్యాయం, ఆత్మగౌరవ మార్గంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, మక్తల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, ఏనుముల రమేష్, శ్రీశైలం, నిరంజన్తో పాటు రజక సంఘం నాయకులు నాగిళ్ల బాలయ్య, పాతకోట నర్సింహ, నాగిళ్ల యాదయ్య, నాగిళ్ల బుచ్చయ్య, మద్దూరి అయోధ్య, నాగిళ్ల చంటి, మద్దూరి రమేష్, నాగిళ్ల వెంకటేష్, సోమరాజు యాదగిరి, పాతకోట శ్రీను, నాగిళ్ల లక్ష్మణ్, పాతకోట శ్రీశైలం, శిరి, నాగిళ్ల శ్రీశైలం, నాగిళ్ల సందీప్, నాగిళ్ల శ్రీను, మాడ్గుల శివ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకుల పైన ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

దళితులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ శ్రేణులు :



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10ఉట్నూర్ :-** ఉట్నూర్ నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే గౌరవ శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ గారి ఆదేశాల మేరకు ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు ,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారి పైన్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాక్యాలకు నిరసనగ ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వద్దకు దళితులు వచ్చారని వారు వచ్చిన ప్రదేశాలను పసుపు నీళ్ళతో శుద్ధి చేయాలని బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఆదేశాలతో శుద్ధి చేశామని. దళితులను అవమానించేలా మాట్లాడిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు పావని గౌడ్, సంధ్యారావు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉట్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసండ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరైనా వ్యవహరిస్తే ప్రభుత్వం, పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. దళితుల గౌరవం, హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఘటనపై విచారణ జరిపి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉట్నూర్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ నిసార్,జిల్లా ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, జైనూర్ మార్కెట్ వైస్ చైర్మెన్ జైవంత్,ఎస్సీ సెల్ నాయకులు లాజర్,మహేందర్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్,ఉట్నూర్ కాంగ్రెస్ నాయకులు కలిమ్,శ్రీనివాస్,అన్సర్ అలీ, ఫహీమ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్లవాయిలో పంట నమోదు కార్యక్రమం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :** ప్రతి రైతు ప్రతి పంటను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి జైనూర్ మండలం మార్లవాయి గ్రామపంచాయతీలో ఈరోజు పంట నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ కనక ప్రతిభ, వ్యవసాయ శాఖ వినోదా పాల్గొని రైతులకు పంట నమోదు ప్రాధాన్యతను వివరించారు. రైతులు తమ పొలాల్లో సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. మార్లవాయి గ్రామంలోని రెవెన్యూ భూములు, ఫారెస్ట్ పట్టాలు కలిగిన రైతులు కూడా పంట నమోదు కార్యక్రమంలో పాల్గొని, తాము సాగు చేసిన పంటల వివరాలను ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ ఉత్పత్తుల పంట నమోదు, పంట విక్రయాలు, మార్కెట్ సదుపాయాలు తదితర అంశాలను మరింత సులభతరం చేసే చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతులు తాము సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవడం ద్వారా పంట విక్రయ సమయంలో తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకెళ్లడం, విక్రయ ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకోవడం వంటి ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. పంట నమోదు ద్వారా రైతు ఏ పంట సాగు చేశారనే వివరాలు అధికారికంగా నమోదవుతాయని, మార్కెట్ సమయంలో నమోదైన పంట వివరాల ఆధారంగా వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ ప్రక్రియను సులభతరం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులందరూ పంట నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ మాణిక్, మేడి గేడం గణపత్, సోయం రాజు, చిత్రు లింబరావు వ్యవసాయ శాఖ సిబ్బంది, టూ హెల్ప్‌డెస్క్ బాధ్యులు కొడప ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం...

త్వరలోనే రెండోవిడత 835స్త పనులు ప్రారంభంకానున్నాయి. - శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ శాఖ పిడి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

మొదటివిడతలో 7.532 ఇళ్లు మంజూరు

రెండో విడతలో 3,751

మొదటి విడతలో 3,114 ఇల్లు పూర్తి

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో శరవేగంగా ముందుకు సాగుతోంది. తొలి విడతలో జిల్లాకు 7532 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 3,114 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. 4,418 ఇళ్లు బేస్మెంట్ లెవల్లో కొనసాగుతున్నాయి. అయితే, నిర్మాణం పూర్తయిన 361ఇళ్ల లబ్ధిదారులకు పూర్తిస్థాయి డబ్బులు చెల్లించారు. త్వరలోనే సొంత గూటికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. - నిర్మల్ జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా నికి ఎంపిక పేదోది సొంతింటి కల సాకారం కానుంది. జిల్లాలో మొదటి విడుతలో 7532 ఇండ్లు మంజూరుకాగా 3,114 నిర్మా ణాలు పూర్తయ్యాయి. 361 లబ్ధిదారులకు పూర్తిస్థాయి బిల్లులు చెల్లించారు. నిర్మల్ జిల్లాలో ఖానాపూర్, నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లో నిర్మల్ నియోజక వర్గా నికి 3010 మంజూరు కాగా 1276 పూర్త య్యాయి. ముథోల్ నియోజకవర్గంలో 2948 మంజూరు కాక 1333 పూర్తయ్యాయి. అలాగే ఖానాపూర్ నియోజకవర్గంలో

1574. మంజూరు 505 పూర్తయ్యాయి.

పేదల సొంతింటి కలను సాకారం...

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో శరవేగంగా ముందుకు సాగుతోంది. తొలివిడతలో జిల్లాకు 7532 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 3,114 ఇళ్ల నిర్మా ణాలు పూర్తయ్యా యి. 4,418 ఇళ్లు బేస్మెంట్ లెవల్, ఇళ్లు రెంటల్ లెవెల్, ఇళ్లు స్లాబ్ లెవెల్లో కొన సాగుతున్నాయి. అయితే, నిర్మాణం పూర్త యిన 361 ఇళ్ల లబ్ధిదారులకు పూర్తిస్థాయి డబ్బులు చెల్లించారు. త్వరలోనే సొంత గూటికి చేరుకునే అవకాశం ఉందనినచ్చన్ ఎల్లాపూర్లో పూర్తయిన ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడుబొజ్జు అధికారులు తెలిపారు.రెండోవిడతలో 3751 ఇళ్లు.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రెండోవిడత లో జిల్లాకు 3751 ఇందిరమ్మ ఇళ్లు మంజూ రు అయ్యాయి. 835 లబ్ధిదారులను గుర్తిం చారు. అందులో ముథోల్ నియోజక వర్గాంలో 577 మంది లబ్దిదారులు, నిర్మల్ నియోజవర్గంలో 258ళీ లబ్దిదారులను గుర్తించి మంజూరు ఇళ్లు కేటాయించినట్లు అధికారులు వివరించారు.

పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు..

జిల్లాలో సొంత ఇళ్లు లేక గుడిసెల్లో సొంత స్థలం ఉన్న అర్హులందరికీ ఇళ్లు....ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు దశలవారీగా మంజూరు చేస్తుంది. బీపీ ఎల కుటుంబాలు, ఇళ్లులేని పేదలకు సొం తింటి కల నెరవేర్చడం లక్ష్యం. తొలి విడ తలో మంజూరైన ఇళ్లలో 3,114 ఇళ్లు పూర్తయ్యాయి. నివసిస్తున్న పేద కుటుంబాలు వేల సంఖ్యల వరకు ఉన్నట్లు అధికారులు ఇప్పటివరకు గుర్తించారు. ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి వసతి కల్పిం చేందుకు చర్యలు చేపడుతున్నారు. దీంతో గుడిసెల్లో జీవనం సాగిస్తున్న పేదలకు పక్కా ఇళ్లు కల సాకారమయ్యే అవకాశం త్వరలోనే

## కొత్తగూడెంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆధార్ సేవలను మరింత సులభంగా, వేగంగా అందించేందుకు కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన సదుపాయాలు, మౌలిక వసతులు, సాంకేతిక పరికరాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా అందించే సేవలు, రోజువారీ సేవల సామర్థ్యం, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. ఈ కేంద్రం ద్వారా కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణ, చిరునామా మార్పు, మొబైల్ నంబర్ అనుసంధానం తదితర ఆధార్ సంబంధిత సేవలను అందించనున్నట్లు అధికారులు తెలిపారు. రోజుకు సుమారు 300 నుంచి 400 మంది వరకు సేవలు పొందే సామర్థ్యం కేంద్రానికి ఉందని వివరించారు. దీంతో కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి. ఆధార్ సేవలు పొందేందుకు ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు ముందుగానే ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకుని నిర్ణీత సమయంలో కేంద్రానికి రావడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఆధార్ ప్రతి ఒక్కరికీ ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్ తదితర అవసరాలకు ఆధార్ తప్పనిసరిగా అవసరమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. కొత్తగూడెంలో ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఆధార్ సేవల కోసం ప్రజలు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కొత్తగూడెంలోనే సేవలు పొందే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. స్థానికంగానే సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గుతాయని అన్నారు. ఆధార్ సేవల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను క్రమబద్ధంగా, పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులతో వచ్చే తల్లిదండ్రులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా అధికారిక ఆధార్ సేవా కేంద్రం ద్వారానే సేవలు పొందాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూఐడీఏఐ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర, బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రాంతీయ మేనేజర్ శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం ఆధార్ సేవా కేంద్రం నిర్వహణ మేనేజర్ వంశీ, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టీఎస్‌టీఎస్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**ఆదిలాబాద్ నేరడిగొండ, సెప్టెంబర్ 10(లోకల్ గైడ్):** జిల్లా వ్యాప్తంగా గణపతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముంద స్తు చర్యల్లో భాగంగా బోథ్ మండల ఒంద్రం లోని పరిచయ గార్డెన్ నందు నాలుగు మండ లాలకు బోద్, బజార్హత్నూర్, నేరడిగొండ, సోనాల మండలాల గణపతి మండప నిర్వ హక కమిటీ సభ్యుల సమావేశాన్ని జిల్లా పోలీసు యంత్రాంగం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మండప నిర్వహణ కమిటీలు సభ్యులకు పలు సూచనలు చేయడం జరిగింది. సంస్కృతిని, సాంప్రదాయాన్ని కాపాడుతూ, దానిని భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించా లని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ గణపతి విగ్రహాల ఏర్పాటు అనే పండుగ, ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యం త్రాంగం పూర్తి సహాయ సహకారాలు అంది స్తుందని తెలిపారు. పోలీసు యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని మండప నిర్వహణకమిటీ సభ్యులను ఉద్దేశించి పలు సూచనలు చేయడం జరిగింది. ప్రతి ఒక్క గణపతి మండపం రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసుకోవాల ని, దీని ద్వారా గణపతి నవరాత్రి ఉత్సవాల లో చేయవలసిన బందోబస్తు కేటాయించవల సిన పోలీసు సిబ్బంది నిమర్జనం ఏర్పాట్లకు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాలలో సాధ్యమైనంతవరకు ఒకే గణపతి మండపం ఏర్పాటు చేసే విధంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఉన్న భావాన్ని తెలియజేయాల న్నారు. గతంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు మాత్రమే అనుమతులు ఉన్నా యని, నూతనంగా ఏర్పాటు చేసే వారికి అనుమతులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాలలో ఏర్పాటు చేయనున్న గణపతి మండప నిర్వాహక కమిటీ సభ్యులు దాదాపు 250 మంది పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ కార్య క్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐలు డి గురుస్వామి, సిహెచ్ రమేష్ ఎస్సైలు వి పురుషోత్తం, రమేష్, సిబ్బంది, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూగణేశుని మండపాల వద్ద 24 గంటలు కనీసం ముగ్గురు వాలంటీర్లు విగ్రహంతో పాటు ఉండాలి. జంతువులు మరియు కోతులు లోనికి రాకుండా చూసుకోవాలి. గణేశుని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలి. ప్ర జలతాకిడి, వర్షం పడితే నీళ్లు నిలవడం, గాలి వీచినపుడు ఇబ్బంది కలగడం, కూలిపోకుం డా చూడటం వంటి బాధ్యతను కమిటీ సభ్యులు చూసుకోవాలి. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. విద్యుత్ శాఖ నుండి పవర్ సప్లయ్, రక్షణసూచనలు తీసుకోవాలి. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి. మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. వినాయకుని ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో మరియు సమైక్యంగా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచన. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు, ఇలాంటి సమాచారం కైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలి. రెచ్చగొట్టే పాటలను గణపతి మండపాల వద్ద ఏర్పాటు చేయవద్దు.



## పారిశ్రామిక పార్కు భూసేకరణపై అపోహలు వద్దు

ఈడీ అటాచ్ చేసిన భూముల్లో 47.22 ఎకరాలే సేకరణకు ప్రతిపాదితం

వాస్తవాలను పరిశీలించకుండా ప్రచురించిన కథనం సత్యదూరం:

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :** ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలంలోని రాంపూర్ (టీ), గిమ్మ (బీ), గూడ, హత్తిఘాట్ గ్రామాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు చేపడుతున్న భూసేకరణకు సంబంధించి సెప్టెంబర్ 9న ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన కథనంలో వాస్తవాలు సరిగా ప్రతిబింబించలేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. నాలుగు గ్రామాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు మొత్తం 2,062.01 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ఎం/ఎస్ జి.ఎస్. బయోటెక్ సంస్థకు చెందిన కొన్ని భూములను రుణ బకాయిల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసిందన్నారు. అయితే, ఈడీ అటాచ్ చేసిన 500 ఎకరాలకు పైగా భూమిని సేకరిస్తున్నట్లు కథనంలో పేర్కొనడం వాస్తవం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్‌సీఎల్‌టీ లిక్విడేటర్ అందించిన జాబితా ప్రకారం, ఈడీ అటాచ్ చేసిన భూముల్లో కేవలం 47.22 ఎకరాలు మాత్రమే ప్రస్తుత భూసేకరణ ప్రతిపాదనల్లో ఉన్నాయని తెలిపారు.

**గ్రామాల వారీగా భూముల వివరాలు**

- గూడ: 259.23 ఎకరాలు సేకరణకు ప్రతిపాదించగా, ఇందులో ఈడీ అటాచ్ చేసిన భూమి 37.23 ఎకరాలు.- రాంపూర్ (టీ): 333.38 ఎకరాలు సేకరణకు ప్రతిపాదించగా, ఇందులో ఈడీ అటాచ్ చేసిన భూమి 9.39 ఎకరాలు.- గిమ్మ (బీ): 274.09 ఎకరాలు సేకరణకు ప్రతిపాదించగా, ఇందులో ఈడీ అటాచ్ చేసిన భూమి లేదు.- హత్తిఘాట్: 1,149.11 ఎకరాలు సేకరణకు ప్రతిపాదించగా, ఇందులో ఈడీ అటాచ్ చేసిన భూమి లేదు.మొత్తంగా 2,062.01 ఎకరాల భూమి సేకరణకు ప్రతిపాదించగా, అందులో ఈడీ అటాచ్ చేసిన భూమి 47.22 ఎకరాలు మాత్రమేనని, భూ ములను సేకరిస్తున్నారంటూ కథనంలో పేర్కొన్న అంశాలు అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. వాస్తవాలను పూర్తిగా వ రి శీ లిం చ క ుం డా ఇలాంటి కథనాలు ప్రచురించడం వల్ల భూ యజమానులు, ప్రజల్లో అ న వ స ర వై న అపోహలు, ఆందోళనలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియ చట్ట నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. భూమికి సంబంధించి ఏదైనా టైటిల్ వివాదం ఉన్నట్లయితే చట్టం--2013, తెలంగాణ సవరణ చట్టం--2016 నిబంధనల ప్రకారం తగిన పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూసేకరణకు సంబంధించిన వాస్తవాలను ప్రజలు గమనించాలని, అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.



RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## చర్లలో నకిలీ ఎరువుల దందాపై సమగ్ర విచారణ చేపట్టాలి



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** చర్ల మండలంలో నకిలీ ఎరువుల దందా జరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై జిల్లా వ్యవసాయశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు దొర డిమాండ్ చేశారు. నకిలీ లేదా నాణ్యత లేని ఎరువుల వినియోగం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. చర్ల మండలంలోని ఎరువుల దుకాణాల్లో ఎరువుల నాణ్యత, లైసెన్సులు, నిల్వ రిజిస్టర్లు, బిల్లులు, కొనుగోలు--విక్రయాల రికార్డులను అధికారులు తక్షణమే తనిఖీ చేయాలని కోరారు. నకిలీ ఎరువులు విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత దుకాణాలను వెంటనే సీజ్ చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఇరప. రాజు దొర పేర్కొన్నారు. నకిలీ ఎరువుల దందాకు అడ్డుకట్ట వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం.....

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి



**ఖమ్మం, సెప్టెంబర్-10: లోకల్ గైడ్:** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గురువారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ ఎలగొండ స్వామి, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు జక్కుల వెంకటరమణ, తమ్మరపు బ్రహ్మం, మాచర్ల యెలాద్రి, కోడి లింగయ్య, నట్టు వెంకటేశ్వర్లు, కత్తి నెహ్రూగౌడ్, మునిగ కోటేశ్వరరావు, ఎల్లురి విజయ్ కుమార్, ఎస్ కే సయ్యద్ బాషా, వల్లపు సోమరాజు, అప్పారావు, ఉపేందర్, పడిగల కృష్ణవేణి, రమాదేవి, బాబురావు, సత్యనారాయణ, హనుమంతు రావు, వెంకన్న, రమణ కుమార్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



సత్తుపల్లి, సెప్టెంబర్ 10: లోకల్ గైడ్:వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సత్తుపల్లి--వేంసూర్ రోడ్డులోని ధోబీఘాట్‌లో పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి/విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి రజక సంఘం అధ్యక్షులు విరివాడ నాగభూషణం, వార్డు కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

### భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్




కొత్తగూడెం, భద్రాద్రి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ న్యూస్) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి కోసం ధైర్యసాహసాలతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. భూమి, భుక్తి కోసం ఆమె చూపిన పోరాటపటిమ నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని తెలిపారు. యువత, మహిళలు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక అభివృద్ధి, సమానత్వం కోసం కృషి చేయాలని సూచించారు. చాకలి ఐలమ్మ జీవితం స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె పోరాటం నుంచి నేటి తరాలు ధైర్యసాహసాలు, మానవ విలువలు, సామాజిక బాధ్యత, న్యాయం వంటి విలువలను అలవరుచుకోవాలని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, డీఆర్ఓ పద్మావతి, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి ఎ. శ్రీలత, బీసీ సంఘాల నాయకులు నేరెళ్ల రమేష్, అజిత్ కుమార్, రెచర్ల సర్వేశ్వర రావు, కణతాల వసంత రావు, పోగుల లక్ష్మీనారాయణ, చిటికెన ముసలయ్య, ముదిగొండ రాంబాబు, కొదుమురి సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన గిరిజనుల భూ హక్కులకు రీ-సర్వేతో మరింత స్పష్టత

### భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్



**చంద్రుగొండ, జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ న్యూస్ న్యూస్) :** భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం చంద్రుగొండ మండలం సీతాయిగూడెం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రక్రియను వేగవంతంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ పరిధిలో మొత్తం 1,823 ఎకరాలకు భూ రీ-సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుతం గ్రామ సరిహద్దుల నిర్ధారణతో పాటు భూముల వివరాల పరిశీలన కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల గ్రామ సభ నిర్వహించామని, అన్ని శాఖల సమన్వయంతో రీ-సర్వే చేపడుతున్నామని వివరించారు. గ్రామంలో సుమారు 200 నివాసాలు ఉన్నాయని, భూమి ఉన్నప్పటికీ పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, పాస్‌బుక్‌లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి భూమి వివరాలు సరిపోని వారు, రికార్డుల్లో భూముల వివరాలు నమోదు కాని సందర్భాలు ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం భూముల వాస్తవ పరిస్థితిని గుర్తించి, అవసరమైన రికార్డు సవరణలు చేయడంతో పాటు అర్హులైన భూహక్కుదారులకు పట్టాదారు పాస్‌బుక్‌లు పొందే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలోని గిరిజనులతో నేరుగా మాట్లాడి రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే గిరిజన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. పాత భూ రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూములను గుర్తించడం ద్వారా తమ భూ హక్కులకు మరింత స్పష్టత లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామ పరిధిలో అటవీ భూములు కూడా గణనీయంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. పెద్దగూడెం అటవీ బ్లాక్ పరిధిలో సుమారు 5,000 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉండగా, సీతాయిగూడెం పరిధిలో సుమారు 700 నుంచి 800 ఎకరాల వరకు అటవీ భూమి ఉన్నట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ 1920ల నాటి పాత భూ మ్యాప్‌లు, రికార్డులను పరిశీలించారు. అప్పటి భూముల హద్దులు, చెట్లు, కుంటలు, చెరువులు, తోటలు తదితర వివరాలను నమోదు చేసిన విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఏర్పాటు చేసిన భూ హద్దు రాళ్లు ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో కనిపించడం లేదని అధికారులు తెలపగా, రీ-సర్వేలో హద్దులను స్పష్టంగా నిర్ధారించి భవిష్యత్‌లో సులభంగా గుర్తించేలా శాశ్వత హద్దు గుర్తులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. భూమి ఉండి రికార్డుల్లో నమోదు కాకపోవడం, పాస్‌బుక్ ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో భూమి వివరాలు లేకపోవడం వంటి సమస్యలను గుర్తించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రికార్డుల్లో తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత సమయంలో రీ-సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, సర్వే అధికారులు, అటవీశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు సీపీఎం ఆధ్వర్యంలో ఘన నివాళులు



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా గురువారం చర్ల మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం చర్ల మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడుతూ, తెలంగాణలో భూస్వాములు, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పేదలు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని అన్నారు. తన భూమి హక్కు కోసం ప్రారంభమైన ఆమె పోరాటం అనంతరం నాటి నిరంకుశ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళగా కాకుండా పేదలు, మహిళలు, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని మచ్చా రామారావు అన్నారు. భయపెట్టినా, బెదిరించినా వెనక్కి తగ్గకుండా అన్యాయాన్ని ఎదిరించిన ఆమె ధైర్యం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ప్రస్తుత కాలంలో కూడా పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు, ఐద్వా మండల కార్యదర్శి పొదుపుగంటి సమ్మక్క, నవీన్, వరదల వరలక్ష్మి, సూరమ్మ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సీఐటీయూ శ్రీ గణేష్ ఆటో యూనియన్ సీనియర్ నాయకులు జి. గురునాథం, దొంతు ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ధనసరి సంపత్, ఉప కార్యదర్శి చల్ల అశోక్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల సతీష్, జంజర్ల తులసిరాం, బన్నీ, పవన్, వాసు, సాయి, మున్నా ఖాన్, పోతురాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :** నర్సాపూర్ (బి) గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ఉట్నూరు మండలంలోని నర్సాపూర్ (బి) గ్రామంలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.గ్రామంలో రెడ్కో ఆధ్వర్యంలో జరుగుతున్న సోలార్ ప్లాంటేషన్ సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనుకూలమైన స్థలాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి, స్టోర్‌రూమ్, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజన నాణ్యతపై ఆరా తీసి, నిల్వ ఉంచిన సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహార పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ కే. ప్రణయ్‌కుమార్, తహసీల్దార్ రఘునాథ్ రావు, మండల స్థాయి అధికారులు, రెడ్కో ప్రతినిధులు శ్రీనివాస్, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంలి

### సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమంలి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 10 ( లోకల్ గైడ్ ) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు కావలి నరసింహ మాట్లాడుతూ, భూస్వామ్య, పెత్తందారీ దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు నీలమ్మ, సీపీఐ మండల కార్యదర్శి కావలి సురేష్, మున్సిపల్ సీపీఐ కార్యదర్శి బండి నరసింహ, పోల్కంపల్లి గ్రామ కార్యదర్శి గుండ్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## వాహనం అమ్మారా.. ఆర్టీఏ రికార్డుల్లో యాజమాన్య బదిలీ తప్పనిసరి!



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 మహబూబాబాద్ :** వాహనం అమ్మిన తర్వాత ట్రాన్స్‌ఫర్ చేయించుకోకపోతే చట్టపరమైన ఇబ్బందులు తప్పవు మహబూబాబాద్ జిల్లా వాహన యజమానులు తమ వాహనాలను ఇతరులకు విక్రయించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ సూచించారు. వాహనం విక్రయించిన తర్వాత కేవలం తెల్లకాగితంపై అగ్రిమెంట్ చేసుకోవడం మాత్రమే కాకుండా, సంబంధిత ఆర్టీఏ కార్యాలయంలో యాజమాన్య బదిలీ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ఇటీవల (గౌతమ్) పేరు మార్చాము అనే వ్యక్తి ఆటోను ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసి, కొంతకాలం తర్వాత ఈఎంఐలు చెల్లించలేక మరో వ్యక్తికి విక్రయించాడు. అయితే వాహనం విక్రయించే సమయంలో కేవలం తెల్లకాగితంపై అగ్రిమెంట్ చేసుకున్నారు. వాహనం ఆర్టీఏ రికార్డుల్లో మాత్రం గౌతమ్ పేరుమీదే కొనసాగింది. తర్వాత ఆ ఆటోలో గంజాయి తరలిస్తుండగా భద్రాచలంలో పోలీసులు పట్టుకున్నారు. ఆర్టీఏ రికార్డుల ప్రకారం వాహనం యజమాని గౌతమ్ పేరుమీద ఉండటంతో ఆయన పోలీసు కేసుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మరోవైపు వాహనం ఫైనాన్స్‌లో ఉండటంతో పెండింగ్‌లో ఉన్న ఈఎంఐలు చెల్లించాలంటూ ఫైనాన్స్ సంస్థ నుంచి కూడా ఒత్తిడి ఎదురైంది. ఈ ఘటన వాహనం విక్రయించే ప్రతి ఒక్కరికీ ఒక హెచ్చరిక వంటిదని శంకర్ నాయక్ పేర్కొన్నారు. వాహనం అమ్మిన తర్వాత కొనుగోలుదారుడి పేరుమీద యాజమాన్య బదిలీ జరిగిందా లేదా అనే విషయాన్ని విక్రయించిన వ్యక్తి స్వయంగా నిర్ధారించుకోవాలని సూచించారు. వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి ప్రమాదానికి గురిచేసినా, నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించినా లేదా ఇతర చట్టపరమైన సమస్యల్లో చిక్కుకున్నా, ఆర్టీఏ రికార్డుల్లో వాహనం పాత యజమాని పేరుమీదే ఉంటే సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.వాహన యజమానులకు విజ్ఞప్తి వాహనాన్ని ఎవరికైనా విక్రయించినప్పుడు కేవలం అగ్రిమెంట్ చేసుకోవడం లేదా డబ్బు తీసుకోవడంతో బాధ్యత పూర్తయిందని భావించకుండా, సంబంధిత ఆర్టీఏ కార్యాలయంలో యాజమాన్య బదిలీ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలి. రికార్డుల్లో కొత్త యజమాని పేరు నమోదైనట్లు నిర్ధారించుకున్న తర్వాతే విక్రయ ప్రక్రియ పూర్తయిందని భావించాలని శంకర్ నాయక్ సూచించారు.మహబూబాబాద్ జిల్లా, రవాణా శాఖ కార్యాలయం తెలిపారు

## ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు.. ధైర్యంగా ఎదుర్కోవాలి

### మానసిక సహాయం కోసం టెలిమానస టోల్‌ఫ్రీ 14416



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మామిడిగూడెం సబ్ సెంటర్‌లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులు, పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలపై తల్లిదండ్రులు అధిక ఒత్తిడి తీసుకురాకుండా మానసిక ధైర్యాన్ని, జీవన నైపుణ్యాలను పెంపొందించేలా ప్రోత్సహించాలని సూచించారు. పిల్లలతో తల్లిదండ్రులు కొంత సమయం ఆటపాటలతో గడపాలని, వారిని మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉంచాలని అవగాహన కల్పించారు. పిల్లల సమస్యలను తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా తెలుసుకుని, వారికి అండగా నిలవాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని కార్యక్రమంలో తెలియజేశారు. మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఉచిత మానసిక సహాయం కోసం టెలిమానస టోల్‌ఫ్రీ నంబర్ 14416 లేదా 1800-891-4416కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ సేవలు 24 గంటలూ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

## రైతు కూలీల ఐక్య పోరాటానికి ఖమ్మం పిలుపు

### 28న భారీ బహిరంగ సభ.. 29, 30న జాతీయ మహాసభలు

### జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 10, లోకల్ గైడ్ న్యూస్ :** ఖమ్మం నగరంలో ఈ నెల 28న నిర్వహించనున్న భారీ బహిరంగ సభ, 29, 30 తేదీల్లో జరగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలకు సంబంధించిన గోడ పోస్టర్లను కారేపల్లి మండలం మాదారం గ్రామంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలతో దేశంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. ఎన్నికలకు ముందు 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వాలు అమలు చేయలేదని విమర్శించారు. రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు, నాలుగు కార్మిక చట్ట సవరణలు, విద్యుత్ బిల్లును రద్దు చేయాలని ఢిల్లీ సరిహద్దుల్లో లక్షలాది మంది రైతులు ఉద్యమించారని తెలిపారు. ఆ ఉద్యమంలో 750 మంది రైతులు అమరులయ్యారని పేర్కొన్నారు. రైతుల ఉద్యమం నేపథ్యంలో పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయడం, కనీస వేతన చట్టం అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా హామీ ఇచ్చినా ఇప్పటివరకు వాటిని అమలు చేయకుండా రైతాంగానికి ద్రోహం చేసిందని ఆరోపించారు. రైతు, కూలీ, కార్మిక వర్గాలను ఐక్యం చేసి భవిష్యత్ పోరాటాలను మరింత ఉధృతం చేసేలా జాతీయ మహాసభల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు వై. ప్రకాష్ తెలిపారు. ఈ నెల 28న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు, 29, 30 తేదీల్లో జరిగే జాతీయ మహాసభలకు రైతులు, కూలీలు, కార్మికులు, విద్యార్థులు, మేధావులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా, మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కావేటి నాగేశ్వరరావు, గడ్డం వెంకన్న, నరేష్, నరసింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 41వ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### కురవి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భూస్వామ్య దోపిడీకి, నిరంకుశత్వానికి ఎదురొడ్డి పేదలు, బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయం. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్, కురవి వార్డు సభ్యులు బాదే వీరభద్రం, సూదనపల్లి గ్రామ అధ్యక్షులు గాండ్ల సతీష్, డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్ని అనిల్, మహబూబాబాద్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు చెన్నూరు వెంకన్న, మాజీ వార్డు సభ్యులు బానోతు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం: సర్పంచ్ బొప్పిడి గోపాల్

### రావిచేడ్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి



**కడ్తాల్, సెప్టెంబర్ 9( లోకల్ గైడ్):** తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళాశక్తికి ప్రతీక చాకలి ఐలమ్మ అని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో వార్డు సభ్యుడు, రజక సంఘం అధ్యక్షుడు సోమరాజు రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్షకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ సాధన ఉద్యమానికి నాంది పలికిందన్నారు. తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. బడుగు జీవుల అస్తిత్వాన్ని పరిరక్షించడానికి బందూకు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందని, చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతోనే రావిచేడ్ గ్రామంలో విగ్రహాన్ని ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందరి యాదయ్య, వార్డు సభ్యులు రమేష్, రామస్వామి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, లింగం, బిక్షపతి, జితేందర్ రెడ్డి, జమీర్, పవన్ కుమార్, పాండు, రాజు, రాములు, రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, దేవేందర్, మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రమేష్, యాదగిరి, సత్యనారాయణ, భాస్కర్, గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, మహేష్, సాయికుమార్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు మేలు

### సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

పెంజర్లలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ జగన్





**కొత్తూరు సెప్టెంబర్ 10 (లోకల్ గ్రైడ్) :** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు మేలు జరుగుతుందని సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు మరియు సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.తమకు ఎంతో ఉపయోగపడే స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ఈ సేవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌస్, జిపిఓ దామోదర్, డీలర్ రాజేందర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల(చాకలి) ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### నేటి తరానికి ఆదర్శ మూర్తి చిట్యాల (చాకలి) ఐలమ్మ .కట్టేబోయిన శ్రీనివాస్



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 గార్ల :** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం కేంద్రంలో తెలంగాణ వీరనారి, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతు చిట్యాల(చాకలి)ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని అన్నారు. భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీ, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. తనకు సాగు హక్కుగా ఉన్న భూమిని భూస్వాములు ఆక్రమించేందుకు ప్రయత్నించినప్పుడు ఐలమ్మ వెనక్కి తగ్గకుండా ధైర్యంగా ఎదురొడ్డి నిలిచారని, తన భూమి కోసం మాత్రమే కాకుండా పేద రైతులు, కూలీలు, అణగారిన వర్గాల హక్కుల కోసం కూడా పోరాడారని తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తి తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమానికి మరింత బలాన్ని ఇచ్చిందన్నారు. “భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం” సాగిన మహత్తర పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలు కూడా సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యమాల్లో ముందుండగలరని ఐలమ్మ తన పోరాటం ద్వారా నిరూపించారని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ భూమి, ఉపాధి, విద్య, వైద్యం, సామాజిక న్యాయం కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సారిక శ్రీనివాస్, రాగం రమేష్, భూక్య హరినాయక్, మాజీ ఉపసర్పంచ్ లావుడ్య భీముడు,కట్టేబోయిన పిచ్చయ్య,బాదం రాజేష్, దొడ్ల రాంబాబు ఇల్టూరి శ్రీనివాస్,యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎస్ఎస్ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర



**మధిర, సెప్టెంబర్ 10: లోకల్ గైడ్ బ్యూరో :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో జాతీయ సేవా పథకం (చీరూ) ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ +.శంకర్ గారు అధ్యాపకులు, చీరూ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణను శుభ్రపరిచి, పరిసర ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేలా చేయాలి. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని, ప్రతి విద్యార్థి పరిశుభ్రతను తన బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరూ ప్రోగ్రాంూా దీ తౌరియా, =జు సాంబయ్య,దీ ఉపేందర్,వీ లాలయ్య అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యత

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా డంపింగ్ యార్డు ఏర్పాటు సరికాదు

సిద్దాపూర్ డంపింగ్ యార్డు జి.వో 641 వెంటనే రద్దు చేయాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కొత్తూరు మండలం సిద్దాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పు కలిగించే నిర్ణయాలను ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు తీసుకెళ్లడం సరికాదన్నారు. డంపింగ్ యార్డు వల్ల సమీప ప్రాంతాల్లో దుర్వాసన, వాయు కాలుష్యం, భూగర్భ జలాల కలుషితం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే జనావాసాల మధ్య పర్యావరణ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలపై మరింత భారాన్ని మోపడం అన్యాయమన్నారు. “ప్రజలకు ఇబ్బంది కలిగించే అభివృద్ధి అవసరం లేదు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత కావాలి. సిద్దాపూర్ డంపింగ్ యార్డు విషయంలో ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి, ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలి” అని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం తెలంగాణ సమాఖ్య, ఎస్డీవీపీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజల న్యాయమైన డిమాండ్ పరిష్కారం అయ్యే వరకు ప్రజల తరపున తన వాణిని వినిపిస్తానని పేర్కొన్నారు.

శాంతి కమిటీ సమావేశంలో పోలీసుల సూచనలు

నేడు మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 10:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమనగల్లు పోలీసులు సూచించారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఆమనగల్లు పోలీసుల ఆధ్వర్యంలో గురువారం శాంతి కమిటీ సమావేశం




నిర్వహించారు. సమావేశానికి సుమారు 40 మంది ప్రతినిధులు హాజరై ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. ఈ




సమావేశంలో ఎస్సై సంతోష్ రెడ్డి, ఏఎస్ఐ రామ్ రెడ్డి, మున్సిపల్ పత్య నాయక్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మత పెద్దలు, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలని, విద్యుత్ కనెక్షన్లు, లైటింగ్ ఏర్పాట్లలో అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. గణేష్ నిమజ్జనం వరకు సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

**రేపు మండపాల నిర్వాహకులతో**

**కో-ఆర్డినేషన్ సమావేశం**

గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై మరింత సమన్వయం కోసం శు




క్రవారం సెప్టెంబర్ 11న ఉదయం 10 గంటలకు శ్రీ లక్ష్మీ గార్డెన్, ఆమనగల్లులో ప్రత్యేక కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్‌హెచ్‌ఓ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్, చైర్మన్, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు, సంబంధిత బాధ్యులు హాజరుకానున్నారు. అనుమతులు.. భద్రతపై కీలక సూచనలు సమావేశంలో గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు, అనుమతుల ప్రక్రియ, మండపాల నిర్వహణ, భద్రతా చర్యలు, విద్యుత్ భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. మహేశ్వరం ఏసీపీ ఎస్. జానకి రెడ్డి హాజరై నిర్వాహకులకు మార్గదర్శనం చేయనున్నారు. ప్రతి గణేష్ మండపం నిర్వాహకుడు లేదా బాధ్యుడు తప్పనిసరిగా హాజరై అధికారుల సూచనలు తెలుసుకోవాలని ఎస్‌హెచ్‌ఓ ఎస్. వెంకటేశ్వర్లు కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి.....

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

రైతులు ధాన్యాన్ని శుభ్రపరిచి, నిర్దేశిత తేమ శాతంతోనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

ప్రతి కొనుగోలు కేంద్రంలో పంచాయతీ సిబ్బందిని నియమించాలి

కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలి

గోదాముల స్థలాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలి

వానాకాలం ధాన్యం కొనుగోళ్ల సన్నాహకాలపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్-10: లోకల్ గైడ్ బ్యూరో:** వానాకాలం సీజన్ 2026-27లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, గోదాముల నిర్వాహకులతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల సన్నాహకాలపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో సుమారు 2.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు, గోదాములు, రవాణా తదితర అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అక్టోబర్ 1, 2026 నుంచి జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించాలి:

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు తప్పనిసరిగా శుభ్రపరచుకునేలా రైతు వేదికలు, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం వచ్చిన తర్వాతే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని రైతులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది, శిక్షణ:

ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పంచాయతీ నుంచి ఒక సిబ్బందిని నియమించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి




కేంద్రం ఇన్‌చార్జికి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నాణ్యతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణ, తదితర అంశాలపై పూర్తి స్థాయి అవగాహన ఉండేలా అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి మూడు మండలాలకు ఒక శిక్షణా సమావేశం చొప్పున నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి భద్రపరచాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోపాలకు అవకాశం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల వివరాలను చిత్రాలతో నమోదు చేయాలి:

కొత్తగా ప్రవేశపెట్టిన కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ దరఖాస్తులో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న మౌళిక సదుపాయాల వివరాలను చిత్రాలతో సహా అక్టోబర్ 10లోపు నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రమాణాలతో సిద్ధంగా ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు లేని కేంద్రాలకు కమీషన్ చెల్లింపులు ఉండవని స్పష్టం చేశారు.

ఏడు సన్న రకాల ధాన్యానికి రూ.500 బోనస్:

ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం ఎ-గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,441 చెల్లించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాలైన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్ సెగ్మెంట్, కేఎన్ఎం-1638, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715 రకాల ఎ-గ్రేడ్ ధాన్యానికి మాత్రమే క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు.ఏడు సన్న రకాల ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరించాలని, ప్రతి రకానికి సంబంధించిన నమూనాలను సిద్ధం చేయాలని సూచించారు. మొత్తం 300 నమూనాలను సిద్ధం చేసి, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏడు రకాల ధాన్యం నమూనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

గోదాముల స్థలాలను ముందుగానే సిద్ధం చేయాలి:

కొనుగోలు చేసిన ధాన్యాన్ని అధికారికంగా గుర్తించిన గోదాములకు మాత్రమే తరలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన గోదాముల స్థలాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణ పరికరాలను ఏర్పాటు చేయాలని ధాన్యం రవాణా కాంట్రాక్టర్లకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, కొనుగోలు నుంచి గోదాములకు తరలింపు వరకు ప్రతి దశను అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సహాయ పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారులు, మెప్మా, మార్క్‌ఫెడ్, తూనికలు కొలతల శాఖ, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలి....

ప్రభుత్వానికి విజ్ఞప్తి.....

**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** గ్రామీణ, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని టీఆర్పీఎస్ ఆర్ఎంపీ పీఎంపీ సీపీ ఈపీ సంఘం ప్రతినిధులు కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, జీహెచ్ఎంసీ అధ్యక్షులు ఎండీ జఫ్ఫార్, మహిళా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి జయశ్రీ, బుచ్చిబాబు, డా.నందిని, డా ఖాన్ సాబ్,డా. చారీ, డా. శివరాజ్, డా అనిల్, డా. రాజు, డా. శ్రీనివాస్, డా పుందరికం, డా. అఖిల్ సాబ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, జీవో 1273, జీ. ఓ.,428 జీ ఓ , 429 జీ.ఓ ప్రకారం ప్రభుత్వానికి రుసుము చెల్లించి శిక్షణ పొందిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. “ఇటీవల ఫేక్ డాక్టర్లపై చర్యలు తీసుకుంటామని పోలీసులు, వైద్యాధికారులు ప్రకటించడంతో పలువురు ఆర్ఎంపీ, పీఎంపీలలో ఆందోళన నెలకొందని, వారికి మనోధైర్యం కల్పించేందుకే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2008 యాక్ట్ ప్రకారం తెలంగాణ కూ చెందిన 18 వేయిల మంది ఆర్ఎంపీ, పీ ఎం పీ పట్టణ మరియు గ్రామీణ వైద్యులు గా ప్రథమ చికిత్స చేసే సేవకులుగా గుర్తింపు ఆనాడు వచ్చింది.దాని ప్రకారం పారామెడికల్ పై సుమారుగా 40 వేయిల మంది ఆర్ఎంపీ,పీఎంపీ పట్టణ గ్రామీణ వైద్యులు గవర్నమెంట్ కూ 200 రూ, కట్టి వెయ్యి గంటలు సంవత్సరం పాటు శిక్షణ పొందినారు! ఇంకా కొందరు వెయిటింగ్ లిస్టులో ఉన్నారు! ప్రభుత్వము తక్షణమే ట్రైనింగ్ అయిన వారికి పరీక్ష పెట్టి సర్టిఫికేటు గుర్తింపు కార్డులు అందించాలని, మిగిలిన వారికి ట్రైనింగ్ ఇచ్చి పరీక్ష పెట్టి సర్టిఫికెట్ జారీ చేయాలని, తెలంగాణ



రాష్ట్రంలో ఉన్న ఐదు సంఘాలు ఏకతాటిపై కొచ్చి ఫెడరేషన్ గా ఏర్పాటయి,గ్రామీణ వైద్యుల పైన చేసే దాడులు, తనిఖీలు, కేసులు, అపి,పేరు మోసిన ఎం బీ బీ ఎస్ , పోలి క్లినిక్లు, హాస్పిటల్స్, దవాఖానాలను, అడిషనల్ క్వాలిఫికేషన్ పెట్టుకొని నడుపుతున్న వారిపైన ఇప్పటికీ ఒక కేసు కూడా బుక్కు కాలేదు, వారిపై ఎన్ఎంసి ఆడ ప్రకారం తనిఖీలు చేసుకోవచ్చు, కానీ పేదలకూ అతి తక్కువ ధరలతోటి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న ప్రజాసేవకులను కాదు అని డా ఎస్ వి ఆర్ అన్నారు. పట్టణ గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేసి, హింసించవద్దని, పోలీస్ కేసులతోటి ఇబ్బందులు పెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వైద్య వ్యవస్థ అప్పుడప్పుడు వచ్చింది కాదు తరతరాల నుంచి అనుభవ వైద్యులచే, ఎంతో గొప్పగా ఆనాటి నలభై ఏళ్ల నుంచి వస్తున్న వ్యవస్థ, మేము కోరేది ఏమనగా వైద్యంపై అవగాహనపరిచి, ఒక పరిధిని గీసి ఆ పరిధిలో వైద్యం చేయమని చెప్తే, చేయడానికి రాష్ట్రంలో ఉన్న అందరు ఆర్ఎంపీలు ముక్తకంఠంతోటి ఏకమై ఆ పరిధిలోనే పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.దయచేసి ప్రభుత్వం వైద్యశాఖ, తక్షణమే దీన్ని పరిగణలోకి తీసుకొని ఈ వృత్తిమీద ఆధారపడి ఉన్న ప్రజా వైద్య సేవకులకూ న్యాయం చేయాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో



ద్వారా గుర్తింపు కల్పించినట్లే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ గ్రామీణ వైద్యులను పల్స్ పోలియో, ఎయిడ్స్ అవగాహన, కుటుంబ నియంత్రణ, బోదకాలు వ్యాధులపై, మరి ఇతర ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలలో ప్రజా ఆరోగ్యమే సేవగా భావించే పేద వైద్య సేవకులు గా ఉపయోగించుకొని, మాకు జీవనోపాధి, ప్రభుత్వానికి మంచి పేరు, ప్రజలకు సేవాభావంతో పనిచేసే విధంగా ఉపయోగించుకుంటే మరింత మంచిగుంటుంది అని సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. రాబోయే మరికొన్ని రోజుల్లో యాక్షన్ కమిటీ ఒకటి ఏర్పాటు చేసుకొని, పేదలకు, రోగులకు, బస్తీ దావకానాలు, పట్నం దావకానాలు, పల్లె దావకానాలు, పీ హెచ్ సీ సెంటర్లు, సబ్ సెంటర్స్ ఏ విధంగా అక్కడ డాక్టర్స్ సిబ్బంది పని విధానాన్ని ఎలా పని చేస్తుందో, ప్రజలకు సహాయపడుతుందో ఒక నివేదిక కూడా తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడానికి యాక్షన్ కమిటీ సంఘ సేవకులుగా పనిచేస్తామని కొందరు ముందుకు వచ్చారని ఆయన అన్నారు.

## అనుమతులు లేకుండా మొక్కజొన్నల తరలింపు?

### రెండు డీసీఎంలను అడ్డుకున్న లారీ అసోసియేషన్ డ్రైవర్లు



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 10 :** గద్వాల: గద్వాల మండలం,కొండపల్లి రోడ్డులోని భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన గ్రామీణుల గిడ్డంగుల గోదాం నుంచి అనుమతులు లేకుండా మొక్కజొన్నలను తరలిస్తున్నారన్న సమాచారం కలకలం రేపింది.గోదాం నుంచి మొక్కజొన్నలను తరలిస్తున్న రెండు డీసీఎం వాహనాలను లారీ అసోసియేషన్ డ్రైవర్లు అడ్డుకున్నట్లు తెలిసింది.గోదాం నుంచి నిల్వలను తరలించాలంటే సంబంధిత అధికారుల అనుమతులు, నిబంధనల ప్రకారం ప్రక్రియ ఉండాల్సి ఉందని డ్రైవర్లు పేర్కొన్నారు.అయితే ఎలాంటి టెండర్లు లేకుండా మొక్కజొన్నలను తరలించడం వెనుక గోదాం ఇన్‌చార్జి పాత్ర ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, మొక్కజొన్నల తరలింపునకు అనుమతులు ఉన్నాయా? లేక నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నారా? అనే విషయాలను వెల్లడించాల్సి ఉంది.

## అసెంబ్లీ ముట్టడికి వెళుతుండగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముందస్తు అరెస్టు



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 10 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనసాగుతున్న శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా త్రీవ నిరసనలు, ప్రతిపక్ష నాయకుల దిబ్బంధం ను ఖండిస్తున్నామని,మరియు కాంగ్రెస్ పాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, నెరవేరని ఎన్నికల హామీలకు నిరసనగా భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ శాసనసభ్యులు, నల్ల దుస్తులు ధరించి, ప్లకార్డులు పట్టుకొని అసెంబ్లీ బయట ప్రదర్శన బయట ప్రదర్శనలు నిర్వహించారు, ఈ సందర్భంగా అలంపూర్ మండలనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను అసెంబ్లీకి ముట్టడికి వెళుతుండగా ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో, పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో ముందస్తు అరెస్టు చేసిన వారిలో సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పరశురాముడు, మనోహర్, హిమకుమార్ తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక


# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

**ఆమనగల్లు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణనాథుల పంపిణీ**

**పీవోపీ విగ్రహాలకు దూరంగా ఉండాలి: చైర్మన్ పత్యా నాయక్**





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 10:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ చేతుల మీదుగా మట్టి గణనాథులను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్యా నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని, కాలుష్యాన్ని నివారించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల రసాయనాలు నీటిలో కలిసే అవకాశం ఉందన్నారు. దీంతో చెరువుల్లోని చిన్నచిన్న జీవరాశులు మృతి చెందడంతో పాటు నీటి నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. కలుషిత నీటితో చేపలు తదితర జలచరాలపై ప్రభావం పడుతుందని, వాటిని వినియోగించడం వల్ల ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల పర్యావరణహితంగా మట్టి విగ్రహాలతో వినాయక చవితి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గీత ఆచారి మాట్లాడుతూ.. మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు ప్రజలు సహకరించాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగంతో పండుగను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించవచ్చన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మొక్తాల వెంకటయ్య, అనూష శ్రీశైలం, మున్సిపల్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు కుమార్, ధోని, సురేష్, వెంకటేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు వంద శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు... దరఖాస్తుల ఆహ్వానం...బిసి అభివృద్ధి అధికారిణి జ్యోతి

**అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి**



**ఖమ్మం, సెప్టెంబర్ 10: లోకల్ గైడ్:** బీసీ మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంపిణీ పథకం ప్రారంభించి, వందశాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళలు ఖమ్మం జిల్లాకు చెందిన బీసీ వర్గానికి చెందిన మహిళలై ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. నిరుద్యోగ మహిళలు, నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథ మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలకు మించకూడదని, తెల్ల రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన వారికి, అలాగే కనీస ప్రాథమిక అక్షరాస్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన బీసీ మహిళలు సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులను ట్ర్ర్శీఎఎం.ఎర్ర్ర.త్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా సమర్పించాలని తెలిపారు. అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా సంబంధిత ధృవీకరణ పత్రాలతో గ్రామీణ ప్రాంతవాసులు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి, పట్టణ వాసులు మునిసిపల్ కమీషనర్ లకు దరఖాస్తులు సమర్పించాలని బిసి అభివృద్ధి అధికారి జ్యోతి ఆ ప్రకటనలో కోరారు.

# చాకలి ఐలమ్మ కు ఘన నివాళి



**నారాయణపేట సెప్టెంబర్ 10:** నారాయణపేటజిల్లా కేంద్రంలో గురువారం వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.స్థానిక చౌక్ బజార్ నందు చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించారు. చాకలి ఐల మ్మ గారి పోరాట పటిమ గురించి ఈ సందర్భంగా వివరించారు. సురేష్, వెంకటప్పా, సత్యమ్మ గోపాల్ ,కృష్ణ, శేషు, కడెం పల్లి రఘు, సాయిలు, లలితమ్మ, నరేష్, బాలరాజ్ ,శరణప్ప, బాల్రాజ్,అశోక్ తదితరులు రజకులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.నివాళి అర్పించిన రజక సంఘం నాయకులు

# పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

**పి వై ఎల్**



నారాయణపేట సెప్టెంబర్ 10:పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలని ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా అడిషనల్ కలెక్టర్ కు గురువారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి. జిల్లా కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూదేశంలో, రాష్ట్రంలో గత నాలుగు నెలలుగా నిత్యవసర ధరలు ఆకాశా న్నిఅంటుతున్నాయన్నారు. దీనితో సామాన్య ప్రజలు నిరుపేదలు బతుకులు దారుణంగా తయారవుతు న్నాయనీ ఆందోళన వ్యక్తం చేశారు. పూట గడవని స్థితి తలెత్తుతున్నాయన్నారు. నిత్యవసర సరుకులైన చక్కెర, వంటనూనె, బియ్యం, పప్పు, ఉల్లిపా యలు, టమాటాలు ఒక్కటే మిటి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగు తున్నాయి అన్నారు. నిత్య వసర సరుకుల ధరలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కార్య దర్శి సౌజన్య, పిఓడబ్ల్యు జిల్లా కమిటీ సభ్యులు సునీత, మంజుల, చంద్ర కళ, అరుణ, గజలమ్మ, లలిత, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:2.అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన పి వై ఎల్ సభ్యులు

# చేనేత సొసైటీలో అవినీతి అవాస్తవం

**బిజిల్లా అధ్యక్షుడు జన్ను ఆంజనేయులు**



**నారాయణపేట సెప్టెంబర్ 10:** నారాయణపేట జిల్లాలోని చేనేత సహకార సంఘాల్లో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందనీ కొందరు ధర్నాలకు పూనుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని ఎలాంటి అవినీతి జరగలేదని జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు జన్ను ఆంజనేయులు స్పష్టం చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత సొసైటీలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రావడం లేదని అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుందనీ ప్రశ్నించారు.ప్రభుత్వం నేరుగా జియో ట్యాగ్ ఉన్న కార్మికుల ఖాతాలకు నిధులు జమ చేస్తున్నదని తెలిపారు.కానీ కొందరు ప్రభుత్వాన్ని మోసం చేసి కేసులో ఇరుక్కున్న ఒక వ్యక్తి కోసం ధర్నాలకు పూనుకోవడం హాస్యాస్ప దంగాఉందన్నారు.బుధవారం జరిగిన ధర్నాలో ఒక్క చేనేత కార్మికుడు లేకపో యినా కొన్ని పార్టీలు మద్ద తు పలకడం విచిత్రంగా ఉందని అన్నారు.ధర్నాలకు పురమాయించి లబ్దిపొందా లని చూసే వ్యక్తి వ్యక్తిత్వా న్ని గుర్తించి పార్టీలు మద్ద తు తెలపాలని కోరారు.

ఫోటో రైట్ అప్:జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

**షాద్ నగర్ ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్**

**ఘనంగా విరానారి చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి**





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మినీ హాల్‌లో రజక కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూస్వాముల పెత్తందారీ విధానాలను ధైర్యంగా ఎదిరించి, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె చూపిన ధైర్యం, పోరాట పటిమ, ఆత్మగౌరవ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రజక కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ అజయ్, వైస్ చైర్మన్ బంగారు బాబుతో పాటు రజక సంఘాల నాయకులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**షామీర్‌పేట్ చెరువులో ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎంసీ అధికారులు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 10:** గణేష్ నిమజ్జనాన్ని సురక్షితంగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. షామీర్‌పేట్ చెరువులో నిమజ్జన ఏర్పాట్లను ఎంఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్ సంబంధిత పౌరసేవలు, టౌన్ ప్లానింగ్, యూబీడీ, రామ్‌కీ, ఈపీటీఆర్ఐ అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చెరువు వద్ద శిక్షణ పొందిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అధికారులు ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు క్రేన్లు, వైద్య సదుపాయాలు, సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన సూచిక బోర్డులు, లైటింగ్, చెరువుకు వెళ్లే రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో పూడికతీత, పారిశుద్ధ్య పనులను పూర్తి చేసి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పూలు, ఇతర సేంద్రియ సమర్పణలను ప్రత్యేకంగా సేకరించి సహజ ఎరువుల తయారీకి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం అనంతరం వ్యర్థాలను సమర్థంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో తరలించాలని అధికారులకు స్పష్టం చేశారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఏర్పాట్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువు పరిరక్షణతో పాటు పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా మండల అధ్యక్షులు సమ్మిగౌడ్...

**– కోరుకొండపల్లిలో బాధిత కుటుంబాలను పరామర్శించిన సమ్మిగౌడ్**

**– రెండు భాదిత కుటుంబాలకు 150 కేజీల బియ్యం వితరణ...**





**లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలలో సమ్మిగౌడ్ సేవలు అభినందనీయం..స్థానిక సర్పంచ్ బాలాజీ రెడ్డి,గ్రామ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్ నిరూపిస్తున్నారు. గురువారం కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆయన స్వయంగా వెళ్లి పరామర్శించారు. గ్రామానికి చెందిన గాదగోని కొమురయ్య కుటుంబ సభ్యులు హరీష్, విజయేందర్, రవిలతో పాటు పోలెపాక సాంబయ్య కుటుంబ సభ్యులు రేణుక, జైకుమార్, యశ్వంత్‌లను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు భరోసాగా ఉంటామని హామీ ఇస్తూ, రెండు కుటుంబాలకు 75 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా సర్పంచ్ యాసాడి బాలాజీ రెడ్డి, నాయకులు సట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటూ సమ్మిగౌడ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ... పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు.మీ ఆపదలో నేను అండగా ఉంటానని తెలిపారు. అన్న అంటే మీ ముందుంటా అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి మెడి ఉపెందర్,మాజీ సర్పంచ్ నాగెల్లి శ్రీనివాస్,సామల నరసయ్య,భీరమ్ గోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్,ఆర్ఎంపీ వెంకన్న, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు కోసం సీసీఐని పునఃప్రారంభించాలి..

**అసెంబ్లీలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రస్తావించాలి.హామీ నిలబెట్టుకోకుంటే దశలవారీగా ఉద్యమాలు... జోగు ప్రేమెంధర్**




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :** ఆదిలాబాద్: ఆదిలాబాద్ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మూతపడిన సీసీఐ పరిశ్రమను పునఃప్రారంభించే అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రస్తావించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి హమీషా ఎన్నికల సమయంలో ఇచ్చిన సీసీఐ పునఃప్రారంభ హామీని నిలబెట్టుకోవాలని ఆయన కోరారు.సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం కోసం ఆదిలాబాద్ పట్టణంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 33వ రోజుకు చేరుకున్నాయి. శాంతినగర్ భుక్తాపూర్. శ్రీరామ్ కాలనీకి చెందిన నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షుడు అజయ్, ఫ్లోర్ లీడర్ వెనుగంటి ప్రకాష్ ఆధ్వర్యంలో దీక్ష కొనసాగించారు.. దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ దీక్షాదారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి ఇచ్చిన హామీకే విలువ లేకుండా పోయిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజా వేదికగా సీసీఐ పరిశ్రమను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, సంవత్సరాలు గడుస్తున్నా సీసీఐ పునఃప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించకపోవడం. యువత ఉద్యోగాలను కాలరాయడమే అన్నారు.ఆదిలాబాద్‌లో సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభమైతే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అందుకే రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ యువత పై చిత్తశుద్ధితో.భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సీసీఐ అంశాన్ని బలంగా ప్రస్తావించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే ఆదిలాబాద్ యువత, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు, ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని జోగు ప్రేమేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, సలీం, అశోక్ స్వామి, మహేష్,బీమా అశోక్, గాజరి వినోద్, కృష్ణ, అరవింద్, సాయి, గంగన్న, ఉషన్న, పోచ్చన్న, రాజు, సత్తన్న తదితరులు పాల్గొన్నారు..

# ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ కొనసాగించాలి

**–గ్రామాభివృద్ధికి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు సమన్వయంతో పనిచేయాలి**

**-- ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్**




**పెద్దపల్లి , సెప్టెంబర్ 10: ( లోకల్ గైడ్ ) :** ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను కొనసాగించాలని ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొందరు సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను తొలగించాలని కోరుతూ కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించడం బాధాకరమన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఉపసర్పంచ్‌లు సర్పంచ్‌లతో కలిసి కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఉపసర్పంచ్‌లకు గౌరవ వేతనం, విధులు, అధికారాల వంటి అంశాలపై గతంలో పెద్దగా స్పందించని వారు ప్రస్తుతం కేవలం చెక్ పవర్‌ను తొలగించాలని కోరడం సమంజసం కాదని కార్తీక్ అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామపంచాయతీల్లో పారదర్శక పాలన, అభివృద్ధి కోసం సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు కలిసి పనిచేయాలని సూచించారు. అవినీతికి పాల్పడే ప్రజాప్రతినిధులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా పనిచేస్తున్న ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ ఉండటం వల్ల గ్రామపంచాయతీల ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకతకు అవకాశం ఉంటుందని కార్తీక్ పేర్కొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తున్న మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు జంగా అనిల్, రాష్ట్ర కార్యదర్శి ఎరుకల పల్లవి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు పంబాల రాజు, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు వద్నాల శ్రీను, అంతర్గాం మండల అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, పాలకుర్తి మండల అధ్యక్షురాలు వద్నాల జ్యోతి రాజు, ఎలిగేడు మండల అధ్యక్షుడు శివకృష్ణ, ధర్మారం మండల అధ్యక్షుడు బోనగిరి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫరీద్‌కు ఘన సన్మానం

**విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలి : కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి**





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 10:** తెలంగాణ రాష్ట్ర జాతీయ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆమనగల్లు వాసి ఎండీ ఫరీద్‌ను ఆమనగల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాతో ఫరీద్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం ఫరీద్ రాజకీయ ఎదుగుదలకు తొలి మెట్టు అని అన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, మున్సిపల్ సహనియామక సభ్యుడు ఖాదర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాస్పుల శ్రీకాంత్, కొండల్‌రెడ్డి, ఫరాజ్, సలీం, శ్రీనునాయక్, రహీం, శివ, మహేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఫరీద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టణ కేంద్రంలో 28వ వార్డు,లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను. మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్.. 28 వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు యాదవ్



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలో 28వ వార్డు లో సైడ్ కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించార మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 28వ వార్డు,లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ విస్తృతంగా పర్యటిస్తూ పరిశీలించారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు... ఈ సందర్భంగా సైడ్ కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా, అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మురళి నాయక్ కృషితో ముందుకు సాగుతున్నామని చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్ తెలిపారు... ఈ యొక్క కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు , మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్ వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కొనసాగుతున్న లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 10:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం 71వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. పుట్పాక్ నిఖిల్ తన కాలువ పిల్లల జన్మదినం సందర్భంగా అన్నదానాన్ని స్పాన్సర్ చేశారు.కలెక్టరేట్ సమీపంలోని బాలరక్షా భవన్ వద్ద శిక్షణ పొందిన అభ్యర్థులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:4 .అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# మార్కండేయ కాలనీలో విద్యుత్ వోల్టేజ్ సమస్య





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10( లోకల్ గైడ్)** : సుల్తానాబాద్,మున్సిపాలిటీ 8 వ వార్డులో గల మార్కండేయ కాలనీలో లో వోల్టేజ్ సమస్య ఉన్నందున స్థానిక కౌన్సిలర్ చింతల రాజు ఈ సమస్యను 15 రోజుల క్రితం వార్డులో కరెంటు ఏఈ తో తిరిగి ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఏడిఈ, ఏఈ తో మాట్లాడి కరెంటు ట్రాన్స్ఫారం వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. వెంటనే పనులు ప్రారంభించిన అధికారులు ఇట్టి ట్రాన్స్ఫారం నిర్మాణం పూర్తి చేసి వార్డు ప్రజల సమక్షంలో100 కేవ్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ చింతల రాజు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన 200 యూనిట్లు ఉచిత కరెంటును వార్డు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు, అడగగానే విద్యుత్ ట్రాన్స్ఫారమును మంజూరు చేయించిన ఎమ్మెల్యే విజయ రమణ రావు కి వార్డ్ ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏడిఈ రామస్వామి , ఏఈ కిషోర్, ఫోర్ మెన్ శంకర్, విద్యుత్ సిబ్బంది గంగరాజు, ప్రకాష్,ఇదయ్య వార్డు పెద్ద మనుషులు భీమయ్య, చింతల ధర్మయ్య, దున్నపోతుల పద్మ, రమేష్, జంపయ్య వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

# దళితులు నడిచిన నేలను పాలు పసుపు నీళ్ళతో శుద్ధి..చేసిన బిఆర్ఎస్ నేతలు

నేటి అంతరిక్ష యుఘంలో సైతం.దళితులకు అవమాన ఘటనలి ..

ఓట్లు అడిగే టప్పుడు ఆ ఓటుతో అధికారంలోకి వచ్చి నప్పుడు

అంటూ ముట్టుడు రాలేదా బిఆర్ఎస్ నాయకులారా

కేసీఆర్ నివాసమైన ఎర్రవల్లి పసుపు నీళ్ల ఫామ్ హౌస్ గట్టన చాలా సిగ్గు చేటు.

బుర్ర గంజి శ్రీనివాస్ అలియాస్ బొట్టు శ్రీను రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్...





**లోకల్ గైడ్ న్యూస్ 10 కొందుర్గ్:** ఎస్సీ సెల్ జెయింట్ కన్వీనర్ బొట్టు బిఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో మండి మండిపడ్డారు. ఇటీవల తెలంగాణ శాసన సభ వర్షాకాల సమావేశాల నేతధ్యనలో రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ఎర్రవల్లి ఫామ్ హౌజ్ కు వేయి డప్పులతో అక్కడకి చేరుకుని బారి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అయితే. ఇది గమనించిన అక్కడి బిఆర్ఎస్ నేతలు. దళితులు అంటారని వారు మా అధినేత నివాస ప్రాంతాన్ని సందర్శిస్తారా. అని పసుపు నీళ్లు ,పాలతో అక్కడి రోడ్లను శుద్ధి చేశారు.. అని ఎస్సీ సెల్ జెయింట్ కన్వీనర్ బొట్టు శ్రీను తగ్గిన రీతిలో వారిపై మండి పడ్డారు..ఓటు వేయడానికి పనికొచ్చిన దళితులు మీ ఫామ్ హౌస్ వద్ద నడవడానికి కూడా పనికిరామ కేసీఆర్ గారుమేము నడిచిన ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు మరి మా దళిత వర్గాలు వేసిన ఓట్లను దేనితో శుద్ధి చేస్తారుదళిత ముఖ్యమంత్రి అంటివి మాట తప్పితివి ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పదవి కూడా తీసేస్తివిదళిత ఉపముఖ్యమంత్రి రాజయ్య ఎందుకు భర్తరాఫ్ చేసావో ఇప్పటికీ ఎవరికీ తెలియదుమూడెకరాల భూమి ఇస్తామంటివి ఉన్న భూములన్ని గుంజుకుంటివికాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఉన్న బట్టి విక్రమార్కగారి అందరూ ఎమ్మెల్యేలను గుంజుకొని ఆయన పదవి లేకుండా చేస్తివిశాసనసభ అత్యున్నత స్థానం స్పీకర్ పదవిలో దళితుడు ఉన్నందుకు అధ్యక్ష అనాల్సి వస్తుందని అసెంబ్లీకి రాకపోతివిఅసెంబ్లీకి రాకపోయినా మీ సభ్యులతో అనరాని మాటలు అనిపిస్తివి ఆ మాటలకు నిరసనగా వేయి డబ్బులతో నిరసన తెలియజేస్తే మేము నడిచిన నేల మైల పట్టిందని పసుపు నీళ్లతో శుద్ధి చేపిస్తివి ఎందుకు సార్ మా దళితుల పట్ల మీకు అంత వివక్ష మీకు అంత కోపం ఇప్పటికైనా దళిత సమాజం ఆలోచన చేయాలి అని ఆయన మీడియాతో తెలిపారు

# కేసీఆర్‌పై వినూత్నంగా అభిమానం చాటుకున్న జైనథ్ రైతులు

**పొలాల అమావాస్య వేళ కాడెద్దులకు గులాబీ వస్త్రాలు.. వైరల్‌గా మారిన ఫొటోలు!**



**ఆదిలాబాద్ (జైనథ్) లోకల్ గైడ్ సెప్టెంబర్ 10:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తమకున్న అభిమానాన్ని ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలానికి చెందిన రైతులు వినూత్నంగా చాటుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యంత వైభవంగా నిర్వహించే పొలాల అమావాస్య (పోలా) పండుగ సందర్భంగా జైనథ్ మండలం కరంజి (కె) గ్రామానికి చెందిన రైతులు తమ కాడెద్దులను గులాబీ రంగు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, మాజీ మంత్రి జోగు రామన్న చిత్రాలతో కూడిన గులాబీ రంగు వస్త్రాలను ఎడ్లకు కప్పి గ్రామంలో ఊరేగించారు. రైతు సంక్షేమం కోసం గతంలో అమలు చేసిన పథకాలను గుర్తుచేసుకుంటూ "మళ్లీ రావాలి కేసీఆర్.. రైతన్నకు భరోసా.. పేదలకు ఆశా.." అంటూ నినాదాలతో కూడిన బ్యానర్లను ప్రదర్శించారు.పండుగ సందర్భంగా రైతులు తమ కాడెద్దులను ఇలా రాజకీయ అభిమానానికి ప్రతీకగా అలంకరించడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.కేసీఆర్‌పై తమకున్న అభిమానాన్ని రైతులు వినూత్నంగా చాటుకున్న తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు, నెటిజన్లు స్పందిస్తూ ఫొటోలను పెద్దఎత్తున షేర్ చేస్తున్నారు...

# ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలి



**కలెక్టర్ ప్రియాంక నారాయణపేట సెప్టెంబర్ 10 :** ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. గురు వారం నారాయణపేట ప్రభుత్వ వైద్యశాలలో ఎస్పీ వినీత్ తో కలిసి సేవ భారతి పాలమూర్ ఈఎన్టి ఉచిత వినికిడి పరికరాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఓపి ఎక్కువగా ఉందని తెలిపారు. నార్మల్ డెలివరీ లు బాగా జరుగు తున్నాయని వంద శాతం బెస్ట్ మెడికల్ కాలేజీ గా నిలబెట్ట వచ్చని తెలిపారు. రోగులను బాగా చూసు కోవాలని డాక్టర్లకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరి స్తామని తెలిపారు. ప్రతి మంగళవారం ఆరోగ్యం మహిళ కార్యక్రమం డిఆర్డిఏ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఎస్పీ వినీత్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో డెంగ్యూ మలేరియా పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు శాఖ వారి సహా యం ఎల్లప్పుడూ ఉంటుం దని ఎస్పీ తెలిపారు. సేవా భారతీ అధ్యక్షులు రాందేవ్ మాట్లాడుతూ 1981లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఎన్జీవో గా 3,000 మంది వాలంటీర్లు పనిచేస్తున్నా రని తెలిపారు. 1990 నుండి ఉమ్మడి ఏపీ తెలం గాణలలో సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 300 మంది అనాధ పిల్లలకు ప్రత్యేకంగా కేంద్రాలలో నడుపుతు న్నట్టు6 తెలిపారు. అనం తరం కలెక్టర్ ఏడు మంది అర్హులైన అభ్యర్థులకు వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్ డాక్టర్లు తదితరులు ఉన్నారు.

ఫోటో రైట్ అప్:5.వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన కలెక్టర్

# పేట జిల్లాను బాల కార్మికు లు,బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

**కలెక్టర్ ప్రియాంక :** నారాయణపేట సెప్టెంబర్ 10:బాల కార్మికులు, బాల్య వివాహాలు లేని జిల్లాగా నారాయణపేట ను తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహి ళా సాధికారికత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో పథకం ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణను పూర్తి చేసుకున్న అభ్యర్థు లకు కలెక్టర్ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సి. హెచ్ ప్రియాంక హాజరై మాట్లాడుతూ బాలికలు నైపుణ్య శిక్షణలు పొంది, ఆర్థిక సాధికారత సాధించాలి. అలాగే బాలి కలు ఉన్నత విద్య చదివి జీవితంలో ఉన్నత రంగాల్లో రాణించాలని బాలిక సాధి కారత సాదించాలని అన్నా రు. అలాగే నారాయణపేట జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా బాల కార్మికు లు లేని జిల్లాగా మార్చుకో వడానికి మనమందరం తమ వంతు కృషి చేద్దా మని పిలుపు ఇచ్చారు. కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా ఆన్లైన్ బిజినెస్ చేయవచ్చన్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ అవకాశాలు సంపాదించా లన్నారు.జిల్లా సంక్షేమ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళాభి వృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాలు వివరించారు. లింగ వివక్షత లేని సమా జం నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు.అనంతరం 45 మంది అభ్యర్థులకీ సర్టిఫికెట్స్ అందజేశారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వెంకట్ రాములు మాట్లాడుతూ స్నేహ గ్రూప్స్ ప్రధాన ఉద్దేశాలు వాటి లక్ష్యాలు వివరించారు బాలికలు సంఘాలు నిర్మించుకొని సంఘటితమై సాధికారత సాధి ంచాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిపిఆర్ఓ రషీద్ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నరసిం హులు, జెండర్ స్పెషలి స్టులు అనిత,నర్సిములు, శిక్షణ కేంద్రాల మేనేజింగ్ డైరెక్టర్స్ వెంకటేష్,పటేల్ ఆంజనేయులు, శ్రీనివాస్, శిశు సంక్షేమ శాఖ అధికారు లు,అభ్యర్థులు పాల్గొన్నా రు.




ఫోటో రైట్ అప్ 7.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# గణనాథుడి రాకకు ఆమనగల్లు ముస్తాబు!


గణపయ్యకు ఘన స్వాగతం..

ముస్తాబవుతున్న మండపాలు

సిద్ధమవుతున్న గణనాథులు..

ఊపందుకున్న వినాయక చవితి సందడి





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 10:** వినాయక చవితి పర్వదినం సమీపిస్తుండటంతో ఆమనగల్లు పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో పండుగ సందడి ముందుగానే మొదలైంది. ఈ నెల 14న వినాయక చవితి జరగనున్న నేపథ్యంలో గణనాథుల ప్రతిష్ఠాపనకు భక్తులు, యువజన సంఘాలు, నిర్వాహకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన వీధులు, కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు ఇప్పటికే పండుగ వాతావరణాన్ని సంతరించుకుంటున్నాయి. కొలువుదీరనున్న గణనాథులు వినాయక చవితి సందర్భంగా చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా గణనాథులను ప్రతిష్ఠించేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి పలు మండపాల నిర్వాహకులు భారీ విగ్రహాల ఏర్పాటుకు ఆసక్తి చూపుతుండటంతో విగ్రహాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. వివిధ ఆకృతులు, పరిమాణాలు, ప్రత్యేక అలంకరణలతో రూపొందించిన వినాయక విగ్రహాల ను విక్రయదారులు ఇప్పటికే సిద్ధంగా ఉంచారు.ముస్తాబవుతున్న మండపాలు పట్టణంలోని ప్రతి వీధిలోనూ మండపాల ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. యువత మండపాల నిర్మాణంతో పాటు విద్యుత్ అలంకరణలు, ప్రత్యేక డెకరేషన్లు, భక్తులను ఆకట్టుకునే ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నారు. యువజన సంఘాలు, భక్త బృందాలు భారీ గణనాథులను తీసుకొచ్చి ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నాయి.

అలంకరణలకు ప్రత్యేక ఏర్పాట్లు

వినాయక మండపాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నిర్వాహకులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలు, పూల అలంకరణలు, వివిధ రకాల అలంకరణ సామగ్రితో మండపాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాల ఏర్పాటుపైనా నిర్వాహకులు దృష్టి సారిస్తున్నారు.

ఎటుచూసినా గణనాథులే..

వినాయక చవితి వచ్చిందంటే పట్టణాలు, గ్రామాలు భక్తి శ్రద్ధలతో కళకళలాడుతాయి. గణనాథుని ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే విగ్రహాల కొనుగోళ్ల వేగం పుంజుకోవడంతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. "గణపయ్య వస్తున్నాడు.. పండుగ సందడి తెస్తున్నాడు" అన్నట్టుగా ఆమనగల్లు పట్టణం, పరిసర గ్రామాల్లో వినాయక చవితి వేడుకల సందడి ముందుగానే కనిపిస్తోంది. గణనాథుడి రాక కోసం భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. పట్టణం మొత్తం పండుగ శోభను సంతరించుకుంటోంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియ నోటీసులు, వివరాల నమోదు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.కలెక్టర్ స్నేహ శబరిష్



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మొగిలిచర్ల, తార్య తండాలలో భారత ఎన్నికల సంఘం (జుజ×) ఆదేశాల మేరకు పారదర్శకమైన, బోగస్ ఓటర్లు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం క్షేత్రస్థాయిలో వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మొగిలిచర్ల, తార్య తండాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ నోటీసులు, వివరాల నమోదు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. మొగిలిచర్ల పోలింగ్ బూత్ నెంబర్ 60,61, 62, లలో 310 మందికి, తార్యతండా పోలింగ్ బూతు నెంబర్ 66 లో 287 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియ పూర్తి చేసి, నమోదు చేసిన వివరాలను పాత ఓటరు డేటాతో సరిపోల్చి కచ్చితత్వాన్ని ధ్రువీకరిస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు (ఫారం-6): 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువత నుంచి కొత్త ఓటు హక్కు నమోదు దరఖాస్తులను స్వీకరిస్తారని, ఓటరు వివరాల్లో తప్పుల సవరణ, నియోజకవర్గం మార్పు లేదా ఎపిక్ కార్డు మార్పుల కోసం ఫారం-8 దరఖాస్తులను పరిశీలించారు. అనర్హులు, మరణించిన వారు లేదా శాశ్వతంగా వేరే ప్రాంతాలకు తరలివెళ్లిన వారి పేర్ల తొలగింపుపై అభ్యంతరాలను పరిశీలించడం జరుగుతుందని, ప్రజా సందేహాలు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రతి మండల/మున్సిపల్ పరిధిలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను అందుబాటులో ఉండాలని రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్ల (దీూూ) భాగస్వామ్యంతో ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఓటర్లు తమ దరఖాస్తుల స్థితిని మరియు వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ జశీ-వతీం.వఎఱ.స్త్రశీజ.అఱ లేదా ఎశీవతీ ఎవశ్రీజూశ్రీఱఅవ ాజూజూ ద్వారా సరిచూసుకోవచ్చని అన్నారు. ా×= ప్రక్రియపై సందేహాలు లేదా ఫిర్యాదుల కోసం 1950 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చునని ముసాయిదా జాబితా లేదా నమోదుపై ఎలాంటి సందేహాలున్నా నిర్ణీత గడువులోగా జు=ా లేదా జిల్లా కలెక్టర్ (డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్) కార్యాలయంలో అప్పీల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసిల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నర్సంగ్ కాలేజీ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి



**కలెక్టర్ ప్రియాంక** నారాయణపేట సెప్టెంబర్ 10:నారాయణపేట మండలం అప్పక్ పల్లి జిల్లా ఆస్పత్రి వద్ద నిర్మిస్తు్న నర్సింగ్ కళాశాల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారు లను ఆదేశించారు. గురు వారం నారాయణపేట నర్సింగ్ కళాశాల, హాస్టల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కిచెన్, డైనింగ్ హాల్ ను పరిశీలించారు. కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పది రోజులలో పనులు పూర్తిచేసి భవనాలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సంపత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:6.పనులు పరిశీలించిన కలెక్టర్

# బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీరవనిత ఐలమ్మ.

- ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి.
- మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి
- మహిళా చైతన్యానికి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం



**లోకల్ గైడ్/తాండూర్:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి, బహుజనుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి కొనియాడారు.గురువారం తాండూర్ పట్టణంలో రజక సంఘం అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నీరజ బాల్‌రెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా రజకుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు రాజు, కార్యదర్శి శాంతు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, రజక ఉపాధ్యాయ కమిటీ నేతలు మోహన్, సుధాకర్, నాగప్ప, తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఐనెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిమ్మయిపల్లి శ్రీనివాస్, కోశాధికారి రాములు, ఆర్గనైజర్ చంద్రయ్య, నరేందర్, సంఘ నాయకులు అశోక్, రవి, పెంటప్ప, బాలు, బస్వరాజ్ సీనియర్ నాయకులు సాయిలు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 17 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక.

- విద్యార్థుల అభ్యున్నతి, పాఠశాలల అభివృద్ధిలో కృషికి గుర్తింపు
- నేడు తాండూర్‌లో ప్రశంసాపత్రాలతో సన్మానం
- మండల విద్యాధికారి నర్సింగ్‌రావు



**లోకల్ గైడ్/తాండూర్:** విద్యార్థుల అభ్యున్నతికి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు, పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేసిన 17 మంది ఉపాధ్యాయులను పెద్దేముల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి నర్సింగ్ రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తమ విధుల్లో ప్రతిభ కనబరుస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల పురోగతికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రభుత్వం తరపున నేడు (శుక్రవారం)ఘనంగా సన్మానించనున్నారు.పెద్దేముల్ మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో ఎస్. మంజుల (ఎస్ఏ-తెలుగు), పి. లింగమూర్తి (ఎస్ఏ-గణితం), సి. జయమ్మ (ఎస్ఏ-తెలుగు), అనిత (సిఆర్టి-హిందీ, కేజీబీవీ పెద్దేముల్), ఎం.కె. వెంకట కృష్ణారెడ్డి (పీజీటీ-జంతుశాస్త్రం, టిజిఎంఎస్ గొట్లపల్లి), కె. అన్నపూర్ణ ( పిఎస్హెచ్ఎం, ఎంపీపీఎస్ పెద్దేముల్), కె. స్నేహలత (ఎస్జిటి, ఎంపీపీఎస్ బండపల్లి), సయ్యద్ మహబూబ్ పటేల్ ఎంపీపీఎస్ తట్టేపల్లి), కావలి రవిందర్ ( ఎంపియుపిఎస్ గోపాల్‌పూర్), ఈ. బారాజ్ ( ఎంపీపీఎస్ హన్మాపూర్), జె. సౌజన్య (కందనెల్లి తాండా), ఎన్. అవంతి (ఎంపీపీఎస్ హన్మాపూర్), సిహెచ్. సుజాత (ఎస్జిటి గిర్మాపూర్), ఏ అనూష (ఎస్జిటి ధింసాన్ పల్లి),తదితరులు ఉన్నారు.ఎంపికైన ఉపాధ్యాయులను నేడు(శుక్రవారం) సాయంత్రం 4:30 గంటలకు తాండూర్‌లోని తులసి గార్డెన్‌లో ప్రశంసాపత్రాలతో సన్మానించనున్నారు.కాగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి నర్సింగ్‌రావు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీరవనిత ఐలమ్మ.

- ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి.
- మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి
- మహిళా చైతన్యానికి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం



లోకల్ గైడ్/తాండూర్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి, బహుజనుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి కొనియాడారు. గురువారం తాండూర్ పట్టణంలో రజక సంఘం అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నీరజ బాల్‌రెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రజకుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు రాజు, కార్యదర్శి శాంతు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, రజక ఉపాధ్యాయ కమిటీ నేతలు మోహన్, సుధాకర్, నాగప్ప, తాండూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఐనెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిమ్మయిపల్లి శ్రీనివాస్, కోశాధికారి రాములు, ఆర్గనైజర్ చంద్రయ్య, నరేందర్, సంఘ నాయకులు అశోక్, రవి, పెంటప్ప, బాలు, బస్వరాజ్ సీనియర్ నాయకులు సాయిలు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన వాకర్స్ సభ్యులకు ఘన సన్మానం

నాగిశెట్టి ప్రసాద్

వాకర్స్అసోసియేషన్ అధ్యక్షులు...వెల్లడి



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్(లోకల్ గైడ్ న్యూస్) :** నర్సంపేట, వరంగల్ రోడ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి, ఉన్నత పదవులకు ఎన్నికైన, ఉత్తమ సేవలకు గుర్తింపు పొందిన అసోసియేషన్ సభ్యులను ఘనంగా సన్మానించిన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖానాపురం మండలం పిఆర్ టియు మండల అధ్యక్షులుగా ఎన్నికైన అల్వాల భిక్షపతి, పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీగా ఎన్నికైన పెండం భాస్కర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన మోతే ఇంద్రసేనారెడ్డి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జరుపుల భద్రు, మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన భూక్య రాజలింగం, పద్మశాలి సంఘం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన పెండం రాజులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ, వాకర్స్ అసోసియేషన్ కేవలం ఆరోగ్య పరిరక్షణకు మాత్రమే పరిమితం కాకుండా, సభ్యుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఆత్మీయ కుటుంబంగా ముందుకు సాగుతోందని అన్నారు. అసోసియేషన్ సభ్యులు వివిధ రంగాల్లో సాధిస్తున్న విజయాలు తమందరికీ గర్వకారణమని, ఒకరి విజయాన్ని మరొకరు ప్రోత్సహించుకోవడం ద్వారా సమాజంలో సానుకూల వాతావరణాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. మన సభ్యుల విజయాలు వ్యక్తిగత విజయాలు మాత్రమే కాదు...అవి మొత్తం వాకర్స్ అసోసియేషన్ కుటుంబానికి గర్వకారణం అన్నారు. ప్రతిభను గుర్తించడం, సేవలను గౌరవించడం, విజయాలను అభినందించడం మనందరి బాధ్యత" అని నాగిశెట్టి ప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల సాంబయ్య, మోర్తాల రామ్రాజు, దూపటి కృష్ణమూర్తి, అబ్బరబోయిన వెంకన్న, కుతూరు వీరారెడ్డి, జూలపల్లి రాజేశ్వరరావు, గద్దె శ్రీనివాసరావు,బండి సుధాకర్,వంకాయలపాటి భద్రి, వడిచర్ల సురేష్, కొలువుల శ్రీనివాసు తదితర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.వాకర్స్ అసోసియేషన్ సభ్యుల మధ్య ఆత్మీయత, ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, సభ్యుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే ఇలాంటి అభినందన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

## హరిజన బిడ్డల అడుగు... పడితే.దొర గడి మైలపడ్డదా..

బలహీన వర్గాల...పెద్దలకు గౌరవం ఎక్కడ!

దళితుడు మాట్లాడిన వేదిక..మైల పడ్డదని నాడు బిజెపి వేదిక శుధీకరణ కార్యక్రమం

దళితులు నడిచిన రోడ్లు మైల పడ్డాయని నేడు బిఆర్ఎస్ రోడ్ల శుద్ధికరణ కార్యక్రమం..

మీరేపురం వెంకన్న మాదిగ .. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమ కారులు....



**లోకల్ గైడ్ న్యూస్ 10 కొందుర్గ్:** దొర ఫామ్ హౌస్ ముందు మాదిగలు డప్పులు కొట్టింద్రని మా పాదము తాకిన ఫామ్ హౌస్ రోడ్లు మైల పడ్డాయని. వరదరాజు పల్లి గ్రామం నుండి దొర ఫామ్ హౌస్ గడి వరకుదండోరా డప్పుల యాత్ర చేసినందుకు రోడ్లు మొత్తం మైలబడ్డాయని పార్టీ కార్యకర్తలతో పసుపు నీళ్లతో శుద్ధి చేయించిన కేసీఆర్. దొరకు మేమంతా మైల బద్దమా మా పాదము తాకిన రోడ్లను శుద్ధి చేయడం అంటరానితనానికి సూచనగా మేము భావిస్తున్నాం ..

రోడ్ల శుద్ధికరణ పై బగ్గుమన్న దళిత బిడ్డలు..

కెసిఆర్ దొర ఫామ్ హౌస్ ముట్టడికి హరిజనులు డప్పులతో వచ్చిన దళితుల పాదం మోపిన రోడ్లు మలినమైనయని పసుపు నీళ్లతో రోడ్లు శుద్ధి చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే ధోరణి వ్యవహరిస్తు అంటరానితనానికి ఆజ్యం పోస్తున్న కెసిఆర్ పైఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అని అన్నారు.. 80 ఏళ్ల భారత స్వతంత్రంలో అంటరాని కులాలపై ఇంకెంతకాలం ఈ వివక్ష మొన్న సుప్రీం కోర్టు జడ్జి పై బూటు విసరడం. నిన్న ఉత్తరాఖండ్ లోని ఒక ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే ఒక బహిరంగ సభ నుంచి ప్రసంగించారు మరుసటి రోజు కొందరు బిజెపి నాయకులు దళితుడైన కార్గే పాల్గొన్న సభా వేదికను పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. వేదిక శుద్ధికరణ కార్యక్రమం చేపట్టారు కార్గే ప్రసంగించిన వేదిక ప్రదేశాన్ని శుద్ధి చేయటం ఎంతవరకు సమంజసం నాడు బిజెపి నేడు బిఆర్ఎస్ పార్టీలు వేరైనా పట్టింపులు ఒక్కటే దళిత సమాజాన్ని అవమానించిన మిమ్ములను తెలంగాణ పొలిమేర దాటిచే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అని ఆయన మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు..

## గురువుల సేవలు సమాజానికి మార్గదర్శకం

25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు--2026

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఘనంగా 'గురు వందన'



**లోకల్ గైడ్ కడ్తాల్/ ఆమనగల్లు, సెప్టెంబర్ 10:** ఉపాధ్యాయులు సమాజానికి దిశానిర్దేశం చేసే మహోన్నత వ్యక్తులని లయన్ ఎస్. నరేందర్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాలలో 'గురు వందన' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు--2026 అందించి శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాస్ట్ మల్టీపుల్ చైర్‌పర్సన్ లయన్ ఎస్. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించేవారు మాత్రమే కాదని, విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తారని అన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు తీర్చిదిద్దిన విద్యార్థుల విజయాల ద్వారా ఆయన పేరు తరతరాలకు నిలిచిపోతుందని పేర్కొన్నారు.విద్యార్థులను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలిప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలు, క్రమశిక్షణారాహిత్యానికి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నరేందర్ రెడ్డి సూచించారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, మంచి నడవడి, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను అలవర్చాలని అన్నారు.ఉపాధ్యాయుల సేవలకు అభినందనలుగౌరవ అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు లయన్ పి. లక్ష్మారెడ్డి, ప్రాంతీయ అధ్యక్షులు లయన్ ప్రశాంత్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించి, విద్యారంగంలో వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. కడ్తాల్, ఆమనగల్ మండల విద్యాధికారులు నిర్మల, పాండు పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమ చైర్మన్ లయన్ సి. జంగయ్య, సహ చైర్మన్ లయన్ కె. గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్ జూలూరి లింగయ్య, లయన్ బండెల రామచంద్ర రెడ్డి, లయన్ జూలూరి రమేష్, లయన్ గుజ్జరి నర్సింహ, లయన్ కొండల్ రెడ్డి, లయన్ పాపిశెట్టి రాము, లయన్ వేణు పంతులు, లయన్ జల్కం రమేష్, లయన్ జహంగీర్, లయన్ పిప్పళ్ల వెంకటేష్ తదితర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు."గురువులను గౌరవించడం అంటే భవిష్యత్తును గౌరవించడం" అనే సందేశంతో నిర్వహించిన ఈ గురు వందన కార్యక్రమం ఉపాధ్యాయులు, లయన్స్ సభ్యులు, సభికుల ప్రశంసలు అందుకుంది. కార్యక్రమ వివరాలను పీఆర్వో పాషా తెలిపారు.

## కారేపల్లి చెరువు శిఖం భూమిపై కబ్జా ఆరోపణలు!

సర్వే నంబర్ 171లో నిర్మాణాలు, విద్యుత్ స్తంభాలు ఎలా వచ్చాయి.. సమగ్ర సర్వేకు గ్రామస్తుల డిమాండ్



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 10, లోకల్ గైడ్ న్యూస్ :** కారేపల్లి మండలంలోని సర్వే నంబర్ 171లో ఉన్న సుబ్బయ్యకుంట చెరువు శిఖం భూమి ఆక్రమణలకు గురవుతోందనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. చెరువు శిఖం భూమిని కొంతమంది ఆక్రమించి ప్లాట్ల తరహాలో మార్చేందుకు ప్రయత్నిస్తున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు కోరుతున్నారు.ముఖ్యంగా సర్వే నంబర్ 171లో చెరువు శిఖం పరిధిగా చెబుతున్న ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కావడం, విద్యుత్ మీటర్లు రావడం, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు పలు అనుమానాలకు తావిస్తున్నాయని గ్రామస్తులు అంటున్నారు. అసలు సర్వే నంబర్ 171 రెవెన్యూ రికార్డుల్లో ఏ విధంగా నమోదై ఉంది? చెరువు విస్తీర్ణం ఎంత? శిఖం హద్దులు ఎక్కడి వరకు ఉన్నాయి? ప్రస్తుతం ఎంత భూమి అందుబాటులో ఉంది? అనే వివరాలను అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

కరెంట్ స్తంభాలు.. నిర్మాణాలకు అనుమతులెలా

చెరువు శిఖం పరిధిలోనే నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు నిజమైతే వాటికి అనుమతులు ఎలా వచ్చాయనేది ప్రశ్నార్థకంగా మారింది. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్ల మంజూరు సమయంలో భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించారా? పంచాయతీ నుంచి నిర్మాణ అనుమతులు జారీ అయితే వాటికి ప్రాతిపదిక ఏమిటి? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్లాట్లుగా మార్చే యత్నమా

సుబ్బయ్యకుంట చెరువు శిఖం భూమిని కొంతమంది ప్లాట్ల మాదిరిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలపై రెవెన్యూ, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నిజానిజాలను తేల్చాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల సమన్వయంపై ప్రశ్నలు

ఒకవైపు చెరువు భూమి ఆక్రమణకు గురవుతోందనే ఆరోపణలు వస్తుండగా, మరోవైపు అదే ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు, మీటర్లు, నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ, విద్యుత్ శాఖలు తమ పరిధిలో ఏం పరిశీలించాయి? ఎవరి అనుమతులతో ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి? అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

171పై సమగ్ర సర్వే ఎప్పుడు?

ఉన్నతాధికారులు తక్షణమే సర్వే నంబర్ 171కు సంబంధించిన పాత, ప్రస్తుత రెవెన్యూ రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సుబ్బయ్యకుంట చెరువు పూర్తి విస్తీర్ణం, శిఖం హద్దులను అధికారికంగా నిర్ధారించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. శిఖం భూమిలో నిర్మాణాలు, విద్యుత్ కనెక్షన్లు లేదా ఇతర అనుమతులు ఉంటే వాటి చట్టబద్ధతను కూడా పరిశీలించాలని కోరుతున్నారు.చెరువు భూమి విషయంలో వస్తున్న ఆరోపణలపై అధికారులు స్పందించి సర్వే నంబర్ 171లో నిజంగా ఏం జరుగుతోంది? శిఖం భూమి ఎంత ఉంది? ఆక్రమణలు ఉన్నాయా? నిర్మాణాలకు అనుమతులు ఎలా వచ్చాయి? అనే అంశాలను స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

## జాతీయ రహదారిపై కిసాన్ మోర్చ రాస్తారోకో



**నారాయణపేట సెప్టెంబర్ 10 :** నారాయణపేట బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మక్తల్ మండలం జక్లేర్ సబ్ స్టేషన్ వద్ద నేషనల్ హైవే 167 రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు .రైతులకు 24 గంటల కరెంటు సప్లై చేయాలని నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని పంటలు వేసిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు .ఈ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి బలరాం రెడ్డి ఉపాధ్యక్షులు కర్ణ స్వామి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుబ్బల హనుమంతు, మండలాల మోర్చా అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:8.రాస్తారోకో చేస్తున్న కార్యకర్తలు

## జిల్లా ఉత్తమ ఫిసికల్ డైరెక్టర్ నర్సింలు కు ఘన సన్మానం



**నారాయణపేట సెప్టెంబర్ 10 :** నారాయణపేట మండలం జిల్లా జాజపూర్ పరిషత్ ఉన్నత పాఠశాల పి డి నర్సింలుకు జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపా ధ్యాయ అవార్డు పొందినం దుకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు పొందినందుకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు పీడీ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వల్ల మరింత బాధ్యత పెరిగి విద్యార్థులను జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో విద్యార్థులను తీసుకొని పోవడానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ భాను ప్రకాష్ మధుసూదన్ నర్సింలు ప్రతాప్ నరసింహ లక్ష్మణ్ రఘురాం రెడ్డి మరియు విజయ మంగళ శశిరేఖ శ్రీదేవి నిర్మల శిరీష సంగీత విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:9.నర్సింలు ను సన్మానించిన ఎచ్ ఎం

## కోట్లాది రూపాయలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

గంగారం సర్పంచి రేకుల జ్యోతి రఘు





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (లోకల్ గైడ్) :** ప్రతి ఏటా ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తోందని, మెరుగైన నాణ్యమైన విద్యను పిల్లలకు అందిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని గంగారం గ్రామ సర్పంచి రేకుల జ్యోతి రఘు కోరారు. గురువారం ఆమె ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో కలిసి పిల్లలకు ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి పిల్లలకు అల్పాహారం పెట్టించనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజల సొమ్ముతో నడుస్తున్నాయనే విషయాన్ని తల్లిదండ్రులు మరిచి పోకూడదన్నారు. భావితరాలకు ప్రైవేటు విద్య అంత మంచిది కాదని, అదిప్పుడు వ్యాపారమయమైందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన శాస్త్రీయమైన విద్యనుఅందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేకుల జ్యోతి రఘు, వార్డు సభ్యులు మిరియాల మల్లేష్, చిక్కుల వంశీ, గుడ్ల మమత సంపత్, ముసుగు అంజయ్య, ముస్కె కుమారస్వామి, ఆవుల సునీత తిరుపతి, కూస లతరాజు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, బండారి సరిత, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## చిరుమర్రి లో పోషణ మాసం కార్యక్రమం





**ముదిగొండ సెప్టెంబర్ 10: లోకల్ గైడ్ :** ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామపంచాయతీ పరిధి అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు సందర్భంగా పోషణ మాసం కార్యక్రమం సెప్టెంబర్ 9 తారీకు నుండి అక్టోబర్ 9వ తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పోషకాహార లోపం వల్ల పిల్లలు బరువు తగ్గుదల, పిల్లలు తీసుకునే ఆహార అలవాట్ల పద్ధతి వివరించడం జరిగింది. అదేవిధంగా పిల్లలు బరువు పెరగడానికి తీసుకోవాల్సిన పోషక ఆహార పదార్థాలు గురించి వివరించడం జరిగింది. పోషకాహార లోపం వల్ల పిల్లలు వ్యాధుల బారిన పడకుండా తల్లులు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా తాళ్లూరు పృద్వి కుమారుడు పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు డ్రాయింగ్ కిట్, పప్పు కుక్కర్ బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామినేని రాంబాబు, అంగన్వాడీ టీచర్స్ ఇనుప ఎలిశమ్మ, సంపటి సుజాత, ఆశ వర్కర్ ఇనుప కళ్యాణి,అంగన్వాడి ఆయా ఇనుప లక్ష్మి, తల్లులు, పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



**నారాయణపేట సెప్టెంబర్ 10 :** దళితులు ఇంటికి వచ్చారని పసుపు నీటితో ఇల్లు శుభ్రం చేయించడం సిగ్గుచేటనీ మాజీ ముఖ్యమంత్రి హోదాకు, ప్రతిపక్ష నాయకుడి స్థాయికి ఇది తగదనీ కేసీఆర్ వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలనీ నారాయణపేట్ జిల్లా తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.దళితులు తన నివాసానికి వచ్చారనే కారణంతో ఇంటి ని పసుపు నీటితో శుభ్రం చేయించారనే ఘటన తీవ్రంగా బాధాకరమని, ఇలాంటి చర్యలను సమాజం సహించదని అన్నారు.ఒకవైపు సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం గురించి మాట్లాడుతూనే మరోవైపు దళితులు ఇంటికి వచ్చారని ఇల్లు శుభ్రం చేయించడం అత్యంత అభ్యంతరకర మైన చర్య అని ఆయన విమర్శించారు. ఇలాంటి ఘటనలు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను అవమానించిన ఘటనను ప్రజలు ఇంకా మరచిపో కముందే, దళితులు తన నివాసానికి వచ్చారనే కారణంతో ఇంటిని శుభ్రం చేయించారనే విషయం వెలుగులోకి రావడం మరింత బాధాకరమని అన్నారు. కేసీఆర్ స్థాయికి ఇలాంటి చర్యలు ఏమాత్రం తగవని ఆయన పేర్కొన్నా రు. ప్రజలు ఇలాంటి ప్రవర్తనను మాజీ ముఖ్యమంత్రి నుంచి కోరుకోవడం లేదన్నారు.దళితులు సమాజంలో సమాన గౌరవం, సమాన హక్కులు కలిగిన పౌరులని, వారి పట్ల ఎలాంటి వివక్షకైనా తావు ఉండకూడదని అన్నారు. ఈ ఘటనపై కేసీఆర్ వెంటనే దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

ఫోటో రైట్ అప్ 10. టీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 10 లోకల్ గైడ్ :** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా ఐలమ్మ చూపిన ధైర్యం, పట్టుదల, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.అనంతరం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని చాటిచెప్పేలా కళాజాత బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రవితేజ, టీఎన్జీవో అధ్యక్షుడు నారాల వెంకట్ రెడ్డి, డీబీసీడీఓ నర్సయ్య, ఏబీసీడీఓ చక్రధర్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, సాప శివరాములు, రజక సంఘం నాయకులు రాజయ్య, శ్రీకాంత్, మహేష్, బీసీ నాయకులు బతిని నఫా భూషణ్, ఎల్లయ్య, ఎంబీసీ నాయకులు నాగరాజు, శ్రీనివాస్, విజయ్ కుమార్, అశ్వక్, శాంతయ్య, స్వామి, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## 8వ వార్డులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (లోకల్ గైడ్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ పాఠశాల యూనిఫాంలను, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలోని ఎంపీపీస్ పాఠశాల విద్యార్థులకు స్థానిక కౌన్సిలర్ చింతల రాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి మధ్యాహ్న భోజనం గురించి తెలుసుకోవడం జరిగింది. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణ సమైక్య సీఈవో స్వరూప సుల్తానాబాద్ టీ ల్ ఫ్ అధ్యక్షురాలు బండ మాధవి,ర్ పి లు చేపూరి రామ, ముంతాజ్, స్రవంతి బోగిరి విజయ్ కుమార్, పానాటి నరసయ్య , చింతల ధర్మయ్య, పర్వతం దేవా రాజు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బసవన్నలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 10 :** ఆదిలాబాద్: మాజీ మంత్రి జోగు రామన్న తన స్వగ్రామమైన దీపాయిగూడలో పొలాల పండగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు అండగా నిలిచే బసవన్నలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ.. రైతు జీవితంలో పశువులకు ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందని, వ్యవసాయంలో రైతుకు వెన్నుదన్నుగా నిలిచే బసవన్నలను మనస్ఫూర్తిగా గౌరవిస్తూ జరుపుకునే గొప్ప పండగే పొలాల పండగ అని అన్నారు. తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు పొలాల పండగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూర్వికుల సాంప్రదాయాలను అద్దం పట్టేలా నేటికీ పొలాల ఘనంగా జరుపుకుంటూ సంస్కృతిని చాటి చెప్పడం జరుగుతుంది అన్నారు..పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ పొలాల పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ,సర్పంచ్ నితిన్, బొల్లి గంగన్న, లోక కృష్ణారెడ్డి, దూర్ల సంతోష్, దేవార్థి శ్రీనివాస్, హనుమాన్లు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుద్ధి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పోలీసులకు కాంగ్రెస్ ఫిర్యాదు




**నారాయణపేట సెప్టెంబర్ 10 :** దళితులను అవమాన పరిచిన ,బి ఆర్ ఎస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండిస్తు ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ దగ్గర కాంగ్రెస్ నాయకులు , దళిత మిత్రులు డప్పు సప్పుడులతో నిరసన తెలిపిన స్థలాన్ని బి ఆర్ ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధీకరణ చేసిన ఘటనకు నిరసిస్తూ ఈ చర్యపై బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకో వాలని గురువారం మాగమూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్,యువజన కాంగ్రెస్,ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:11.ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

## గర్రెపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు కుందన్ కౌర్ కి కు డాక్టర్ రేట్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (లోకల్ గైడ్) :** గర్రెపల్లి మోడల్ స్కూల్ లో భౌతిక శాస్త్ర ఉపాద్యాయూరాలుగా పనిచేస్తున్న కుందన్ కౌర్ కు ఉస్మానియా విశ్వావిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో డాక్టరేటును ప్రధానం చేసింది.డాక్టరేటు వచ్చినందుకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.గోల్డీ బాల్బీర్ కౌర్ డా.కుందన్ కౌర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వై.కొండయ్య,జీ.మధుకర్ లతో పాటు ఉపాద్యాయిని,ఉపాద్యాయులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## నియోజకవర్గం అభివృద్ధి కోసం సి ఎం కలిసిన ఎమ్మె ల్యే డా చిట్టెం పర్ణికరెడ్డి



నారాయణపేట సెప్టెంబర్ 10:అసెంబ్లీ లో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి కలిసి అభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు.మరికల్ మండలానికి జూనియర్ కాలేజీ,నారాయణపేట పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న జూనియర్ కాలేజీ నూతన భవనం మంజూరు చేయాలని,నారాయణపేట పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం మంజూరు, ?నూతన ఎస్పీ కార్యాలయం భవనం మంజూరు,దామరగిద్ద సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షి యల్ స్కూల్ కు నూతన భవనం మంజూరు కోసం ప్రతిపాదించారు. ప్రతిపా దనలకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారన్నారు.

ఫోటో రైట్ అప్:12.సి ఎం ను కలిసిన ఎమ్మెల్యే చిట్టెం

## బాలాపూర్ యూపీహెచ్‌సీలో అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనిఖీ



**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ):** బాలాపూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి గురువారం సందర్శించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపీ సేవలు, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆమె సమీక్షించారు. ముఖ్యంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమం అమలును పరిశీలించిన అదనపు కలెక్టర్, అర్హులైన బాలికలందరికీ టీకా అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. బాలికలు, తల్లిదండ్రులకు హెచ్‌పీవీ టీకా ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ కిరణ్మయి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ స్వర్ణకుమారి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సత్యవతి, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ అక్రమ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూ రీ-సర్వేతో ప్రతి భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డులు..

**జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్**

**రైతుల సమక్షంలో పారదర్శకంగా హద్దుల నిర్ధారణ, అక్కడికక్కడే విస్తీర్ణం వివరాలు**

**మధిర నియోజకవర్గం లోని ఎర్రుపాలెం, మధిర మండలాలలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**మధిర, సెప్టెంబరు- 10 : లోకల్ గైడ్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వే ద్వారా రైతుల భూములపై ఉన్న వివాదాలు, విస్తీర్ణ వ్యత్యాసాలు, రికార్డులలోని లోపాలను పూర్తి పారదర్శకంగా భూసమస్యలు పరిష్కారం కావలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గం లో గురువారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మధిర మండలం తొండలగోపవరం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో పంటపొలాలలో గట్ల వెంబటి నడుచుకుంటూ వెళ్లి రైతుల సమక్షంలో నిర్వహిస్తున్న రీ సర్వే ను క్షుణంగా పరిశీలించారు, అలాగే ఎర్రుపాలెం మండలం తాటిగూడెం రెవిన్యూ పరిధిలోని రాజుపాలెం, వెంకటపురం గ్రామాలలో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియ పరిశీలించి రైతులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించి సర్వే పై వారి అభిప్రాయాలను తెలుసుకొని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో పలు రెవెన్యూ పరిధిలోని గ్రామాలలో భూ సర్వే కొనసాగుతుందని కలెక్టర్ వివరించారు. ప్రతి మనిషికి అధార్ లాగా అధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం తో చేస్తున్న భూ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి డిజిటల్ మ్యాప్ తో కూడిన భూధార్ కార్డు ఉంటుందని తెలిపారు. గ్రామంలో గతంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోవడం,



అన్లైన్ ప్రక్రియలో పేర్లు నమోదు కాకపోవడం, రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి భూమిపై ఉన్న విస్తీర్ణానికి తేడాలు ఉండడం వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి, అలాగే ఉన్న భూ విస్తీర్ణము కొంతమందికి తక్కువగా నమోదు కాగా, మరికొందరికి ఎక్కువగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయని, రీ-సర్వే ద్వారా అలాంటి అన్ని లోపాలను సరిచేస్తామని తెలిపారు.గ్రామంలోని ప్రతి రైతుకు ముందుగానే నోటీసులు జారీ చేసి, రైతుల సమక్షంలోనే వారి పొలాలను కొలుస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు స్వయంగా తమ భూమి హద్దులను చూపిస్తారని, ఇరువైపులా పక్కనే ఉన్న రైతులను కూడా పిలిచి పంచనామా నిర్వహించి హద్దులను నిర్ధారిస్తామని వివరించారు. భూ సర్వే కు నోటీసు ఇచ్చిన రైతులు వారి కుటుంబంలో భూ హక్కుదారులు, పట్టా పాస్ బుక్ లో భూమి ఉన్న వారు అందరూ తప్పకుండా సర్వే వచ్చి పూర్తి వివరాలు తెలియజేసి సర్వే కు సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే పూర్తయ్యాక ఎంత విస్తీర్ణం నమోదైందో రైతులకు అక్కడికక్కడే తెలియజేస్తామని చెప్పారు. రైతులకు సందేహం ఉన్న మరొక్కసారి, రైతులు విశ్వసించే వరకు పారదర్శకంగా భూ రీ సర్వే చేసి వారితో స్వయంగా ఉన్న భూమి విస్తీర్ణముకు సంతకం కూడా తీసుకుంటామని పేర్కొన్నారు.భూ రీ సర్వే మొత్తం ప్రక్రియ పూర్తిగా క్షేత్ర స్థాయిలో భూ హక్కుదారిని సమక్షంలో జరుగుతుందని, రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అపోహలకు గురికాకుండా అధికారులు అందించే సమాచారాన్ని నమ్మకంతో భూ రీ-సర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర భూ రికార్డులు సర్వే అధికారులకు అందజేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో భూమి వాస్తవ హద్దులను చూపించి సహకరించాలని కలెక్టర్ కోరారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సర్వే అనంతరం గ్రామాల్లో భూ వివరాలను ప్రకటించి, వివరాలను గ్రామ పంచాయతీ, తహసీల్దారు కార్యాలయాలలో నోటీస్ బోర్డులో ఉంచుతామని, ఏలాండి అభ్యంతరాలకు గడువు ఇస్తామని, అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన తర్వాత భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గి రైతులకు శాశ్వత భద్రత కలుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు.ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఎర్రుపాలెం సునీత ఎలిజబెత్, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, సర్వేయర్లు, రైతులు తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవకు గుర్తింపు.. నరహరి సుధాకర్ రెడ్డికి ఘన సన్మానం

విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర

యువతను సామాజిక సేవ వైపు నడిపించడంలో విశేష కృషి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న నరహరి సుధాకర్ రెడ్డిని హనుమకొండలోని బిర్లా ఓపెన్ మైండ్స్ సమావేశపు హాలులో ఘనంగా సన్మానించారు. సమాజ అభివృద్ధి, యువజన సంక్షేమం, ప్రజాసేవాకార్యక్రమాల్లో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ సన్మానం నిర్వహించారు. ఎన్. సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచే సామాజిక సేవ, యువజన సంక్షేమం, సమాజ అభివృద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న సమయంలోనే జాతీయ సేవా పథకం ( ఎన్ఎస్ఎస్) కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషించారు.రక్తదాన శిబిరాలు, పారిశుధ్య కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన చురుకైన భాగస్వామ్యం ఉంది. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అవసరమైన వారికి తనవంతు సహాయం అందించడం ద్వారా సేవా భావాన్ని చాటుకున్నారు.యువతలో సేవా స్ఫూర్తికి కృషినెహ్రూ యువకేంద్రం,వరంగల్ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ యువజన కార్యక్రమాల్లోనూ సుధాకర్ రెడ్డి చురుకుగా పాల్గొన్నారు. యువతను సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడంతో పాటు వారిలో నాయకత్వ లక్షణాలు, సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.యువత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని భావిస్తూ, వారిని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. యువతలోనిప్రతిభనుసమాజసంక్షేమానికివినియోగించేలా ప్రోత్సహించడం ఆయన సేవా ప్రస్థానంలో ముఖ్యమైన అంశంగా నిలిచింది.శాంతి సర్వీస్ సొసైటీ ద్వారా సేవలుసమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో సుధాకర్ రెడ్డి శాంతి సర్వీస్ సొసైటీని స్థాపించి, దాని ద్వారా అనేక సంక్షేమ, సేవా, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడం, ప్రజల్లోసామాజికచైతన్యంతీసుకురావడం, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం వంటి కార్యక్రమాలకు ఆయన ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.సుధాకర్ రెడ్డి సేవలు ఒక సంస్థకు లేదా ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాకుండాసమాజఅభివృద్ధి,యువజనసంక్షేమం,ప్రజాసేవ అనే విస్తృత దృక్పథంతో కొనసాగుతున్నాయని పలువురు పేర్కొన్నారు.పలు అవార్డులు, సన్మానాలు సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా వివిధ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవా సంస్థల నుంచి పలు అవార్డులు, ప్రశంసా పత్రాలు, సన్మానాలు అందుకున్నారు. సేవను కేవలం కార్యక్రమంగా కాకుండా జీవితంలో ఒక బాధ్యతగా భావిస్తూ నిరంతరంప్రజలకుఅందుబాటులో ఉంటూసేవలందిస్తున్నారనిపలువురుఅభినందించారు. హనుమకొండ బిర్లా ఓపెన్ మైండ్స్ సమావేశపు హాలులో జరిగిన సన్మాన కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి సేవా ప్రస్థానాన్ని పలువురు కొనియాడారు. సమాజం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న సేవా కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది యువత సేవా రంగంలోకి వచ్చే అవకాశం ఉంటుందని వారు అన్నారు.సామాజిక సేవను తన జీవిత ధ్యేయంగా కొనసాగిస్తున్న నరహరి సుధాకర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని కార్యక్రమానికి హాజరైన వారు ఆకాంక్షించారు..

## జాతీయ యువజన అవార్డు గ్రహీతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నరహరి సుధాకర్ రెడ్డి

**ప్రధాన కార్యదర్శిగా డా. నారా నాగేశ్వరరావు..**

**ఉపాధ్యక్షులుగా డా. సుధారాణి సహా ముగ్గురు**

**యువత కోసం సమగ్ర యువజన విధానం ప్రకటించాలి: నరహరి సుధాకర్ రెడ్డి**



**హైదరాబాద్ సెప్టెంబర్ 10 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర జాతీయ యువజన అవార్డు గ్రహీతల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హనుమకొండలోని బిర్లా ఓపెన్ మైండ్స్ సమావేశపు హాల్‌లో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన నరహరి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్‌కు చెందిన డా. నారా నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సామాజిక సేవా రంగాల్లో విశేష కృషి చేసిన యువతను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి ఏటాజాతీయయువజనపురస్కారాలను అందజేస్తోంది. 1985 నుంచి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం నుంచి 34 మంది యువత ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ యువజన పురస్కారాన్ని అందుకున్నారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతల అసోసియేషన్‌కు ప్రతి సంవత్సరం సీనియార్టీ ప్రాతిపదికన అధ్యక్షుడు, కార్యదర్శినిఎంపికచేసుకునేసంప్రదాయంకొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈసారి హనుమకొండలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఏకగ్రీవంగా నరహరి సుధాకర్ రెడ్డి ఎన్నికఎన్నికల కార్యక్రమానికి జాతీయ యువజన అవార్డు గ్రహీతల సీనియర్ సభ్యుడు మండల పరశురాములు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. రాష్ట్రంలోని జాతీయ యువజన అవార్డు గ్రహీతలందరూ కలిసి నరహరి సుధాకర్ రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ఈ పదవిలో ఒక సంవత్సరం పాటు కొనసాగనున్నారు. నరహరి సుధాకర్ రెడ్డి గతంలో నెహ్రూ యువ కేంద్రం, యువజన సర్వీసుల శాఖల ద్వారా యువత సంక్షేమం కోసం కృషి చేశారు. శాంతి సర్వీస్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, నాబార్డ్ సహకారంతో రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రస్తుతం లయన్స్ క్లబ్ 320ఖీ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. యువజన సంక్షేమం, సామాజిక సేవ, రైతుల అభ్యున్నతి వంటి విభిన్న రంగాల్లో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన అవార్డు గ్రహీతలు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంసంఘం నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్‌కు చెందిన డా. నారా నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కరీంనగర్ జిల్లాకు చెందిన రెండ్ల కలింగ శేఖర్, హైదరాబాద్‌కు చెందిన డా. కందే రావు సుధారాణి, ఖమ్మం జిల్లాకు చెందిన బండారు లక్ష్మణ్ ఎంపికయ్యారు.సహాయ కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన ఏ. కిరణ్ కుమార్, కోశాధికారిగా వరంగల్ జిల్లాకు చెందిన డా. ఆకులపల్లి మధు, మీడియా ఇన్‌ఛార్జిగా కరీంనగర్ జిల్లాకు చెందిన అల్వాల విష్ణు ఎంపికయ్యారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సిద్దిపేట జిల్లాకు చెందిన డా. దేశ బోయిన నరసింహులు, మంచిర్యాల జిల్లాకు చెందిన తగరపు సత్యం, నల్గొండ జిల్లాకు చెందిన గంజి రాజేందర్ ఎన్నికయ్యారు.సమగ్ర యువజన విధానం ప్రకటించాలి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని (యూత్ పాలసీ ) ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలయువతనుఅభివృద్ధికార్యక్రమాల్లోభాగస్వామ్యం చేసేలా యువజన విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.యువతలో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి వారికి స్వయం ఉపాధి, విద్య, క్రీడలు, సామాజిక సేవ తదితర రంగాల్లో మెరుగైన అవకాశాలు కల్పించాలని సూచించారు. యువతను దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు.జాతీయ యువజన అవార్డు గ్రహీతల సంఘం ఇకపై తెలంగాణలో యువత సంక్షేమం, యువత సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుకైన పాత్ర పోషిస్తుందని నరహరి సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలను యువతకు చేరువ చేయడంతో పాటు, యువతలో నాయకత్వ లక్షణాలు, సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం సమావేశం సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు నరహరి సుధాకర్ రెడ్డి జాతీయ యువజన అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా యువత సంక్షేమం, సమాజ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మేరా యువ భారత్ డిపార్ట్‌మెంట్ జిల్లా సమన్వయకర్త భూక్య సంజీవ్ నాయక్తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలువురు జాతీయ యువజన అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. యువత అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో యువత భాగస్వామ్యం, యువతకు ఉపాధి అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.నూతన కమిటీఆధ్వర్యంలోతెలంగాణలోని జాతీయ యువజన అవార్డు గ్రహీతలను మరింత సమన్వయం చేస్తూ యువతకు దిశానిర్దేశం చేసే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## మట్టి గణపతిని పూజిద్దాం

### -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ “మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం” అనే సందేశంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వినియోగాన్ని తగ్గించి, మట్టితో తయారు చేసిన గణనాథులను పూజించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించవచ్చని కలెక్టర్ తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### తెలంగాణ వీర వనిత స్ఫూర్తి చిరస్మరణీయం:చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య




**శంకర్ పల్లి, ( లోకల్ గైడ్ ):** భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆమె వర్ధంతి సందర్భంగా గురువారం శంకర్ పల్లి పట్టణంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట పటిమ తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో శంకరపల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ , డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాలరెడ్డి ,మునిసిపల్ వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, మండల మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి,చంద్రమౌళి , మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రమోహన్, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యకులు బొల్లారం ప్రశాంత్ రెడ్డి,మోకీల సర్పంచ్ శేకర్,కౌన్సిలర్లు ఆనంద్,సంధ్య రాణి అశోక్,గిరిజ శేకర్,లలిత మోహన్ రెడ్డి, ఉషాకిరణ్ విజయ్,ప్రశాంత్,అఖిల యాదిరెడ్డి,గణేష్,ఫైముదా బేగం సమ్మి,అశోక్ పట్టణ కాంగ్రెస్ ,కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు

## కారేపల్లి పీహెచ్‌సీకి సిరంజీల వితరణ

### 15 బాక్సులు అందజేసిన కెమిస్ట్ అసోసియేషన్



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 10, లోకల్ గైడ్ న్యూస్ :** మండల కేంద్రమైన కారేపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మండల మెడికల్ షాపుల యజమానుల సంఘం ఆధ్వర్యంలో 15 బాక్సుల సిరంజీలను గురువారం వితరణ చేశారు. మండల వైద్యాధికారి గుగులోత్ సురేష్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీలో రోగులకు నిత్యం వైద్య సేవలు అందించే సమయంలో సిరంజీల కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, వైద్యాధికారి సూచన మేరకు కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులు స్పందించి సిరంజీలను అందజేశారు. మండల కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి రంగనాథ్, ఉపాధ్యక్షులు అనంతారపు వెంకటాచారి, గౌరవ సలహాదారు సూర్యదేవర వెంకటేశ్వరరావు, సభ్యులు డాక్టర్ పోలగాని శ్రీనివాసరావు, వెంకట్‌తో పాటు మండలంలోని మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు. అడిగిన వెంటనే పీహెచ్‌సీకి సిరంజీలను అందజేసిన కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులకు వైద్యాధికారి గుగులోత్ సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రూ.1.55 కోట్లతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

### అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**శంకర్‌పల్లి, ( లోకల్ గైడ్ ):** మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం రూ.1 కోటి 55 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. 2వ వార్డు: రూ.70 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన.6వ వార్డు: రూ.66 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన. పాత పోలీస్ స్టేషన్ పక్కన: రూ.19 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు.

## సిఎంసీ కమిషనర్‌కు విత్తన గణేష్ విగ్రహం అందజేసిన చిర్ర రవీందర్ యాదవ్

### పర్యావరణ పరిరక్షణకు విత్తన గణేష్ ప్రోత్సాహం




**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా. జి. సృజనను తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు చిర్ర రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి విత్తన గణేష్ విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా గణేష్ ఉత్సవాల్లో మట్టి, విత్తనాలతో రూపొందించిన విగ్రహాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విగ్రహాల నిమజ్జనం అనంతరం విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదిగే విధంగా రూపొందించే విత్తన గణేష్ పర్యావరణ హితమైన సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని చిర్ర రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నేతలు మిద్దెల మల్లారెడ్డి, గంగారాం, సంగారెడ్డి ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ యజమాని లింగాల కేదారి ఆయన భార్య ప్రమాదంలో ఇద్దరు మృతి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ **(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ అదాలత్ జంక్షన్‌లోని లింగాల కేదారి హోటల్‌లో చోటుచేసుకున్న భారీ అగ్ని ప్రమాదం ఓరుగల్లు ప్రజలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. హోటల్ యజమాని లింగాల కేదారి, ఆయన భార్య ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా కేదారి మృతి చెందారు. ఆయన భార్య తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందింది. అయితే ఈ ఘటనతో ఓరుగల్లు ప్రజలకు కేవలం ఓ హోటల్ యజమాని మృతి చెందిన విషాదమే కాదు....ఎన్నో ఏళ్లుగా ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టిన ఓ ఆపన్నహస్తం దూరమైన బాధ మిగిలింది. ఉద్యమకారులకు అండగా..తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న రోజుల్లో అదాలత్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్దకు వచ్చే విద్యార్థులు, ఉద్యమకారులకు లింగాల కేదారి దంపతులు తమ హోటల్ ద్వారా ఉచితంగా టీ, టిఫిన్, భోజనాలు అందించేవారు. ఉద్యమకారుల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి ఆహారం అందించడాన్ని సేవగా భావించారు. లాభార్జన కంటే మానవీయతకే పెద్దపీట వేస్తూ హోటల్‌ను నిర్వహించారు. ఉద్యమ సమయంలో కేదారి అందించిన సేవలు ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఉద్యమకారులకు ఆహారం అందించిన ఆయన.. అనంతరం కూడా అదే సేవా దృక్పథాన్ని కొనసాగించారు. భార్యాభర్తలిద్దరూ హోటల్‌లో స్వయంగా పనిచేస్తూ సామాజిక సేవకు తమ జీవితాలను అంకితం చేశారు. ఆహారాన్ని వృథా చేయొద్దనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ కేదారి ప్రత్యేకంగా కృషి చేశారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ఎంత ముఖ్యమో.. అందుబాటులో ఉన్న ఆహారాన్ని వృథా చేయకుండా



చూడటం కూడా అంతే ముఖ్యమని ప్రజలకు అవగాహన కల్పించారు. ‘ఫుడ్ వేస్ట్ చేయొద్దు’ అనే నినాదాన్ని వరంగల్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. హోటల్‌ను కేవలం వ్యాపార కేంద్రంగా కాకుండా.. నలుగురికి ఉపయోగపడే వేదికగా తీర్చిదిద్దారు. ఆకలితో వచ్చిన వారికి ఆహారం పెట్టడం, అవసరమైన వారికి చేయూతనివ్వడం ద్వారా కేదారి దంపతులు తమకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అందుకే వారి హోటల్ గురించి తెలిసిన ప్రతి ఒక్కరూ కేదారిని ఓ హోటల్ యజమానిగా కాకుండా.. సేవామూర్తిగా గుర్తు చేసుకుంటున్నారు.

మోదీతో ముచ్చటించే స్థాయికి గుర్తింపు

కేదారి సేవా కార్యక్రమాలకు జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ‘మన్‌కీ బాత్’ కార్యక్రమంలో భాగంగా సుమారు రెండేళ్ల క్రితం కేదారితో మాట్లాడారు. సాధారణ హోటల్‌ను నిర్వహిస్తూ సామాజిక సేవకు ప్రాధాన్యం ఇచ్చిన కేదారి..ప్రధానమంత్రితో మాట్లాడే స్థాయిలో గుర్తింపు పొందడం ఆయన సేవా ప్రస్థానానికి నిదర్శనంగా నిలిచింది. తనకు లభించిన గుర్తింపును వ్యక్తిగత ప్రచారం కోసం కాకుండా..మరింత మందికి సేవ చేయడానికి ఉపయోగించుకున్నారనే అభిప్రాయం ఆయనను దగ్గరగా చూసిన వారిలో ఉంది.సంపాదన కంటే సంతృప్తికే విలువనిచ్చిన కేదారి దంపతులు.. తమ జీవితాన్ని సమాజంతో మమేకం చేసుకున్నారు.మోదీతో ముచ్చటించే స్థాయికి గుర్తింపు,కేదారి సేవా కార్యక్రమాలకు జాతీయ స్థాయిలోనూ గుర్తింపు లభించింది. సంపాదన కంటే సంతృప్తికే విలువనిచ్చిన కేదారి దంపతులు..తమ జీవితాన్ని సమాజంతో మమేకం చేసుకున్నారు.

అగ్నికి ఆహుతైన సేవా జీవితం

ఎంతోమంది ఆకలి తీర్చిన చేతులు.. చివరకు అగ్ని ప్రమాదంలో ఆగిపోవడం కేదారి సేవలను గుర్తు చేసుకుంటున్న వారిని కలచివేస్తోంది. ఉద్యమకారులకు ఉచితంగా ఆహారం అందించిన రోజులు, ఆహారం వృథా చేయొద్దంటూ చేసిన ప్రచారం, అవసరమైన వారికి అందించిన చేయూతను గుర్తుచేసుకుంటూ పలువురు కన్నీటి పర్యంతమవుతున్నారు. కేదారి దంపతుల మృతి పట్ల ఓరుగల్లు ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. తన జీవితాన్ని సంపాదన కోసం కాకుండా.. సమాజానికి ఉపయోగపడేలా మలుచుకున్న కేదారి భౌతికంగా దూరమైనా, ఆయన చేసిన సేవలు మాత్రం హనుమకొండ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి..

## నేటి తరానికి వీరనారి చాకలి ఐలమ్మ ఆదర్శం.

రైతు సలహా నూతన కమిటీ ఎంపిక..

స్వర్ణోత్సవ వేడుకలకు రావాలనీ

చిన్న జీయర్ స్వామిని కోరిన ఎమ్మెల్యే ...

**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 10:** వీర తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు వీరనారి చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శ మని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె సేవలను ఎమ్మెల్యే మేఘారెడ్డి స్మరించుకున్నారు. అన్యాయాన్ని, దొరల పెత్తనాన్ని ధైర్యంగా ఎదిరించి, పేదలు, బడుగు , బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మకు ఆయన హృదయ పూర్వక నివాళులు అర్పించారు.



రైతు సలహా నూతన కమిటీ ఎంపిక ....

ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తో30 మంది రైతు సలహ కమిటీకి గాను 10 మంది వనపర్తి చెందిన నాయకులకు స్థానం కల్పించారు. రైతుల సమస్యలు, సూచనలు, అవసరాలను నేరుగా జిల్లా స్థాయిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఏ టీ ఎంఎ ఆధ్వర్యంలో జిల్లా రైతుల సలహా కమిటీ ( డీ ఎఫ్ ఏసీ) ఏర్పాటు చేశారు.ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చైర్మన్‌గా ఉంటారు. పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామ మాజీ



సర్పంచ్ విట్ట సూర్యచంద్రారెడ్డి రైతు కమిటీకి వైస్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. రైతు సలహ కమిటీ సభ్యులుగా పెద్ద మందడి ఇటిక్యాల ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఘనపురం కార్పునొల్ల ప్రభాకర్ రెడ్డి, ఖిలఘనపురం రాగనమోని మల్లేష్ , వనపర్తి కొతకాపు చంద్రశేఖర్ రెడ్డి , కొత్తసమర సింహారెడ్డి , పెబ్బేరు పుల్లూరు నీలవ్ రెడ్డి , గోపాల్ పేట వడ్డెమాన్ నాగన్న, గంట వెంకట్ రెడ్డి , ఏదుల కటమోని రమేష్ లను కమిటీ సభ్యులుగా నియమించారు. రైతుల సమస్యలు, పంటల సాగు, మార్కెటింగ్, వ్యవసాయ పథకాలు తదితర అంశాలపై రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి చేరవేయడంలో ఈ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

స్వర్ణోత్సవ వేడుకలకు రావాలని చిన్న జీయర్ స్వామిని కోరిన ఆలయ ధర్మ కర్త, ఎమ్మెల్యే ...



వనపర్తి శ్రీ వేంకటేశ్వర స్వామి అర్ధ శతాబ్దపు ఆధ్యాత్మిక స్వర్ణోత్సవ వైభవ వేడుకలకు చిన్న జీయర్ స్వామి రావాలని ఆలయ ధర్మకర్త రఘునాథచార్యులు, శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు. వచ్చే ఏడాది మార్చి 10, 11, 12 తేదీల్లో జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుకలు జరగనున్నాయి. వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవ మహోత్సవాలకు చిన్న జీయర్ స్వామివారు హాజరుకానున్నారుని వారు చెప్పారు. అందుకు జీయర్ స్వామి సానుకూలంగా స్పందించారని వారు చెప్పారు. 5 దశాబ్దాల ఆలయ ఆధ్యాత్మిక ప్రస్థానానికి గుర్తుగా జరిగే స్వర్ణోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తున్నట్లు చేస్తోంది. జీయర్ స్వామి ఆహ్వానానికి ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా సతీమణి శారదా రెడ్డి, కుమారుడు నవనీత్ రెడ్డి లతో వెళ్లి కలిశారు. వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఎస్ ఎల్ ఎన్ రమేష్, తిరుమల మహేష్, వికాస తరంగిణి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

తక్కువ వర్షపాతం నేపథ్యంలో ప్రత్యామ్నాయ నీటి వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

చెరువుల్లో ముందస్తుగా నిమజ్జన పాండ్లు ఏర్పాటు చేయాలి

మండపాలకు ఉచిత విద్యుత్తు.

పారిశుద్ధ్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

తక్కువ ఎత్తు, అలాగే మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్10(లోకల్ గైడ్ న్యూస్) :** వినాయక చవితి, నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. హన్మకొండ పట్టణం లో గణపతి నవరాత్రుల, నిమజ్జనం ఏర్పాట్ల మీద సంబంధిత అధికారులతో కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలో శాసనసభ్యులు, కలెక్టర్ రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తక్కువ వర్షపాతం కారణంగా ఈసారి నగరంలోని చెరువులు, నీటి వనరుల్లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో...నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన ఏర్పాట్లు, నీటి వసతి, పారిశుద్ధ్యం, విద్యుత్తు, ట్రాఫిక్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలపై చర్చించారు.ఈ ఏడాది గతంతో పోలిస్తే వర్షపాతం తక్కువగా నమోదైనందున నిమజ్జన కార్యక్రమంపై ముందుగానే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. సమయం తక్కువగా ఉన్నప్పటికీ అధికారులు వేగంగా స్పందించి నిమజ్జనానికి అనువైన చెరువులు, నీటి వనరులను గుర్తించాలని సూచించారు.నీటి మట్టం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా నిమజ్జనానికి అనువుగా నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేపట్టాలని, అవసరమైన చోట్ల నిమజ్జన పాండ్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. భారీ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా క్రేన్లు, ఇతర అవసరమైన పరికరాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.బంధం చెరువులో గుర్రపు డెక్క, పూడికతీత పనులను అధికారులు మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే నాయిని ఆదేశించారు. నిమజ్జనానికి ముందు చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన మౌలిక వసతులను సిద్ధం చేయాలని సూచించారు.చెరువుల పునరుద్ధరణ పనులను కేవలం వినాయక నిమజ్జనానికే పరిమితం చేయకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. రానున్న బతుకమ్మ వేడుకలను కూడా దృష్టిలో పెట్టుకుని చెరువుల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, నీటి లభ్యత వంటి అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.నగరంలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాయిని సూచించారు. మండపాల వద్ద విద్యుత్తు కనెక్షన్లు, వైరింగ్ తదితర అంశాలను సంబంధిత అధికారులు ముందుగానే పరిశీలించాలని, ఎలాంటి విద్యుత్తు



ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ ఏడాది నగరంలో గతం కంటే ఎక్కువ సంఖ్యలో వినాయక మండపాలు ఏర్పాటు అయ్యే అవకాశం ఉన్నందున, వాటి వివరాలను ముందుగానే సేకరించి సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు.వినాయక మండపాల పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. చెత్త తొలగింపు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మండపాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.వినాయక మండపాల సమీపంలో ఆలయం, పాఠశాల, చర్చి, మసీదు వంటి మతపరమైన, విద్యాసంస్థలు ఉంటే నిర్వాహకులకు ముందుగానే అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు.శబ్ద వ్యవస్థ వినియోగంలో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలగకుండా వేడుకలు నిర్వహించేలా నిర్వాహకులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అన్ని వర్గాల సహకారంతో వినాయక వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చూడటం అధికారుల బాధ్యత అని నాయిని పేర్కొన్నారు.వినాయక చవితి నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీస్, ట్రాఫిక్, జీడబ్ల్యూఎంసీ, విద్యుత్తు, ఆరోగ్య, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నాయిని సూచించారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందుగానే రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని, నిమజ్జన మార్గాల్లో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి సంవత్సరం పండుగలు, నిమజ్జన కార్యక్రమాల సమయంలో చివరి నిమిషంలో ఏర్పాట్లు చేయకుండా ముందుగానే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఎమ్మెల్యే నాయిని అధికారులకు హితవు పలికారు.గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయక చవితి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, అవసరమైన వనరులను ముందుగానే సమకూర్చుకోవాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాల ప్రతిష్టాపన కి ముందుకు రావాలని అలాగే ఈసారి ఉన్న నీటి సమస్య ను దృష్టిలో ఉంచుకొని... నిమజ్జనం సమయం లో ఇబ్బందులు తలేత్తకుండా తక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు నిమజ్జనం రోజు ఎలాంటి సమస్య రాకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయము గా తమ విధులను నిర్వర్తించాలన్నారు ఎన్ పి డి సి ఎల్ అధికారులు అన్నీ మండపల వద్ద ఎప్పటికప్పుడు తనిఖీ లు చేయాలన్నారు ఎక్కువ రద్దీ ఉన్న చెరువు దగ్గర నిమజ్జనం రోజు...పక్కాగా బారికేడ్ నిర్మాణం చేయాలన్నారు ఫిషరీస్ వారు డ్రెస్ కోడ్ ఉండేలా చూసుకోవాలని..... వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు నిమజ్జనం జరిగే చోట మెడికల్ టీమ్స్ ని ఏర్పాటు చేయాలన్నారు..అలాగే ఎక్సైజ్ అధికారులు నిమజ్జనం రోజు వైన్స్ షాప్స్ క్లోజ్ చేపించాలన్నారు ఫైర్ శాఖ వారు అప్రమత్తం గా ఉండాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ వి శ్రీనివాస్ రావు, జి డబ్ల్యు ఎం సి, టౌన్‌ప్లానింగ్, పోలీస్, విద్యుత్తు, ఆరోగ్య, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# రైతుల సమక్షంలోనే భూ హద్దులు, కోఆర్డినేట్లు నమోదు చేయాలి

**రీ-సర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ కె. హైమావతి**





సిద్దిపేట, సెప్టెంబర్ 10(లోకల్ గైడ్): భూముల రీ-సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సర్వే అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే భూ హద్దులు, కోఆర్డినేట్లను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. చిన్నకోడూర్ మండలం చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన భూ భారతి--భూ సర్వే, రీ-సర్వే అవగాహన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో 1935లో భూముల సర్వే జరిగిందని, ప్రస్తుతం 2026లో తిరిగి భూ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణంగా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి భూ సర్వే నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రీ-సర్వే కోసం ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రోవర్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, వీటి ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో భూములను కొలిచి హద్దులను నిర్ధారించనున్నట్లు తెలిపారు. భూముల కొనుగోలు, విక్రయాల కారణంగా సర్వే నంబర్లలో సబ్ నంబర్లు మారడం, పట్టాదారు ఒకరు కాగా కబ్జాలో మరొకరు ఉండటం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి భూ సమస్యలకు రీ-సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులు, ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. రీ-సర్వే చేపట్టే ముందు రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి, ప్రతి భూమి హద్దులు, కోఆర్డినేట్లను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన మ్యాప్‌ను ఖచ్చితమైన కోఆర్డినేట్లతో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ-సర్వే ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అధికారి సుదర్శన్, సర్పంచ్ గాలిపల్లి అనిల్, తహసీల్దార్ సలీం, సర్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌పీవోలకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వాలి

**- భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ (తెలంగాణ) రాష్ట్ర చైర్మన్ పెరుక. కుమారస్వామి**

**- కేంద్ర ఆర్థిక, పెట్రోలియం మంత్రిత్వ శాఖలకు భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ విజ్ఞప్తి**



సిద్దిపేట, సెప్టెంబర్10(లోకల్ గైడ్):తెలంగాణ తెలంగాణలో రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి పనిచేస్తున్న ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), అగ్రి ఆధారిత సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని భారత్ కిసాన్ వెల్ఫేర్ ఫౌండేషన్ (తెలంగాణ) రాష్ట్ర చైర్మన్ పెరుక కుమారస్వామి కోరారు. ఎఫ్‌పీవోలకు సులభమైన నిబంధనలతో బ్యాంకు రుణాలు, తక్కువ వడ్డీతో ప్రత్యేక క్రెడిట్ సదుపాయాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ ఫౌండేషన్ ప్రస్తుతం తెలంగాణలో 20 ఎఫ్‌పీవోలతో కలిసి పనిచేస్తోందని, సుమారు 10 వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు. రైతుల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, వ్యవసాయ ఇన్‌పుట్స్, ప్రాసెసింగ్, నిల్వ, రవాణా, మార్కెటింగ్ వంటి రంగాల్లో ఎఫ్‌పీవోలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఎఫ్‌పీవోలను ప్రియారిటీ సెక్టర్ ల్యాండింగ్ (గూూూ) పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఈ అంశాలపై కేంద్ర ఖజానా సెక్రటరీ సంజయ్ లోహియా (ఞూూూ), పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మను కలిసి విజ్ఞప్తి చేసినట్లు కుమారస్వామి తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో ప్రతిపాదిత ఈ వీ చార్జింగ్ ప్రాజెక్టుల్లో అర్హత కలిగిన ఎఫ్‌పీవోలు, అగ్రి సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎఫ్‌పీవోలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తే రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని పెరుక కుమారస్వామి పేర్కొన్నారు.

# భద్రతపై అవగాహన.. చట్టాలపై చైతన్యం.

**- షీ టీమ్స్, టి సేఫ్ యాప్, 112, 1930పై విద్యార్థులకు అవగాహన**

**- షీ టీమ్ ఇన్‌చార్జ్ ఏఎస్ఐ నారాయణ**




**లోకల్ గైడ్/పెద్దేముల్:** మహిళలు, బాలికల భద్రతతో పాటు విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీమ్ ఇన్‌చార్జ్ ఏఎస్ఐ నారాయణ సూచించారు. గురువారం పెద్దేముల్ మండలం ఘాజీపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు భద్రత, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు, షీ టీమ్స్ ప్రాధాన్యత, ట్‌సేఫ్ యాప్, అత్యవసర సమయంలో 112 నంబర్‌ను వినియోగించుకోవడం, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయడం గురించి వివరించారు. అలాగే పోక్సో చట్టం, యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ చట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసుల సహాయం పొందాలని ఏఎస్ఐ నారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయా సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

పి ఆర్ టి యు



**నారాయణపేట సెప్టెంబర్ 10:** ప్రభుత్వము ఇప్ప టికైనా ఉద్యోగుల, ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారా నికి కాలయాపన చేయరా దనీ టిఎస్ పి ఆర్ టి యు నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువా రంమరికల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలబాలుర, బాలికల, ఉర్దూమీడియం, కన్మనూర్, పెద్దచింత కుంట, తీలేరు, మరికల్ పాఠశాలలో మండల అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముస్తఫా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా పాల్గొన్న జిల్లా అధ్యక్షులువై. జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి మాట్లాడు తూ సమస్య ల పరిష్కారం కోసం జేఏసీ పిలుపు నిచ్చిన ప్రభుత్వం మీద నమ్మకం తో నిన్న జరిపిన చర్చలు కారణం గా వాయి ద వేయడం జరిగిందన్నా రు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఇచ్చిన మాట కు కట్టుబడి వారం రోజుల లోగా పిఆర్సి రిపోర్టు తెచ్చు కొని దానిని 51 శాతం ఫిట్మెంట్తో అమలు చేయాల ని, పెండింగ్లో ఉన్న డీఏ లను విడుదల చేయాలని, సిపి ఎస్ విధానాన్ని రద్దు చేయా లని, హెల్త్ కార్డులు సక్రమం గా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఉద్యోగ ఉపాధ్యాయులు రాష్ట్ర నాయకులు ఇచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవం తం చేస్తున్నారని అందుకు అభినందనలు తెలుపుతూ 18వ తేదీలోగా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే మరల ఉద్యమం కొనసాగు తుందని అన్నారు ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు యు రవికుమార్ పి ఆర్టీయు సభ్యులు రవీందర్ రెడ్డి మధుసూదన్ రామ్ రెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి గోవర్ధన్ గౌడ్ అమ్రేష్ విజయకృష్ణ పద్మ రాంరెడ్డి శ్రీనివాస్ మమ్మద్ కాజా అంజయ్య వెంకట్ రెడ్డి పవన్ ఆయా పాఠశా లల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:13. సమావేశంలో మాట్లాడుతున్న జనార్ధన్ రెడ్డి

# మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి**

**ప్రకృతి వనరులను కాపాడుకుందాం**

**ఆధ్యాత్మిక మార్గం లో నవరాత్రులు**

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 (లోకల్ గైడ్ న్యూస్)** : పోటీ లు వద్దు, పర్యావరణ హితమైన వినాయక చవితిని జరుపుకోవాలి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి ఈ వినాయక చవితికి మట్టి గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించాలని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణేశ్ విగ్రహాలను గురువారం కుడా కార్యాలయంలో హన్మకొండ జిల్లా కలెక్టర్, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి అధికారులు, సిబ్బందికి కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ... వినాయక చవితి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పండుగను జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా మన సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు చెరువులు, కుంటలు, జలవనరులను కాలుష్యం నుంచి రక్షించవచ్చన్నారు రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, జలచరాలు, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. అందువల్ల సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణేశ్ విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. భక్తితో గణపతిని ఆరాధిద్దామని. బాధ్యతతో ప్రకృతిని కాపాడుదామని. మన వినాయకుడు మట్టితో వస్తే.. మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి మిగులుతుందని సుధారాణి పేర్కొన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి కాలనీ, ప్రతి గణేష్ మండపం మట్టి గణపతులనే ప్రోత్సహించి పర్యావరణహితమైన వినాయక చవితి నిర్వహణకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుండా ప్రజలందరూ ఈ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... రకరకాల రంగులతో, రసాయనాలతో తయారు చేసే వినాయకులకు పూజ చేసి చెరువులను అలాగే పర్యావరణ కాలుష్యం చేయకుండా మట్టి వినాయకులనే అందులో నీటి ఎద్దడి వల్ల తక్కువ ఎత్తు ఉన్న వినాయకులనే ప్రతిష్ఠించాలన్నారు ఒకప్పుడు వినాయకుణ్ణి తయారు చేయడానికి.. చెరువు మట్టి వాడి మళ్ళీ.. అందులోనే నిమజ్జనం చేసేవారాని కలెక్టర్ తెలిపారు. మళ్ళీ అలాంటి రోజులు రావాలని పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలుసుకోవాలన్నారు. ప్రకృతి ని మనం కాపాడుకోవలిసిన అవసరం ఉందన్నారు. వివిధ కాలనీలో ఏర్పాటు చేసే మండపాల వద్ద ...ఎంత తక్కువ వీలు అయితే అంతా తక్కువ ఎత్తు విగ్రహాలను పెట్టి పూజించుకోవాలన్నారు. పోటీ లకు పోకుండా ఆధ్యాత్మిక మార్గంలో.. ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సామ్యా నాయక్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీంరావు, పీసీబీ ఈఈ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు, తుది జాబితా గడువు పెంపు

**నో మ్యాపింగ్, అనామలీస్ జాబితాలో ఉండి నోటీసులు**

**అందుకున్న ఓటర్లు ఈసీ సూచించిన ధ్రువపత్రాలు సమర్పించాలి**

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్)** : హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసుల జారీ, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ, గడువు పెంపు అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం. ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలోని ఓటర్లు నోటీసుల్లో సూచించిన తేదీల్లో తమ ధ్రువపత్రాలను సమర్పించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నో మ్యాపింగ్, అనామలీస్ జాబితాలోని ఓటర్లకు నోటీసుల జారీ, విచారణ కేంద్రాలలో స్వీకరిస్తున్న ధ్రువపత్రాలు, నోటీసులు, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు గడువు పెంపుపై అదనపు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించి వాటి వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉండి నోటీసులు అందుకున్న ఓటర్ల నుండి ధ్రువ పత్రాలను స్వీకరించేందుకు విచారణ కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విచారణ కేంద్రాల ద్వారా మ్యాపింగ్ కానీ, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్ల నుండి ధ్రువీకరణ పత్రాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. క్లెయిమ్ లు, అభ్యంతరాల స్వీకరణకు 17.8.2026 నుండి 16.9.2026 వరకు ఉండగా 7.10. 2026 వరకు గడువును పెంచిందన్నారు. క్లెయిమ్ లు, అభ్యంతరాల విచారణ 17.8. 2026 నుండి 15.10. 2026 వరకు ఉండగా దానిని 5. 11. 2026 వరకు గడువును ఎన్నికల సంఘం పొడిగించిందన్నారు. తుది ఓటర్ల జాబితా 9. 11.2026న ఉంటుందన్నారు. కాగా నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరు కావాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు నోటీసులో పేర్కొన్న ప్రదేశం, నిర్దేశిత తేదీ, సమయంలో సంబంధిత విచారణ కేంద్రానికి హాజరై ఏఈఆర్ఓకు ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాలను సమర్పించాలని, అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆ జాబితాలో ఉన్న ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. నోటీసులు పొందిన ఓటర్లు ఎన్నికల సంఘం (ఈసిఐ ) నిర్దేశించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. 01-07-1987 కు ముందు జన్మించిన వారు సొంత ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, అదేవిధంగా 01-07-1987నుండి 02-12-2004 మధ్య జన్మించిన వారు సొంత పత్రంతో పాటు తల్లి లేదా తండ్రిలో ఒకరి ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. 02-12-2004 తర్వాత జన్మించిన వారు సొంత పత్రంతో పాటు తల్లి మరియు తండ్రి ఇద్దరి ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి ఎస్ఐ ఆర్ ప్రక్రియలో నో మ్యాపింగ్, అనామలీస్ జాబితాలో ఉన్న 1,32,070 ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. బీఎల్వోల ద్వారా డెలివరీ చేసిన నోటీసులు 1,09,682 ఉన్నాయని, 22,388 నోటీసులు అందించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకూ 39,996 హియరింగ్ కేంద్రాల ద్వారా ఏఈఆర్వోలు విచారణ చేశారని, ?మొత్తం పెండింగ్ హియరింగ్‌లు 69,686 ఉన్నాయని అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల ఈఆర్వోలు డీఎస్ వెంకన్న, వెంకటేష్, హనుమకొండ ఏఈఆర్ఓ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి.శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, ఎండి.నేహాల్, ప్రవీణ్ కుమార్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**






**లోకల్ గైడ్, వికారాబాద్ :** గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్నేహ మెహర, అదనపు కలెక్టర్ వెంకటాచారి అడిషనల్ ఎస్ పి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 14న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని, వినాయకుల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాపులు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన రూట్లలో రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని తెలిపారు. వినాయక చవితి నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లను మెడికల్ ఆఫీసర్, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సాయంత్రం వేళ జరుగుతున్నందున నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా, విద్యుత్ వైర్ లను సరి చేయాలనీ విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటినుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ ప్రతి చెరువు దగ్గర విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉండేలాచూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో మండపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రులు మొదలుకొని నిమర్జనం పూర్తయ్యే వరకు అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాలలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే వాటి మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. చెరువుల దగ్గర బరికేడ్స్ మరియు గజ ఈ తగాళ్ల ను ఏర్పాటు చేయాలనీ, ఉత్సవ కమిటీ సభ్యులు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకునేందుకు సహాయ సహకారాలు అందివ్వాలని తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ... జిల్లా లో గణేష్ నిమజ్జనం రోజు ఎట్టి పరిస్థితుల్లో డి జే కు పరిమిషన్ లేదని, ప్రశాంత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని అన్నారు. ఉత్సవ కమిటీ, పోలీస్ వారితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ పండుగను శాంతియుతంగా జరుపుకునేందుకు విగ్రహాన్ని పెట్టుకునే ప్రతి ఒక్కరు గణేష్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు చూడాలని అన్నారు. ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలు బట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేయడం జరుగుతుందన్నారు. రాత్రి సమయంలో మండపాల వద్ద వాలంటీర్లు ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాలు రోడ్లను బ్లాక్ చేసి పెట్టడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి కాబట్టి రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ హిందూ పద్ధతి ప్రకారం గణేష్ ఉత్సవాలకు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు, గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులు తమ సూచనలు, సలహాలు తెలియ జేశారు. సమావేశం లోఅడిషనల్ ఎస్ పి రాజేష్ మినా, ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, డి ఆర్ ఓ స్వర్ణలత, వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ ఉత్సవ కమిటీల సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరికాయలపల్లిలో నీటి కష్టాలు




**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 10, లోకల్ గైడ్ న్యూస్ :** వారం రోజులుగా నీటి సరఫరా లేక ఇబ్బందులు.. ట్యాంకర్ల పంపిణీపై గ్రామస్థుల అభ్యంతరాలు ఉసిరికాయలపల్లి గ్రామంలో గత వారం రోజులుగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కేసీఆర్ వాటర్ ద్వారా ఇంటింటికీ నిరంతర నీటి సరఫరా ఉండేదని, ప్రస్తుతం గృహ అవసరాలకు కూడా సరిపడా నీరు అందడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. నీటి కొరత నేపథ్యంలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నప్పటికీ, కొన్ని వార్డులకు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోందని, తమ ప్రాంతాలకు మాత్రం తగిన స్థాయిలో నీరు అందడం లేదని కొందరు గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో రాజకీయ ప్రాధాన్యతకు సంబంధించి కూడా కొందరు గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై సర్పంచ్, గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలోని అన్ని వార్డులకు సమాన ప్రాతిపదికన నీటి సరఫరా చేసి, నీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి సర్పంచ్ టోనీ అండ

**సింగరేణి పాఠశాల విద్యార్థులకు షూ, యూనిఫాంల పంపిణీ**





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 10, లోకల్ గైడ్ :** సింగరేణి ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) చేతుల మీదుగా షూ, యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలుస్తున్న సర్పంచ్ టోనీని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ సహకారంతో సింగరేణి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని సర్పంచ్ టోనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499